www.andhrajyothy.com
హైదరాబాద్ సిటీ*
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సంపుటి (Volume) : 64
సంచిక (Issue) : 269
శనివారం | 13-1-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: విదియ ఉ. 11.12 తదుపరి తదియ; నక్షత్రం: శ్రవణం మ. 12.50 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: సా.4.25-5.51; దుర్ముహూర్తం: ఉ.6.53-8.21; అమృతఘడియలు: రా.1.02-2.28; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.53; సూర్యాస్తమయం: 5.56
Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

2

నేలపై నిద్ర.. సాత్విక ఆహారం


11 రోజుల అనుష్ఠానం ప్రారంభించిన మోదీ

రామాలయం ప్రారంభోత్సవం దాకా దీక్షలోనే

నాసిక్‌లోని కాలారామ్ గుడిలో ప్రధాని శ్రమదానం

రామాయణ పారాయణం.. ప్రజలకు సందేశం


అటల్ సేతును ప్రారంభించిన అనంతరం బ్రిడ్జిపై నడుస్తున్న ప్రధాని మోదీ



2 గంటల ప్రయాణకాలం..
20 నిమిషాలే

అటల్ సేతును ప్రారంభించిన ప్రధాని.. ముంబై-నవీ ముంబైల మధ్య నిర్మాణం

21.8 కిలో మీటర్ల పొడవుతో దేశంలోనే అతి పెద్ద సముద్ర వంతెనగా గుర్తింపు

రూ.17840 కోట్ల వ్యయంతో ఏడేళ్ల పాటు నిర్మాణం

ముంబై, జనవరి 12: దేశంలోనే అతి పెద్ద సముద్ర వంతెన అటల్ సేతును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 21.8 కిలో మీటర్ల పొడవైన ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్(ఎంటీహెచ్ఎల్) వంతెనను ముంబై-నవీ ముంబైల మధ్య నిర్మించారు. ఈ వంతెన నిర్మాణంతో ఇరు ప్రాంతాల మధ్య దూరం, ప్రయాణ కాలం కూడా తగ్గనుంది. ఇప్పటి వరకు ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 2 గంటల సమయం పడుతుండగా.. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో ప్రయాణ కాలం కేవలం 20 నిమిషాలకే తగ్గనుంది. ఈ నిర్మాణానికి రూ.17,840 కోట్లు ఖర్చు చేశారు. ముంబైలోని సేవ్రి ప్రాంతం నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నహవాసేవా ప్రాంతాలను

మిగతా 2వ పేజీలో...

టీఎస్‌పీఎస్సీ
బోర్డుకు వేళాయె!

కమిషన్ ఛైర్మన్, సభ్యుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

- పాతవారి రాజీనామాలు గవర్నర్ ఆమోదించిన రెండో రోజే జారీ
- దరఖాస్తులకు ఆరు రోజులే సమయం.. ఈ నెల 18 తుది గడువు
- వెంటనే పరిశీలన.. నెలాఖరులోపు కొత్త బోర్డు ఏర్పాటు
- చైర్మన్‌తోపాటు 10 మంది సభ్యులను నియమించనున్న సర్కారు
- వెంటనే గ్రూప్స్ పరీక్షలు, ఇతర ఖాళీల భర్తీపై నిర్ణయం
- టీఎస్‌పీఎస్సీ మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ రాజీనామా

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విషయంలో వేగంగా అడుగులు వేస్తోంది. బోర్డు ఛైర్మన్, సభ్యుల రాజీనామాలను గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆ ఖాళీల భర్తీకి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తుల స్వీకరణకు ఆరు రోజులు మాత్రమే సమయం ఇచ్చింది. అంతేకాదు.. దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిశీలించి సత్వరమే కొత్త ఛైర్మన్‌ను, సభ్యులను ఖరారు చేయనుంది. మొత్తంగా ఈ నెలాఖరులోపే టీఎస్‌పీఎస్సీ కొత్త బోర్డు కొలువుదీరేలా చర్యలు తీసుకుంటోంది. ఆ వెంటనే ఉద్యోగ నియామక నోటిఫికేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించడంపై దృష్టి పెట్టాలని కొత్త బోర్డుకు నిర్దేశించనుంది. తద్వారా ఈ విషయంపై తాము ఎంత సీరియస్‌గా దృష్టి పెట్టామన్నది ప్రభుత్వం స్పష్టం చేయనుంది. కొత్త కమిటీ ఏర్పడిన వెంటనే తొలుత గ్రూప్స్ పరీక్షలపై టీఎస్‌పీఎస్సీ దృష్టి పెట్టేలా ప్రభుత్వం మార్గనిర్దేశం చేయనుందని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం గతంలో రెండుసార్లు పరీక్ష నిర్వహించినా అవి రద్దయిన విషయం తెలిసిందే. ఒకసారి పేపర్ లీకేజీతో రద్దు కాగా, మరోసారి బయోమెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టు రద్దు చేసింది. దీనిపై అప్పటి కమిషన్

మిగతా 13వ పేజీలో...



పెట్టుబడుల కోసం
దావోస్‌కు

అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్న ముఖ్యమంత్రి రేవంత్

మంత్రి శ్రీధర్‌బాబుతో విదేశాలకు

15 నుంచి 18వ తేదీ వరకూ దావోస్‌లో పెట్టుబడుల ఆకర్షణ

లండన్‌లోనూ పెట్టుబడిదారులు, తెలుగువారితో సమావేశాలు

నేడు ఢిల్లీలో సోనియాతో రేవంత్ భేటీ

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఇతర దేశాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పెద్ద కంపెనీలను ఇక్కడ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి 19 వరకు దావోస్‌లో నిర్వహించే అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు హాజరుకానున్నారు. వందకు పైగా వ్యాపార, రాజకీయ దిగ్గజాలు పాల్గొనే దావోస్ సదస్సు ఈసారి 'ఫ్రం ల్యాబ్ టు లైఫ్ - సైన్స్ ఇన్ యాక్షన్' అనే థీమ్‌తో జరుగుతోంది. ఇందులో పలువురు కేంద్ర మంత్రులతోపాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మంత్రులు, అధికారుల బృందాలు పాల్గొంటాయి. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి

మిగతా 13వ పేజీలో...

లోక్‌సభ బరిలో బీఆర్ఎస్
కీలక నేతలు?

మెదక్ నుంచి కేసీఆర్ పోటీ

ఇతర స్థానాల నుంచి కేటీఆర్, హరీశ్‌రావు

ఎన్నికల్లో సత్తా చాటడానికి తీవ్ర కసరత్తు

అగ్రనేతలు బరిలో ఉంటే పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంటుందన్న భావన

త్వరలో గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు కేసీఆర్!



వ్యతిరేకతను అంచనా వేయలేకపోయాం

'దళితబంధు'తో కొందరిలో అసంతృప్తి

భూస్వాములకు 'రైతుబంధు'తోనూ..

ఎమ్మెల్యేలకు అతిప్రాధాన్యమూ కారణమే

పార్టీ ఓటమికి ప్రజలను నిందించొద్దు

పాలనలో ఉండి.. పార్టీని పట్టించుకోలే

వీటన్నింటికీ పూర్తి బాధ్యత నాదే

కారు సర్వీసింగ్‌కు వెళ్లింది.. షెడ్డుకు కాదు

బీఆర్ఎస్ ఎప్పటికీ బీజేపీకి బీటీం కాదు

సుప్రీం జోక్యంవల్లే కవిత అరెస్టు కాలేదు

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ సమీక్షలో కేటీఆర్ వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి సృష్టించిన నిరాశ నుంచి బయటపడాలంటే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను సాధించటం బీఆర్ఎస్‌కు కీలక అవసరంగా మారింది. దీనికోసం ఆ పార్టీ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపటానికి కీలక నేతలు బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల పార్టీలో ఆత్మవిశ్వాసాన్ని పెంచటంతోపాటు, అధికార పక్షాన్ని గట్టిగా ఎదుర్కోవటం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పోటీలో నిలవాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. మెదక్ నుంచి కేసీఆర్ పోటీ పడవచ్చని తెలుస్తోంది. దీనిపై పార్టీ శ్రేణుల్లోనూ ముమ్మరంగా చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమైన నాయకులు బరిలో దిగకపోతే నష్టాన్ని మూటగట్టుకోవాల్సి ఉంటుందనే ఆందోళనను పలువురు నేతలు అధిష్ఠానం ముందు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఇది కూడా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు బరిలో ఉండాలనే అనివార్యతను తీసుకొస్తోంది. అయితే, అసెంబ్లీలో అధికారపక్షాన్ని గట్టిగా నిలదీసే బాధ్యతలను ఇప్పటి వరకూ కేటీఆర్, హరీశ్‌రావులే నిర్వహిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడి విజయం సాధించి వారు ఎంపీలుగా లోక్‌సభకు వెళ్తే.. ఇక్కడ అసెంబ్లీలో పార్టీ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న కూడా బీఆర్ఎస్‌లో ఉత్పన్నమవుతోంది. మరోవైపు, పార్టీకి చెందిన

మిగతా 12వ పేజీలో...



నామినేషన్‌పై ఎందుకిచ్చారు?

యాదాద్రి థర్మల్‌కు టెండర్లు ఎందుకు పిలవలేదు?

13

ఆలస్యానికి కారకులెవరు?

అధికారుల్ని నిలదీసిన భట్టి

బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం విలువపై నివేదికకు ఆదేశం

ఔటర్‌లో చీటర్స్!

పరిహారం తీసుకున్న భూములు బ్యాంకుల్లో తాకట్టు

వాటి పేరిట అక్రమంగా రూ.లక్షలు, కోట్లలో రుణాలు

యథేచ్ఛగా క్రయ విక్రయాలు.. జోరుగా అక్రమ నిర్మాణాలు

ఘట్‌కేసర్‌లో ఔటర్‌కు సేకరించిన భూముల్లో అక్రమ దందా

స్థలాల స్వాధీనంలో అధికారుల నిర్లక్ష్యమే కారణం

ఘట్‌కేసర్, జనవరి 12: ఔటర్ రింగ్ రోడ్డును అనుకుని సర్వీస్ రోడ్డు చేపట్టేందుకు భూములు సేకరించారు! భూ యజమానులకు పరిహారం కూడా చెల్లించేశారు! కానీ, ఆ భూములను అధికారులు స్వాధీనం చేసుకోలేదు. అవి ఇప్పటికీ భూ యజమానుల అధీనంలోనే ఉన్నాయి! అధికారుల నిర్లక్ష్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్న కొందరు భూ యజమానులు పరిహారం తీసుకున్న ఆ భూములను తిరిగి జాతీయ బ్యాంకుల్లో, ప్రైవేటు సంస్థల్లో తాకట్టు పెడుతున్నారు! లక్షలు, కోట్లలో అక్రమంగా రుణాలు తీసుకుంటున్నారు! కొంతమంది ఆయా రుణ బాకీలను తిరిగి తీర్చేశారు. కానీ, అమ్మేసి.. పరిహారం కూడా తీసుకున్న భూములతో క్రయవిక్రయాలు జరుపుతుండడమే ఇక్కడ విశేషం! ఔటర్ సర్వీస్ రోడ్డు కోసం ఇచ్చేసి పరిహారం కూడా తీసుకున్న భూమిని ఓ భూ యజమాని తన అధీనంలోనే పెట్టుకున్నారని, ఇందుకు మాజీ మంత్రి కూడా అయిన ఆయన స్నేహితుడు సహకరించారంటూ 'దోస్త్‌కు సర్వీస్' పేరిట శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పుడు మరిన్ని విషయాలు బయటకు వచ్చాయి. పరిహారం కూడా తీసుకున్న భూమిని సదరు భూ యజమానులు తమ అధీనంలోనే ఉంచుకోవడమే కాకుండా బ్యాంకుల నుంచి అక్రమంగా రుణాలు కూడా తీసుకున్నారు. ఔటర్ భూములను బీబీ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్టిగేజ్ డీడ్ చేసి ఈ రుణాలు తీసుకుంటున్నారు. ఉదాహరణకు, కె.నారాయణ రెడ్డి 14-11-2011న మార్టిగేజ్ డీడ్ 3402/2011తో రూ.4.56 కోట్ల రుణం

మిగతా 13వ పేజీలో...


అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కమిటీ సభ్యులు భట్టి, శ్రీధర్‌బాబు

లబ్ధిదారుల ఎంపిక
గ్రామంలోనే

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన తర్వాత గ్రామాలకే జాబితాలు

పంచాయతీ కార్యాలయాల్లో జాబితా ప్రదర్శన.. గ్రామ సభల్లోనూ పెట్టే యోచనలో సర్కారు

అనర్హులుంటే అక్కడికక్కడే తొలగింపు.. అర్హులకు చోటు దక్కకుంటే వెంటనే చేర్చేలా కసరత్తు

ఐదు గ్యారెంటీలపై యాక్షన్‌ప్లాన్

క్షేత్రస్థాయిలో దరఖాస్తులు పరిశీలించండి

పథకాలకు అర్హులనే ఎంపిక చేయాలి

ఓర్వలేకే కొందరు రాజకీయాలు చేస్తున్నారు

ఉన్నతాధికారులతో భేటీలో సబ్‌కమిటీ సభ్యులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): 'ప్రజాపాలన' ద్వారా ఐదు గ్యారెంటీల అమలుకు గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించిన సర్కారు.. అదే గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని భావిస్తోంది. వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరించి, ప్రభుత్వ స్థాయిలో పరిశీలన చేశాక.. తుది లబ్ధిదారుల జాబితాను మళ్లీ గ్రామాలకే పంపించాలని నిర్ణయించింది. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించడం, అవసరమైతే గ్రామ సభలను

మిగతా 13వ పేజీలో...

హాస్టల్ గదిలో విద్యార్థిని ఆత్మహత్య

మృతురాలు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ కుమార్తె

14

ప్రైవేటు వర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని తండ్రి ఫిర్యాదు



12

ప్రోస్టేట్ క్యాన్సర్‌కు దేశీ ప్రమాణాలు

దేశవ్యాప్తంగా లక్షమందిపై 8 ఏళ్లపాటు అపోలో ఆస్పత్రి వైద్యుల అధ్యయనం

పాశ్చాత్యులకు భిన్నంగా మన ప్రమాణాలు

వాటినే ఇక అన్ని ఆస్పత్రుల్లో గుర్తిస్తాం

ఆ ప్రమాణాలకు అనుగుణంగా చికిత్స

అపోలో జాయింట్ డైరెక్టర్ సంగీతారెడ్డి


చౌటుప్పల్‌లో కిక్కిరిసిన వాహనాలు

రహదారులపై సంక్రాంతి రద్దీ

14

వాహనాలతో కిక్కిరిసిన టోల్ గేట్లు

ఏపీకి భారీగా తరలివెళ్తున్న ప్రజలు

పండగ వేళ విమాన చార్జీలకు రెక్కలు

నేడు, రేపు.. విజయవాడ, రాజమండ్రికి నేరుగా సర్వీసుల్లేవు

హైదరాబాద్-విశాఖ టికెట్ 18వేల పైనే



రూ.6 కోట్ల విలువైన వజ్రాలు పట్టివేత

రూ.98.36 లక్షల నగదు కూడా

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాధీనం

హూతీలపై ప్రతీకార దాడులు

క్షిపణులు, యుద్ధవిమానాలతో విరుచుకుపడ్డ అమెరికా, బ్రిటన్

ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా నౌకలపై హూతీల దాడులు

వాణిజ్యానికి అడ్డొస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధం: బైడెన్

భారీ మూల్యం చెల్లించడానికి సిద్ధంగా ఉండండి

అమెరికా, బ్రిటన్‌ను హెచ్చరించిన హూతీ గ్రూప్

2

ఈసీల చట్టంపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ

» వ్యాజ్యాలపై విచారణకు అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 12: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్(ఈసీ)ల నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరపడానికి అంగీకరించింది. గతంలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన ప్యానెల్ వీరిని ఎంపిక చేసేది. కేంద్రం తాజాగా చేసిన చట్టంలో ప్రధాన న్యాయమూర్తిని తొలగించి ఆ స్థానంలో కేంద్ర మంత్రికి అవకాశం కలిగించారు. దీనిని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్, న్యాయవాది గోపాల్ సింగ్‌లతో పాటు మరికొందరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం విచారణ చేపట్టింది.

కర్ణాటక నుంచి లోక్‌సభకు కేంద్రమంత్రులు?

» నిర్మలా, జైశంకర్‌ను పోటీ చేయించే అవకాశం

బెంగళూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బీజేపీ అధిష్ఠానం లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి ఇద్దరు కేంద్రమంత్రులను పోటీ చేయించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ అరుణ్ సింగ్ బెంగళూరులో రెండురోజులు కీలక నేతలతో జరిపిన సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బీజేపీకి బలమైన నియోజకవర్గాలైన బెంగళూరు దక్షిణ, దక్షిణ కన్నడ, ఉత్తరకన్నడ లోక్‌సభ స్థానాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రం నుంచే రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ కూడా తరచూ బెంగళూరు లేదా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు వస్తున్నారు. ఆయన పర్యటనల వెనుక ఎన్నికల వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకున్న సమాచారం మేరకు దక్షిణ కన్నడ నుంచి నిర్మలాసీతారామన్, ఉత్తరకన్నడ నుంచి జైశంకర్ బరిలో ఉంటారు.

రాజ్యసభ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థులు ఏకగ్రీవం

న్యూఢిల్లీ, జనవరి 12: రాజ్యసభకు ఢిల్లీ అసెంబ్లీ పరిధి నుంచి జరిగిన ఎలక్షన్లలో ఆమ్‌ఆద్మీ పార్టీ అభ్యర్థులు శుక్రవారం ఏకగ్రీవంగా విజయం సాధించారు. సంజయ్ సింగ్, ఎన్.డి.గుప్తా, స్వాతి మలివాల్‌లు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరు పోటీలేకుండా నెగ్గారు. వీరిలో సంజయ్ సింగ్, ఎన్.డి.గుప్తాలు ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. వారు రెండోసారి ఎన్నికయ్యారు. స్వాతి మలివాల్ తొలిసారిగా ఎంపీ పదవిని చేపట్టనున్నారు. సంజయ్ సింగ్ ప్రస్తుతం ఢిల్లీ ఎక్సైజ్ విధానం కుంభకోణం కేసులో జైల్లో ఉండడం గమనార్హం. భారీ భద్రత నడుమ జైలు నుంచి వచ్చిన ఆయన నామినేషన్ సమర్పించడంతోపాటు విజయం సాధించినట్టు సర్టిఫికెట్ కూడా అందుకున్నారు.

న్యాయయాత్రపై రాహుల్ చర్చలు

» మణిపూర్‌లోని తౌబల్ నుంచి యాత్ర ప్రారంభం

న్యూఢిల్లీ, ఇంఫాల్, జనవరి 12: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 14వ తేదీ మణిపూర్ నుంచి ప్రారంభించనున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై పౌర సంఘాలు, ప్రజాఉద్యమ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం చర్చించారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మహిళలు, నిరుద్యోగ యువత, అసంఘటిత కార్మికుల వంటి పలు వర్గాల ప్రజల కష్టాలను, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఆయా సంఘాల ప్రతినిధులు రాహుల్‌కు వివరించారు. తన యాత్ర ద్వారా అందరికి న్యాయం జరిగేలా పోరాడతానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, "సహించవద్దు...భయపడవద్దు..."అంటూ న్యాయయాత్రకు సంబంధించి ఓ పాటను కాంగ్రెస్ విడుదల చేసింది. కాగా రాహుల్ న్యాయయాత్ర మణిపూర్‌లోని ఇంఫాల్ నుంచి కాకుండా అదే రాష్ట్రంలో తౌబల్ జిల్లా నుంచి ప్రారంభంకానుందని పార్టీ శుక్రవారం తెలిపింది.

ఆకాశ్-ఎన్‌జీ క్షిపణి పరీక్ష విజయవంతం



అల్వాల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కొత్తతరం ఆకాశ్-ఎన్‌జీ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ అధునాతన మిసైల్‌ను డీఆర్‌డీవో ఆధ్వర్యంలో ఒడిసా తీరంలోని చాందీపూర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు పరీక్షించినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే ఈ న్యూ జనరేషన్ (ఎన్‌జీ) ఆకాశ్ క్షిపణి 80 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదని, ఈ పరీక్ష సందర్భంగా తక్కువ ఎత్తులో అత్యంత వేగంగా ప్రయాణిస్తున్న మానవ రహిత విమానాన్ని ఇది ధ్వంసం చేసిందని పేర్కొంది. "పరీక్ష సమయంలో ఆకాశ్-ఎన్‌జీ మిసైల్ లక్ష్యాన్ని విజయవంతంగా అడ్డుకుని పేల్చివేసింది" అని తెలిపింది.

కూలిన ఎనిమిదేళ్లకు తెలిసిన ఆచూకీ

» వీడిన వాయుసేన విమానం మిస్టరీ

న్యూఢిల్లీ, జనవరి 12: బంగాళాఖాతంపై ఎనిమిదేళ్ల క్రితం అదృశ్యమైన భారత వాయు సేన విమానం మిస్టరీ ఎట్టకేలకు వీడనుంది. సముద్రంలో అది కూలిపోయినట్టు భావించినా ఇంతవరకు నిర్ధరణ జరగలేదు. తాజాగా చెన్నైకు 310 కి.మీ.దూరంలో సముద్రం అడుగుభాగంలో 3,400 అడుగుల లోతున ఆ విమానం శకలాలను గుర్తించడంతో అది ఏమయిందన్నదానిపై సందేహాలు తొలగినట్టయింది. భారత వాయుసేన పరిధిలోని ఏఎన్-32 రవాణా విమానం (కె-2743) 2016 జులై 22న చెన్నైలోని తాంబరం ఎయిర్ బేస్ నుంచి ఉదయం 8.30 గంటలకు 29మందితో అండమాన్‌లోని పోర్ట్‌బ్లెయిర్ బయలుదేరింది. ఆరోజు ఉదయం 11.45 గంటలకు విమానం పోర్టుబ్లెయిర్ చేరాల్సిఉండగా 9.12 గంటల తరువాత నుంచి రాడార్‌కు ఎలాంటి సంకేతాలు రాలేదు. చెన్నైకు 280 కి.మీ. దూరంలో 23వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్నప్పుడు గ్రౌండ్ స్టేషన్‌తో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. ప్రతికూల వాతావరణం వల్ల ప్రమాదానికి గురయినట్టు భావించినా, కచ్చితంగా ఏమి జరిగిందన్నది తెలియరాలేదు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ సంస్థ అటానమస్ యుటిలిటీ వెహికల్ (ఏయూవీ)ని రూపొందించింది. అది సముద్రం లోతుల్లోకి వెళ్లి.. మల్టీ బీమ్ సోనార్ టెక్నాలజీ, హైరిజల్యూషన్ ఫొటోగ్రఫీ సాయంతో ఆ విమాన శిథిలాలను గుర్తించింది.


రామాలయ ప్రతిష్ఠాపనకు..

నలుగురు శంకరాచార్యులూ దూరం!

గుడి నిర్మాణం పూర్తికాకుండానే ప్రారంభిస్తున్నారని ఆక్షేపణ



అవిముక్తేశ్వరానంద



నిశ్చలానంద సరస్వతి



సదానంద సరస్వతి



భారతీ తీర్థ

బెంగళూరు-ఆంధ్రజ్యోతి/అయోధ్య, జనవరి 12: అయోధ్య రామాలయ ప్రతిష్ఠాపనకు హాజరు కాకూడదని నాలుగు కీలక మఠాలకు చెందిన నలుగురు శంకరాచార్యులు నిర్ణయించుకున్నారు. రామాలయ నిర్మాణం ఇంకా పూర్తి కాకముందే ప్రారంభిస్తున్నారని వారు ఆక్షేపిస్తున్నారు. అందుకే హాజరు కారాదని నిశ్చయించారు. అయితే, రామాలయ ప్రతిష్ఠను శృంగేరి, ద్వారకా పీఠాధిపతులు స్వాగతించారని.. పూరి శంకరాచార్య కూడా అనుకూలంగా ఉన్నారని.. జ్యోతిర్‌పీఠానికి చెందిన శంకరాచార్య మాత్రమే ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించారని వీహెచ్‌పీ సీనియర్ నేత అలోక్‌కుమార్ వెల్లడించారు. తగు సమయంలో రామచంద్రుడిని దర్శించుకోవడానికి అయోధ్య వస్తామని వారు పేర్కొన్నారని తెలిపారు. అయోధ్యలో శ్రీరామ విగ్రహావిష్కరణను శృంగేరి మఠం వ్యతిరేకిస్తున్నట్లు రెండ్రోజులుగా సాగుతున్న ప్రచారాలను శంకరాచార్య భారతీతీర్థ స్వామీజీ ఖండించారు. ఇది హిందూ వ్యతిరేక భావాలు కలిగిన వారి కుట్రగా అభివర్ణించారు. రామాలయ ప్రారంభోత్సవానికి తమకు ఆహ్వానం అందిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారని తెలిపారు. అయోధ్యలో విగ్రహావిష్కరణను తాము వ్యతిరేకిస్తున్నట్లు వస్తున్న వదంతులను నమ్మవద్దని చిక్కమగళూరు జిల్లా హరిహరపుర మఠం శంకరాచార్య సచ్చిదానంద సరస్వతి కోరారు. రామాలయ ప్రతిష్ఠ సనాతన ధర్మం అనుసరించేవారికి ఆనందదాయకమైన విషయంగా ద్వారక స్వామి సదానంద సరస్వతి స్పష్టం చేశారు.

మోదీ ప్రారంభిస్తే చప్పట్లు కొట్టాలా?

నిర్మాణం పూర్తికాకుండా ప్రారంభిస్తున్నారనే నలుగురు శంకరాచార్యులూ అయోధ్య ఆలయ ప్రాణప్రతిష్ఠకు వెళ్లడం లేదని జోషీ మఠాధిపతి, జ్యోతిర్‌పీఠం శంకరాచార్య అవిముకుటేశ్వరానంద సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు. 'ప్రధానిమోదీ ఆలయాన్ని ప్రారంభిస్తారు. ఆయన విగ్రహాన్ని స్పృశిస్తే నేనేం చేయాలి? నిలబడి చప్పట్లు కొట్టాలా' అని ప్రశ్నించారు. ఈయన బీజేపీని, మోదీని తీవ్రంగా వ్యతిరేకిస్తారు. 2019 ఎన్నికల్లో వారాణసీలో మోదీపై పోటీచేసిన రామరాజ్య పరిషత్ అభ్యర్థికి బహిరంగంగా మద్దతు ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని తిరస్కరించినందుకు ఆయన ధర్నాకు కూడా దిగారు. ఇదిలా ఉండగా, ఆతిథ్య రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు తప్ప.. ఇతర రాష్ట్రాల సీఎంలెవరికీ అయోధ్య ఆలయ ప్రతిష్ఠకు ఆహ్వానం పంపలేదని యూపీ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే దళిత ప్రముఖులైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం, కాన్షీరాంల కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. అలాగే రామజన్మభూమి ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన కరసేవకుల కుటుంబాలకు, వివిధ రంగాల ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి.

ప్రాణ ప్రతిష్ఠకు రాష్ట్రపతికి ఆహ్వానం

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానం అందింది. రామ మందిర ట్రస్టు సభ్యులు రాష్ట్రపతిని శుక్రవారం స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తనను కార్యక్రమానికి ఆహ్వానించడంపై సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్రపతి.. అయోధ్య పర్యటనపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. కాగా, రామాలయ ప్రతిష్ఠాపనకు ముందు కోదండరాముడికి 2.5 కిలోల భారీ ధనుస్సు సమర్పించనున్నారు. అయోధ్యలోని అమావా రామాలయం ట్రస్టు ఈ నెల 19న 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర' ట్రస్టుకు అందించనుంది. చెన్నైకి చెందిన కళాకారులు ఈ అద్భుత ధనుస్సును, బాణాలను రూపొందించారు. వాల్మీకి రామాయణంలో చెప్పిన విధంగా వీటిని తీర్చిదిద్దారు. 23 క్యారెట్ల బంగారంతో ధనుస్సును రూపొందించారు.

రాజకీయ తంతుగా మార్చారు


అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఒక రాజకీయ తంతుగా అధికార పార్టీ మార్చివేసిందని కాంగ్రెస్ విమర్శించింది. "శ్రీరాముని భక్తులు ఎప్పుడైనా ఆయన దర్శనం చేసుకోవచ్చు. దర్శనం కోసం అందిన ఆహ్వానాన్ని మేం తిరస్కరించడాన్ని ఒక కుట్రగా బీజేపీ ప్రచారం చేయడం సరికాదు. ఈ వ్యవహారంలో బీజేపీ ఉచ్చులో మేం పడదలుచుకోలేదు. నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం వంటి ప్రజల సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలనే బీజేపీ ఎత్తుగడను సాగనీయం" అని ఖర్గే పేర్కొన్నారు. మత సంప్రదాయాలను పక్కనబెట్టి, శంకరాచార్యులు తదితర ధార్మిక ప్రముఖులను కనీసం సంప్రదించకుండా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బీజేపీ తలపెట్టిందని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధ్యక్షుడు పవన్ ఖేరా ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని రాజకీయమయం చేయడంవల్లే తమకు అందిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు తిరస్కరించారన్నారు.

లోకం తీరు



దివ్య స్వప్నం సాకారం

రామమందిర ప్రతిష్ఠపై అద్వాణీ హర్షం



న్యూఢిల్లీ, జనవరి 12: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవంతో ఒక దివ్యమైన స్వప్నం సాకారమవుతుందని బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వాణీ అన్నారు. "అయోధ్యలో భవ్య రామాలయ నిర్మాణం జరగాలన్నది విధి నిర్ణయం. ఈ సత్కార్య సాధనకు ప్రధాని మోదీని విధి ఎంపిక చేసుకొంది" అని వ్యాఖ్యానించారు. హిందీ సాహిత్య పత్రిక రాష్ట్రధర్మలో ఆయన రాసిన వ్యాసంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "రామ మందిర నిర్మాణం - ఒక దివ్య స్వప్నం సాకారం" శీర్షికతో ఆయన ఒక వ్యాసం రాశారు. 22న అయోధ్యలో జరిగే బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అద్వాణీ వస్తారని విశ్వ హిందూ పరిషత్ ప్రకటించింది. రామ జన్మభూమి ఉద్యమానికి నాయకత్వం వహించిన బీజేపీ నేతల్లో 96 ఏళ్ల అద్వాణీ కూడా ఒకరు.

కటిక నేలపై నిద్ర...సాత్విక ఆహారం



కాలారామ్ ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న మోదీ

11 రోజుల అనుష్ఠానం ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 12: అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఘట్టం వేళ ప్రధాని మోదీ భావోద్వేగానికి గురయ్యారు. "ఇంతటి భావోద్వేగానికి లోనవడం ఇదే మొదటిసారి. నా జన్మ ధన్యమైనట్టు భావిస్తున్నాను" అని దేశ ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక సందేశంలో ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీన అయోధ్యలో జరిగే ప్రధాన కార్యక్రమానికి సన్నాహంగా శుక్రవారం నాసిక్‌లో ఆయన కొన్ని ధార్మిక క్రియల్లో పాల్గొన్నారు. నాసిక్‌లోని పంచవటికి శ్రీరాముని జీవితంలో కీలక ప్రాధాన్యత ఉంది. సీతాసమేతంగా ఇక్కడ కొంతకాలం శ్రీరాముడు వనవాసం చేశారని పురణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో నాసిక్‌లోని శ్రీ కాలారామ్ మందిర్‌ను ప్రధాని దర్శించుకున్నారు. రామాయణ పారాయణం చేశారు. రానున్న 11 రోజులు తాను అనుష్ఠాన దీక్ష చేపడతానని వెల్లడించారు. అనుష్ఠాన సమయంలో మోదీ కటిక నేలపై నిద్రిస్తారు. సూర్యోదయానికి ముందే మేల్కొని భగవంతుని పూజలు చేస్తారు. జపం ఆచరిస్తారు. సాత్విక ఆహారం తీసుకుంటారు.

2 గంటల ప్రయాణకాలం.. 20 నిమిషాలే

(మొదటి పేజీ తరువాయి)

ఈ వంతెన కలపనుంది. మొత్తం ఆరు లేన్ల ఈ వంతెన సముద్రంపైనే 16.5 కిలోమీటర్లు ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి, నవీముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి, అదేవిధంగా పుణే, గోవా సహా దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. 6.5 మాగ్నిట్యూడ్‌లో భూకంపాలు సంభవించినా ఎలాంటి ప్రమాదాలు కలగని విధంగా ఐఐటీ-బాంబేకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ సిబ్బంది ఈ నిర్మాణానికి రూపకల్పన చేసినట్టు వివరించారు. 100 కిలో మీటర్ల వేగంతో ఎలాంటి స్పీడ్ బ్రేకర్లు లేకుండానే ఈ వంతెనపై ప్రయాణించవచ్చని తెలిపారు. 2016లో ఈ వంతెనకు ప్రధాని మోదీ శంకు స్థాపన చేయగా, గత ఏడేళ్లుగా నిర్విరామంగా ఈ వంతెన నిర్మాణం సాగినట్టు వివరించారు. కాగా, అటల్ సేతుపై టోల్ చార్జీలను వసూలు చేయనున్నారు. కార్లు, తేలికపాటి వాహనాలకు రూ.250 చొప్పున టోల్ చార్జీలను నిర్ణయించారు. కాగా, ఈ వంతెనపై ద్విచక్ర వాహనాలు, ఆటోలకు అనుమతిని నిషేధించారు.

కనుగోలు వ్యూహం రాష్ట్రాలకే!

లోక్‌సభ ఎన్నికలకు సునీల్ దూరం?.. సుదీర్ఘ లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు

» ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కనుగోలు సేవలు

» కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో హస్తం పార్టీని గెలిపించిన స్ట్రాటజిస్ట్

దక్షిణాదిలోని రెండు ముఖ్య రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు బాటపట్టించిన ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు కేవలం రాష్ట్రాలకే పరిమితం కానున్నారా? లోక్‌సభ ఎన్నికల వ్యూహానికి ఆయన దూరం కానున్నారా? అంటే ఔననే అంటున్నారు జాతీయ రాజకీయ విశ్లేషకులు. మొదట్లో కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిశోర్ 2022 తర్వాత కాంగ్రెస్‌ను వీడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సునీల్ కనుగోలు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టి.. కీలకమైన కర్ణాటకలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ విజయం సాధించేందుకు కృషి చేశారు. తర్వాత తెలంగాణలోనూ తన వ్యూహాలతో పార్టీని అధికారంలోకి తెచ్చారు. ఇక, ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లోనూ ఆయన సేవలు పార్టీకి అత్యంత అవసరం అని భావిస్తున్నప్పటికీ.. రాష్ట్రాల్లో బలోపేతం కావాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మేరకు ఆయన ఆ బాధ్యతలకే పరిమితం కానున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు ఈ ఏడాది జరగనున్న హరియాణ, మహారాష్ట్ర ఎన్నికల్లో ఆయన పార్టీకి సేవలందిస్తారని సునీల్ వర్గం పేర్కొంది. ప్రశాంత్ కిశోర్ తర్వాత దేశంలో సునీల్ కనుగోలుకు మంచి వ్యూహకర్తగా పేరుంది. రెండేళ్ల కిందట ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత సునీల్ కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్తగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన బృందం హరియాణ, మహారాష్ట్ర ఎన్నికలపై దృష్టి పెట్టింది. "లోక్‌సభ వ్యూహాలకు సునీల్ దూరం కావడం ఒకింత ఇబ్బందే. అయితే, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గెలవాలంటే.. ఆయన వాటిపైనే దృష్టి పెట్టాల్సి ఉంటుంది" అని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

అక్కడ అందుకే ఓడారా?

గత ఏడాది జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ దారుణ ఓటమిని చవిచూసింది. దీనికి కారణం ఆయా రాష్ట్రాల్లోని ముఖ్య నాయకులు కమల్‌నాథ్, అశోక్ గెహ్లోత్ వంటివారు సునీల్ కనుగోలు డిమాండ్లకు అంగీకరించలేదనే వాదన ఉంది. దీంతో ఆయా రాష్ట్రాలకు కనుగోలు దూరంగా ఉన్నారు. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా దెబ్బతిందని అంటున్నారు. అదేసమయంలో కర్ణాటక, తెలంగాణల్లో సునీల్‌కు స్వేచ్ఛ ఇచ్చారని, దీంతో ఈ రెండు రాష్ట్రాల్లోనూ పార్టీ విజయం సాధించిందనే వాదన కూడా ఉంది. ఇదిలావుంటే, కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు సునీల్ కనుగోలు ప్రస్తుతం సలహాదారుగా



ఉన్నారని, ఆయనకు కేబినెట్ ర్యాంకు కూడా కల్పించారని, ఆయన కొనసాగుతారని సునీల్ వర్గం తెలిపింది.

ఇండియాకు దన్ను!

లోక్‌సభ ఎన్నికల్లో విజయం దక్కించుకుని, కేంద్రంలో పాగావేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలోనే ఇతర పార్టీలతో కలిసి 'ఇండియా'ని సైతం ఏర్పాటు చేసింది. ఇక, ఇప్పుడు సీట్ల పంపకాలు, ప్రచారం, వ్యూహాలు వంటివి అత్యంత కీలకం. ఇలాంటి సమయంలో సునీల్ కనుగోలుకు కీలక పాత్ర అప్పగించాలని పార్టీ భావిస్తోంది. పైగా ఆయనను పెద్ద ఆస్తిగా కూడా అంచనా వేసింది. ఒక్క కాంగ్రెస్ మాత్రమే కాదు.. ఇండియా కూటమి పార్టీలు కూడా దాదాపు ఇలానే ఆలోచిస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో డీఎంకే పార్టీకి పనిచేసిన కనుగోలు.. అక్కడ 39 లోక్‌సభ స్థానాల్లో 38 చోట్ల డీఎంకే విజయానికి కృషి చేశారు. దీంతో కనుగోలుపై ఇండియా కూటమి పార్టీలకూ భారీ నమ్మకం ఏర్పడింది. ఇక, బీజేపీ ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. అవి కూడా కనుగోలు కారణంగానే దక్కాయని పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సేవలను వినియోగించుకుని.. రాష్ట్రాల వారీగా బలపడాలనే సుదీర్ఘ లక్ష్యంతో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది.

\- సెంట్రల్ డెస్క్

ఏపీ బాధ్యతలు అప్పగించాలని!

ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న ఆంధ్రప్రదేశ్(ఏపీ)లోనూ సునీల్ కనుగోలుకు బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ భావించినట్టు తెలిసింది.న వాస్తవానికి ఏపీలో కాంగ్రెస్ ఉనికి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలను రంగంలోకి దింపేందుకు సిద్ధమైంది. అయినప్పటికీ.. సునీల్ సేవలను ఇక్కడ వినియోగించుకోవాలని పార్టీ భావించింది. ఇక, బీజేపీకి పెద్దగా బలం లేని హరియాణలోనూ, గత ఏడాది కాలంగా రాజకీయ వివాదాలు కొనసాగుతున్న మహారాష్ట్రలోనూ ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లోనూ కీలక పాత్ర పోషించాలని, దీనికి కనుగోలు సేవలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం సహా జార్ఖండ్‌లలోనూ ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు, ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జమ్ము కశ్మీర్‌లోనూ త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు అత్యంత కీలకంగా మారాయి.

నక్సలైట్లతో వీడియో కాన్ఫరెన్స్!

చర్చలకు ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ పిలుపు



» కాదంటే గట్టి చర్యలుంటాయని హెచ్చరిక

రాయ్‌పూర్, జనవరి 12: రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు రావాలని మావోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి విజయ్‌శర్మ పిలుపునిచ్చారు. ప్రత్యక్షంగా రావటానికి వీలుగాకపోతే, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అయినా సరేనని ఆయన ప్రతిపాదించారు. ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై వివరంగా మాట్లాడారు. 'ఎటువంటి షరతులు లేకుండా ఏ రోజైనా, ఏ సమయంలోనైనా మావోయిస్టుల నవతరంతో చర్చలు జరపటానికి సిద్ధంగా ఉన్నా. ఏ అంశం మీదనైనా వారు నాతో మాట్లాడవచ్చు. ప్రత్యక్షంగా కలవటానికి ఇష్టం లేకపోతే వీడియో కాల్‌లోనైనా చర్చలు జరపవచ్చు. తమ సమస్యలు, సిద్ధాంతాలు, లక్ష్యాల గురించి చెప్పుకోవటానికి నక్సలైట్లకు ఒక ఆన్‌లైన్ వేదిక కల్పించటానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని విజయ్‌శర్మ చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధిని మావోయిస్టులు ఎందుకు అడ్డుకుంటున్నారో తాము తెలుసుకోవాలని అనుకుంటున్నామన్నారు. తాము స్నేహహస్తం చాచినా మావోయిస్టులు తిరస్కరిస్తే ఊరుకోబోమని హోంమంత్రి హెచ్చరించారు. బుల్లెట్లు, తుపాకులతో శాంతి చర్చలు సాధ్యం కావని, ఒక నాగరిక సమాజాన్ని ఆయుధాలతో నియంత్రించలేమని చెప్పారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలు చర్చల ప్రతిపాదన తెచ్చినప్పుడు నక్సలైట్లు కొన్ని షరతులు పెట్టారు. ముఖ్యంగా, మావోయిస్టుల పేరుతో అమాయక గిరిజనులను జైళ్లలో నిర్బంధించారని, వారిని విడుదల చేయాలన్నది వారి ముఖ్యమైన షరతుల్లో ఒకటి. దీని గురించి ప్రస్తావించగా, 'జైళ్లలో ఉన్న వారికీ చట్టం వర్తిస్తుంది. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగం పరిధిలోనే పని చేస్తుంది. కాబట్టి చర్చలకు సంబంధించిన నిబంధనలు మారవు' అని విజయ్‌శర్మ తెలిపారు. సమాజానికి ఏమైనా చేద్దామని అనుకుంటే, ముందుకొచ్చి సమాజంతో మాట్లాడాలని, అంతేగానీ అడవుల్లో ఉండి కష్టాలతో సహవాసం చేయటం ఎందుకని నక్సలైట్లను ప్రశ్నించారు.

చర్చల్లో ముందంజ కష్టమే

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచీ పలు ప్రభుత్వాలు నక్సల్స్‌తో చర్చలకు పిలుపునిచ్చాయి. అయితే ఆయుధాలను వదిలి వేయాలని, రాజ్యాంగం పరిధిలోనే చర్చలు జరుపుదామని ప్రభుత్వాలు షరతులు విధించటం, మావోయిస్టులు తమవైన షరతులు పెట్టడంతో.. ఈ విషయంలో ఇప్పటి వరకూ ముందడుగు పడలేదు.

మయన్మార్ సైన్యం, తిరుగుబాటుదారుల మధ్య

కాల్పుల విరమణ!

» మధ్యవర్తిగా వ్యవహరించిన చైనా

» వెల్లడించిన చైనా విదేశాంగశాఖ

బీజింగ్, జనవరి 12: మయన్మార్‌లో సైన్యం, తిరుగుబాటు వర్గాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. చైనా మధ్యవర్తిత్వంలో చైనాలోని కున్‌మింగ్‌లో ఇరువర్గాల మధ్య బుధ, గురు వారాల్లో జరిగిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరిందని చైనా విదేశాంగ శాఖ శుక్రవారం వెల్లడించింది. మయన్మార్ మిలటరీ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చైనా ప్రజల రక్షణకు, మయన్మార్‌లోని చైనా ప్రాజెక్టులు, సిబ్బందికి ఇబ్బంది కలిగించబోమని ఇరు వర్గాలు వాగ్దానం చేశాయని చైనా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం మయన్మార్‌లోని ఈశాన్య ప్రాంతంలోని షాన్ స్టేట్ వరకు మాత్రమే వర్తిస్తుందని, మిగిలిన ప్రాంతాలకు కాదని అక్కడి మీడియా రిపోర్టులు పేర్కొన్నాయి. కాగా, మయన్మార్‌లో మిలటరీ పాలనను కూలదోసి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి తిరుగుబాటు సంస్థలు పోరాడుతున్న సంగతి తెలిసిందే.

హౌతీలపై అమెరికా, బ్రిటన్ దాడులు

అంతర్జాతీయ వాణిజ్యానికి అడ్డొస్తే ఊరుకోబోం.. దేనికైనా సిద్ధం: బైడెన్



అమెరికా దాడులను వ్యతిరేకిస్తూ యెమెన్‌లో భారీ ర్యాలీ

న్యూఢిల్లీ, జనవరి 12: ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం నేపథ్యంలో.. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు చేస్తున్న హమాస్ అనుకూల హౌతీ గ్రూపుపై అమెరికా, బ్రిటన్ సైన్యాలు తీవ్రస్థాయిలో ప్రతిదాడులకు దిగాయి. శుక్రవారం తెల్లవారు జామున హౌతీల లాజిస్టిక్ హబ్‌లను, గగనతల రక్షణ వ్యవస్థలను, ఆయుధాలను భద్రపరుచుకునే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని రెండు దేశాలూ తొమహాక్ క్షిపణులు, యుద్ధ విమానాలతో విరుచుకుపడ్డాయి. హౌతీల తీరు ఇలాగే ఉంటే.. ఎర్రసముద్రంలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి విఘాతం కలిగితే.. కఠినచర్యలు తప్పవని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గురువారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే.. దౌత్యమార్గాల్లో చర్చలు జరపడానికి పలు ప్రయత్నాలు చేసిన తర్వాతే ఈ దాడులు చేస్తున్నామని బైడెన్ వివరణ ఇచ్చారు. "అమెరికా ప్రజలను కాపాడడానికి, అంతర్జాతీయ వాణిజ్యం సజావుగా జరిగేలా రక్షించేందుకు ఎలాంటి ప్రత్యక్ష చర్యలు తీసుకోవడానికైనా సందేహించబోను" అని హెచ్చరించారు. మరోవైపు యూకే ప్రధాని రిషి సునాక్ కూడా ఈ ప్రతీకార దాడుల గురించి ఒక ప్రకటన చేశారు. హౌతీల సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రిటన్ 'రాయల్ ఎయిర్‌ఫోర్స్' దాడులు జరిపినట్టు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, ఆ దాడులను ఆత్మరక్షణలో భాగంగా తప్పనిసరి పరిస్థితుల్లో జరిపిన పరిమిత దాడులుగా అభివర్ణించారు. సైప్రస్‌లో ఉన్న తమ వైమానిక దళానికి చెందిన నాలుగు యుద్ధవిమానాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు యూకే రక్షణ శాఖ వెల్లడించింది. అమెరికాతో కలిపి జరిపిన ఈ ప్రతీకార దాడులకు.. నెదర్లాండ్స్, కెనడా, బహ్రెయిన్ మద్దతు తెలిపాయి

మూల్యం తప్పదు.. జర సిద్ధం

అమెరికా, బ్రిటన్ కలిపి తమపై చేస్తున్న దాడులను ఆటవిక దాడులుగా హౌతీలు అభివర్ణించారు. ఎవరేం చేసినా సరే.. ఎర్ర సముద్రంలో ఇజ్రాయెల్ దిశగా వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని కొనసాగించి తీరుతామని తేల్చిచెప్పారు. తమ మీద ప్రతీకార దాడులకు దిగితే తమ దాడులను మరింత ఉధృతం చేస్తామన్నారు. అమెరికా, బ్రిటన్ ప్రయోగించిన క్షిపణులు, బాంబులు యెమెన్‌లో తమ అధీనంలో ఉన్న ఐదు ప్రాంతాల్లో 73 చోట్ల పడ్డాయని.. ఈ దాడుల్లో ఐదుగురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారని హౌతీల సైనిక ప్రతినిధి యాహ్యా సరీ వెల్లడించారు. "ఇక యుద్ధం మరింత భారీగా.. అమెరికన్లు, బ్రిటిషర్ల ఊహలకు, అంచనాలకు మించి ఉండబోతోంది." అని హౌతీలో ఉన్నతస్థానంలో ఉన్న అలీ అల్ క్వాహోం ట్వీట్ చేశారు.

ఖైదీల విడుదలకు చర్యలు తీసుకోండి

» ప్రభుత్వానికి మానవ హక్కుల వేదిక విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ఖైదీల విడుదలకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మానవ హక్కుల వేదిక విజ్ఞప్తి చేసింది. సాధారణంగా ప్రభుత్వాలు మారినప్పుడు అర్హత ఉన్న ఖైదీలను విడుదల చేసే సంప్రదాయం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఈ విషయమై ప్రభుత్వానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 జైళ్లల్లో 276 మంది జీవిత ఖైదు అనుభవిస్తున్నారని, రెమిషన్‌తో కలిపి 10 సంవత్సరాలు శిక్ష పూర్తి చేసిన వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ : కాప్రా సర్కిల్ - 1

టెండరు కోరుతూ ప్రకటన

నిట్ నం.GHMC/KC/E/1/32/2023-24 తేది: 11.01.2024

పని పేరు: సివిల్ పనులు: మొత్తం 11 పనులు. అంచనా మొత్తం (రూ. లక్షల్లో) రూ.131.20 ప్రారంభ తేది మరియు సమయం: 12.01.2024న మ.3.00 గం.లకు. బిడ్ల స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 23.01.2024న మ.3.00 గం.కు. అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం. శ్రీ వి.హరిలాల్, ఇ.ఇ. కాప్రా సర్కిల్-1, GHMC, సెల్ నం. 9989930377 తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడగలరు.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC

DIPR Ro No: 9445-PP/CL/ADVT/1/2023-24 తేది: 12.01.2024

తెలంగాణ ప్రభుత్వం
ప్రింటింగ్, స్టేషనరీ మరియు స్టోర్స్ కొనుగోలు విభాగం కమిషనర్,
చంచల్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ

1) టెండరు నం.35/K2/SP/GCP/SSC/2023, ఇ-టెండరు నం.489269 1) ప్రింటింగ్ రా మెటీరియల్స్- 36 ఐటంలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌పై బిడ్ ముగింపు తేది: 17.01.2024న మ.3.00 గం.కు. 2) టెండరు నం.37/K2/SP/GCP/Parliament Elections/2023, 1) ప్రింటింగ్ రా మెటీరియల్స్ - 73 ఐటంలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌పై బిడ్ ముగింపు తేది: 23.01.2024న మ.3.00 గం.కు

DIPR Ro No: 2464-PP/CL/ADVT/1/2023-24 తేది: 12.01.2024 సం/-. కమిషనర్ (FAC)

మునిసిపల్ కౌన్సిల్ అమీన్‌పూర్ కార్యాలయం సంగారెడ్డి జిల్లా

నం.MCA/E1/EOI/04/2023-24, తేది: 11.01.2024

ఆసక్తి వ్యక్తీకరణ

అమీన్‌పూర్ మునిసిపాలిటీలో సైజ్ 4x6 అటాచ్డ్ టాయిలెట్‌తో సైజ్ 20x10x8.6, MS పోర్టబుల్ ఆఫీస్ క్యాబిన్ సరఫరా మరియు స్థాపన కొరకు అనుభవమున్న వ్యక్తులు/ ఏజెన్సీలు/ పేరొందిన సంస్థల నుండి సీల్డ్ కవర్‌లోని మునిసిపల్ కౌన్సిల్ అమీన్‌పూర్ వారు ఆసక్తి వ్యక్తీకరణ (ఇ.ఓ.ఐ) కోరుతోంది. వ్యక్తులు/ ఏజెన్సీలు/ పేరొందిన సంస్థలు అన్ని డాక్యుమెంట్లతో 18.01.2024న మ.03.00 గం.లేదా అలోగా వారి డాక్యుమెంట్లను దాఖలు సమర్పించాలి. నిబంధనలు: 1) ఏజెన్సీ ఏ రాష్ట్రంలోనైన ఏ విభాగంలోనైన ఎంప్యానెల్ చేయబడాలి. 2) పైన పేర్కొన్న షరతులను నెరవేర్చే/అంగీకరించిన సంస్థ మాత్రమే దరఖాస్తు చేయాలి. 3) సీల్డ్ ఇఓఐను అంగీకరించు లేదా రద్దు చేయు అన్ని హక్కులు మునిసిపల్ కమిషనర్, అమీన్‌పూర్ మునిసిపాలిటీ కలిగి ఉంటారు.
తదుపరి వివరాలకు మునిసిపల్ కమిషనర్ (+91 70327 21170)/ మునిసిపల్ ఇంజనీర్ (+91 7331189478) వారిని కార్యాలయ వేళలలో సంప్రదించగలరు.

సం/-. కమిషనర్, అమీన్‌పూర్ మునిసిపాలిటీ

DIPR Ro No: 9406-PP/CL/ADVT/1/2023-24 తేది: 12.01.2024

తెలంగాణ రాష్ట్ర
పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్-టెండరు ప్రకటన-34

సివిల్ పనుల కొరకు టెండర్లు కోరుచున్నారు. టెండరు నం.లు. టి174 నుండి టి179/2023-24 తేది: 12.01.2024. 06 పనుల కొరకు టెండరు నం.లు. జిల్లాలో ఉన్న పని మొత్తం ఐసివి (రూ.లక్షల్లో) దిగువ విధంగా ఉన్నవి. టి174-సంగారెడ్డి-1-10.11: టి175-సూర్యాపేట-1-107.94: టి176-పెద్దపల్లి-1-792.81: టి177-హైదరాబాద్-1-15.42: టి178-జోగులాంబ గద్వాల్-1-603.36: టి179-ఖమ్మం-1-1006.68: 12.01.2024 నుండి ఆన్‌లైన్‌లో షెడ్యూల్ లభ్యమగును. బిడ్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: టెండరు నం.టి177/23-24 తేది: 22.01.2024న సా.5.00 గం.కు. బిడ్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం టెండరు నం.లు.టి174,టి175,టి176, టి178&టి179/23-24 తేది: 29.01.2024న సా.5.00 గం.కు. తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.tender.telangana.gov.inను చూడగలరు.

DIPR Ro No: 9427-PP/CL/ADVT/1/2023-24, తేది: 12.01.2024 సం/-. చీఫ్ ఇంజనీర్

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్

ఇ-టెండరు ప్రకటన

దిగువ ఐటం సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ బిడ్లు TSTRANSCO కోరుతోంది. క్ర.సం.:, టెండరు స్పెసిఫికేషన్ నం:, ఎక్విప్‌మెంట్ల వివరణ- 1.TSPMM11-37/2023- 5000Kgs. SF6 గ్యాస్ సరఫరా(వాపసు రాని సిలిండర్లలో); 2.TSPMM21-38/2023- 220వి, 425 Ah VRLA బ్యాటరీ సెట్ల సరఫరా; 3.TSPMM21-39/2023- VRLA & ట్యూబులర్ బ్యాటరీ సెట్ల రెండింటి కొరకు తగిన DCDB తో 220వి, 425Ah బ్యాటరీ చార్జర్ సరఫరా.
తదుపరి వివరాలకు బిడ్డర్లు/టెండరుదారులు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం @ www.tender.telangana.gov.in (తెలంగాణ రాష్ట్ర) నుండి టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనగలరు.
సంప్రదించు నం.లు: చీఫ్ ఇంజనీర్/P&MM కార్యాలయం, TSTransco, హైదరాబాద్, ఫోన్ నం.040-23396000, ఎక్స్‌టెన్షన్: 3670/3583/3276/3343/3487/3332
040-23303736 www.tstransco.in

DIPR Ro No: 9419-PP/CL/ADVT/1/2023-24 తేది: 12.01.2024 సం/- చీఫ్ ఇంజనీర్/P&MM

భారత ప్రభుత్వం కార్పొరేట్ మంత్రిత్వ శాఖ
అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, ఉన్నత న్యాయస్థానం, మద్రాసు
కార్పొరేట్ భవన్, రెండవ అంతస్తు, నం. 29, రాజాజీ సలాయ్, చెన్నై-600001
టెలిఫోన్ : 25271149/25271151. ఫ్యాక్స్:25271152
వెబ్‌సైట్: www.olchennai.in, ఇ-మెయిల్: olchennai.mca@nic.in

మద్రాస్ వద్ద ఉన్నత న్యాయస్థాన అధికార పరిధిలో
(అసలైన అధికార పరిధి)
కంపెనీ పిటీషన్ నం. 57 ఆఫ్ 1998
లో
కంపెనీ అప్లికేషన్ నం. 189 నుండి 192 ఆఫ్ 2013
కంపెనీల చట్టం 1956 విషయంలో
మరియు మెసర్స్ మ్యాక్స్‌వర్త్ ఆర్చర్డ్స్ (ఇండియా) లిమిటెడ్
(ప్రొవిజనల్ లిక్విడేషన్‌లో)

1 మెసర్స్ మ్యాక్స్‌వర్త్ ఆర్చర్డ్స్ (ఇండియా) లిమిటెడ్
నం. 1ఎ, అఖారాబాద్, మొదటి వీధి, కొడంబాకం, చెన్నై-600024
మరియు
2 అఫీషియల్ లిక్విడేటర్,
పైన పేర్కొన్న కంపెనీ యొక్క ప్రొవిజనల్ లిక్విడేటర్‌గా
ఉన్నత న్యాయస్థానం, మద్రాస్ ... దరఖాస్తుదారులు...

వర్సెస్

1. కోదూరు వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి స్వర్గీయ సుబ్రహ్మణ్యేశ్వరరావు నివాసం ఫ్లాట్ నం. 77, ఫ్లాట్ నం. 203, కిర్లంపూడి లేఅవుట్, బీచ్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (లేదా) కోదూరు వెంకటేశ్వర ప్రసాద్, తండ్రి (స్వర్గీయ) సుబ్రహ్మణ్యేశ్వరరావు నివాసం: 481/ఎ, ఫ్లాట్ నం.2, రోడ్ నం. 86, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 2. కోదూరు మల్లికార్జున ప్రసాద్, తండ్రి స్వర్గీయ సుబ్రహ్మణ్యేశ్వరరావు, నివాసం:ఫ్లాట్ నం. 77, ఫ్లాట్ నం. 203, కిర్లంపూడి లేఅవుట్, బీచ్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. 3. రాజేష్ బంగ్లాటివ్, తండ్రి హనుమంతరావు, నివాసం: ఇ.నం. 2-38-319, లాల్ దర్వాజ, హైదరాబాద్, ఎ.పి. 4. అరుణా సంపత్ కుమార్, భర్త కె. సంపత్ కుమార్, నివాసం: ఇంటి నం. 2-డి, సుద్దగుంట పాల్య, సి.వి.రామన్ నగర్, పోస్ట్ బెంగుళూరు-560093, కర్నాటక రాష్ట్రం. 5. బిక్కిన రవీందర్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి, నివాసం: ఫ్లాట్ నం. 276, శ్రీనివాస పురం కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, ఎ.పి. రాష్ట్రం. 6. పోతేదారు రాజేశ్వరరావు, C/o లొల్ల సీతారామన్, నివాసం: ఇ.నం. 2-30/సి, మూసాపేట్, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎ.పి. రాష్ట్రం. 7. పోలిశెట్టి రాజేంద్ర ప్రసాద్, తండ్రి వీరయ్య, నివాసం: ఇ.నం. 18-1349, వాసవి కాలనీ, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, ఎ.పి. రాష్ట్రం. 8. పెద్ద కోటేశ్వరరావు, C/o మల్లుల శ్యామల, భర్త ఎం. శ్రీనివాసరావు, నివాసం: ఇ.నం. 5-8/2, ఎస్.పి.నగర్, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎ.పి. రాష్ట్రం. 9. గుజ్జ సుదర్శన్‌రెడ్డి, తండ్రి గుజ్జల రాంరెడ్డి, నివాసం: డోర్ నం. 1-25, బైరామల్ గూడ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎ.పి. రాష్ట్రం. 10. వై. రేణుక, C/o మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రై.లి.) ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె. అంజనేయ చౌదరి, ఇ.నం. 10-1-5, శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఎ.పి. రాష్ట్రం. 11. కె.ఆర్.వాగేశ్వర రెడ్డి, C/o మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రై.లి.) ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె.అంజనేయ చౌదరి, ఇ.నం. 10-1-5, శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఎ.పి. రాష్ట్రం. 12. కె.సదాశివరెడ్డి, C/o మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రై.లి.) ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె.అంజనేయ చౌదరి, ఇ.నం. 10-1-5, శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఎ.పి. రాష్ట్రం. 13. సత్యనారాయణరెడ్డి, C/o మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రై.లి.) ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె.అంజనేయ చౌదరి, ఇ.నం. 10-1-5, శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఎ.పి. రాష్ట్రం. 14. ఎం. సరోజనమ్మ, C/o మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రై.లి.) ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె.అంజనేయ చౌదరి, ఇ.నం. 10-1-5, శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఎ.పి. రాష్ట్రం. 15. గంగవరపు అరుణకుమారి, భర్త జి. సుబ్బారావు, నివాసం: ఇ.నం. 59-3-5, 2వ క్రాస్, బస్ స్టాప్ సమీపాన, అశోక్‌నగర్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎ.పి.రాష్ట్రం. 16. వల్లే సీతారావమ్మ, భర్త స్వర్గీయ వల్లే వెంకటేశ్వరరావు, నివాసం: ఇ.నం. 59-3-5, 2వ క్రాస్, బస్ స్టాప్ సమీపాన, అశోక్‌నగర్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎ.పి.రాష్ట్రం. 17. గార్లపాటి వెంకటేశ్వర్లు, తండ్రి జి.యాదయ్య, నివాసం: ఇ.నం. 16-11-741/సి/6/ఎ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఎ.పి.రాష్ట్రం. 18. వర్ధమాని జ్యోతి, భర్త వర్ధమాని రవిప్రసాద్, నివాసం: ఇ.నం. 7-94, ఎన్‌టిఆర్ గొల్లపూడి సమీపాన, విజయవాడ, ఎ.పి.రాష్ట్రం. 19. మునుకూరు వెంకటలక్ష్మి, C/o గార్లపాటి భారతమ్మ, భర్త జి.యాదయ్య, నివాసం: ఇ.నం. 16-11-741/సి/6/, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఎ.పి.రాష్ట్రం. 20. గార్లపాటి యాదయ్య, ఇ.నం. 16-11-741/సి/6/ఎ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఎ.పి.రాష్ట్రం. 21. అక్కినేని సరోజ, తండ్రి ఎ. నాగేశ్వరరావు, నివాసం: 8-2-293/82/ఎ/255, రోడ్ నం. 18, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, ఎ.పి.రాష్ట్రం. 22. మెసర్స్ అన్నపూర్ణ ఆఫెక్ట్ కెమికల్ ప్రై.లి. ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎ.వి.నారాయణ రావు, తండ్రి నాగేశ్వరరావు, నివాసం:8-2-293/82/ఎ, రోడ్ నం. 2, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, ఎ.పి.రాష్ట్రం (లేదా) మెసర్స్ అన్నపూర్ణ ఆఫెక్ట్ కెమికల్ ప్రై.లి. ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎ.వి.నారాయణ రావు, తండ్రి నాగేశ్వరరావు, నివాసం: ఇ.నం.8-2-120/84/1/1/ఎ, (కొత్త నం. 117), రోడ్ నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఎ.పి.రాష్ట్రం 23. మల్లుల శ్యామల, భర్త ఎం.శ్రీనివాసరావు, నివాసం: 5-8/2, ఎస్.పి. నగర్, బాలానగర్ మండలం, రంగారెడ్డి, ఎ.పి.రాష్ట్రం. 24. మల్లుల శ్యామల, భర్త ఎం.శ్రీనివాసరావు, నివాసం: 5-8/2, ఎస్.పి. నగర్, బాలానగర్ మండలం, రంగారెడ్డి, ఎ.పి.రాష్ట్రం. 25. లోల్ల సీతారత్నం, భర్త ఎల్.హరినాథ్, నివాసిత ఇం.నం.2-30/సి, మూసాపేట్, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 26. లోల్ల హరినాథ్, తండ్రి ఎల్ వీరభద్రం, నివాసిత ఇం.నం.2-30/సి, మూసాపేట్, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 27. గార్లపాటి శ్రావణ్ కుమార్, తండ్రి జి.యదయ్య, నివాసిత ఇం.నం.16-11-741/సి/ 6/ఎ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 28. గార్లపాటి శ్రీదేవి భర్త జి. శ్రావణ్ కుమార్, నివాసిత ఇం.నం.16-11-741/సి/6/ఎ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 29. గార్లపాటి భారతమ్మ, భర్త జి.యాదయ్య, నివాసిత ఇం.నం.16-11-741/సి/6, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 30. మెసర్స్ ఎస్.వి.ఎల్ ఆగ్రో ఆయిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్ దీనికి ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్, కొడాలి సత్యనారాయణ చౌదరి, తండ్రి కె. అంజనేయ చౌదరి, నివాసిత ఇ.నం.10-1-5 శ్రీపురం జంక్షన్, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 31. బాచు వెంకట సత్యనారాయణ C/o యం. శ్రీనివాసరావు, నివాసిత ఇం.నం.5-8/2, ఎస్.పి.నగర్, బాలనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 32. మెసర్స్ నిమ్మగడ్డ సూర్య ప్రదీప్ హార్టికల్చరల్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీనికి ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్. గిరిధర్ కుమార్, తండ్రి ఎస్. జనార్ధన్ రావ్, నివాసిత ఫ్లాట్ నం.110, హెచ్.ఐ.జి. వనస్థలిపురం, హైదరాబాద్-500070, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 33. అక్షయ్ మాండవ తండ్రి రవి మాండవ, నివాసిత ఇ.నం.589, అరోరా కాలనీ, రోడ్ నం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 34. మెసర్స్ నిమ్మగడ్డ సూర్య తేజ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీనికి ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్. గిరిధర్ కుమార్, తండ్రి ఎస్.జనార్ధన్ రావ్, నివాసిత ఫ్లాట్ నం.110, హెచ్.ఐ.జి. వనస్థలిపురం, హైదరాబాద్-500070, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 35. మెసర్స్ నిమ్మగడ్డ సూర్య తేజ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీనికి ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్. గిరిధర్ కుమార్, తండ్రి ఎస్.జనార్ధన్ రావ్, నివాసిత ఫ్లాట్ నం.110, హెచ్.ఐ.జి. వనస్థలిపురం, హైదరాబాద్-500070, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 36. మెసర్స్ నిమ్మగడ్డ సూర్య తేజ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ దీనికి ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్. గిరిధర్ కుమార్, తండ్రి ఎస్.జనార్ధన్ రావ్, నివాసిత ఫ్లాట్ నం.110, హెచ్.ఐ.జి. వనస్థలిపురం, హైదరాబాద్-500070, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 37. మంతెన బాబిరాజు, తండ్రి ఎమ్.వి. నరసింహరాజు, నివాసిత ఇం.నం.1-130, ఎ1, భీమవరం గ్రామం, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534235. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 38. పెన్మెత్సలక్ష్మి, తండ్రి పి. సుబ్బరాజు, నివాసిత ఇం.నం.1-130, ఎ1, భీమవరం గ్రామం, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534235. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 39. కె.వి. సత్యనారాయణ రాజు, తండ్రి కె.సుబ్బరాజు, నివాసిత ఇం.నం.4-85, ఎ-1, భీమవరం గ్రామం, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్-534235. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 40. మెసర్స్ అన్నపూర్ణ సిటీ బెటనిక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు వెంకట ఎస్.ఆర్. అక్కినేని, తండ్రి ఎ. నాగేశ్వరరావు, నివాసం 8-2-293/82/ఎ, రోడ్ నం.2, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. (లేదా) మెసర్స్ అన్నపూర్ణ సిటీ బెటనిక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు వెంకట ఎస్.ఆర్. అక్కినేని, తండ్రి ఎ. నాగేశ్వరరావు, నివాసం నం. 8-2-120/84/1/1/ఎ, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 41. కుంభం రేణుక, భర్త స్వర్గీయ కుంభం సదాశివరెడ్డి, నివాసం దామరభీమనపల్లి గ్రామం & పోస్ట్, మర్రిగూడ మండలం, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 51. ఆర్. గణేషన్, తండ్రి ఆర్.ఆర్.కృష్ణన్, నివాసిత ఇం.నం.10-1-574, టి.ఐ.టి. బ్లాక్స్, ఈస్ట్ మారేడు వీధి, సికింద్రాబాద్-500026. ఆం.ప్ర. 52. టి.పి. శ్రీనివాస్, తండ్రి టి.పి. వెంకటాచారి, నివాసం ఫ్లాట్ నం.61, పికెటి కాలనీ, గాంధీనగర్, హైదరాబాద్-500080, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 53. జి.ఎస్. హెబ్సిబా, తండ్రి ఎస్.డి ఇస్మాయిల్, నివాసిత క్వార్టర్ నం. 0-9, హెచ్.ఎమ్.టి టౌన్‌షిప్, హైదరాబాద్, ఆం.ప్ర. 54. టి. సత్యారెడ్డి, తండ్రి టి. గంగిరెడ్డి, ఇ.నం.10-145, వసవి కాలనీ, హైదరాబాద్. 55. ఎమ్ చంద్రమౌళి, తండ్రి స్వర్గీయ సి.ఎస్.ఎమ్. నాయుడు, నివాసిత ఇం.నం.12-2-417/84, శారద నగర్ కాలనీ, హైదరాబాద్-500026. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 56. ఎమ్.ఆర్. వినయకుమార్, తండ్రి కె. రవీంద్రన్, నివాసిత క్వార్టర్ నం. బి/11, ఎస్.ఐ.ఎమ్.హెచ్. మనోవికాస్ నగర్, సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 57. పి.అనంతలక్ష్మి, తండ్రి కె. పద్మనాభన్, నివాసిత ఇ.నం.10-3-152, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026, ఆం.ప్ర. 58. వి.చక్రధర్, తండ్రి ఆర్.వరదరాజన్, నివాసిత ఫ్లాట్ నం.48, గాంధీనగర్, హైదరాబాద్, ఆం.ప్ర. 59. ది సబ్ రిజిస్ట్రార్, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దేవరకొండ, నల్గొండ జిల్లా, ఆం.ప్ర. రాష్ట్రం. 60. తాహశీల్దార్, తహశీల్దార్ కార్యాలయం, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 61. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చండూర్ పోలీస్ స్టేషన్, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. 62. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

...ప్రతివాదులు

ప్రకటన

పై కంపెనీ అప్లికేషన్లు 62 మంది ప్రతివాదులకు వ్యతిరేకంగా దాఖలు చేయబడినవి. పై ప్రతివాదులకు నోటీసు అందని కారణంగా గౌరవనీయ మద్రాసు ఉన్నత న్యాయ స్థానం సమక్షంలో 24.01.2024న ఉదయం 10.30గం.లకు స్వయంగా విఫలం కాకుండా హాజరుకావాలని తెలియజేయడమైనది.
మద్రాసు ఉన్నత న్యాయ స్థానం అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం సీల్‌తో నాచే స్వయంగా ఇవ్వడమైనది.

సం/- జి.శ్రీకుమార్
అఫీషియల్ లిక్విడేటర్, ఉన్నత న్యాయ స్థానం, మద్రాసు

‘ఆరు గ్యారెంటీ’ల బడ్జెట్

ఆర్థిక శాఖకు చేరిన ప్రతిపాదనలు.. త్వరలో శాఖలవారీగా సమావేశాలు

» ఇప్పటికైతే పూర్తి బడ్జెట్ వైపే అడుగులు!

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి ఆర్థిక శాఖకు బడ్జెట్ ప్రతిపాదనలు అందాయి. ఒక్కో శాఖ తనకు అవసరమైన మేర నిధులను ప్రతిపాదిస్తూ వ్యయాల గురించి వివరించింది. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ‘ఆరు గ్యారెంటీ’లు ఉండడం గమనార్హం. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్న ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో వీటికి తొలి దశలో అవసరమైన నిధులను శాఖలు ప్రతిపాదించాయి. అయితే ఈసారి ఎలాంటి పటాటోపాలకు పోకుండా వాస్తవ రాబడుల ఆధారంగా ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రతిపాదిస్తుందని చర్చ జరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు ఇంత భారీ బడ్జెట్ అమలు సాధ్యమా అనే చర్చ జరిగింది. పూర్తిగా కేంద్ర గ్రాంట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తాయనుకున్న నిధుల ఆధారంగానే బడ్జెట్‌ను పెట్టారన్న విమర్శలు కూడా వచ్చాయి. కేంద్రం నుంచి ఆశించిన మేర గ్రాంట్లు రావని, అయినా ఈ పద్దుకింద రూ.40 వేల కోట్లను చూపారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అత్యుత్సాహాలకు పోకుండా కచ్చితమైన రాబడుల ఆధారంగానే బడ్జెట్‌ను ప్రతిపాదించాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులకు సూచనలు చేశారు. వారి సూచనలకనుగుణంగానే ఆర్థికశాఖ బడ్జెట్‌ను రూపొందిస్తోంది. అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరగా ఒక్కో శాఖ అవసరమైన నిధులను ప్రతిపాదిస్తూ ఏయే పథకాలకు ఎంత మేర వ్యయం చేస్తామన్నది వివరించాయి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, రవాణా వంటి రాబడుల శాఖలు కొత్త ఆర్థిక సంవత్సరంలో సమకూరనున్న రాబడుల అంచనా వివరాలను సమర్పించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు అవసరమైన నిధులను కూడా సంబంధిత శాఖలు ప్రతిపాదించాయి. చేయూత పథకం కింద ఆసరా పెన్షన్లను రూ.4,000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయాన్ని రూ.10 లక్షలకు పెంచడం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విలువచేసే విద్యా భరోసా కార్డుల పంపిణీ వంటి పథకాలకూ నిధులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. కాగా బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆర్థిక శాఖ యోచిస్తోంది. చివరగా సీఎం, ఉపముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించి బడ్జెట్‌కు తుది రూపునిస్తారు.

రాజకీయ నిర్ణయాలు మారితేనే ఓట్-ఆన్-అకౌంట్..

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నందున రాష్ట్రంలో ప్రవేశపెట్టే బడ్జెట్ ఏమిటన్న దానిపై చర్చ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రం తాత్కాలిక పద్దును పెట్టబోతోంది. అయితే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తవడం, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, పన్నుల్లో వాటాలపై రాష్ట్రానికి పూర్తిస్థాయి అవగాహన ఉండటంతో పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్‌ను పెట్టే అవకాశాలున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను పెట్టే ప్రతిపాదన ఇప్పటివరకు రాలేదని, ఒకవేళ ప్రభుత్వం ఆదేశిస్తే తదనుగుణంగా మార్పులు చేస్తామంటున్నారు.



శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానము
బల్కంపేట, హైదరాబాద్-500038.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డు టెండరు-కం-బహిరంగవేలము ద్వారా టెండర్ల వేలం ప్రకటన

టెండరు నోటీసు నెం.76/ఎస్.వై.పి.డి/2023 తేది:12.01.2024

దేవస్థానము నందు తేది:27.01.2024 నుండి తేది:31.01.2024 వరకు జరుగు శ్రీ శతచండీ యాగ సహిత శ్రీ మహాకుంభాభిషేకము నిమిత్తం దేవస్థానము నందు ఈ దిగువ కనబరచిన లైసెన్సు హక్కుల నిమిత్తం అనుభవము గల ఫర్మ్‌ల నుండి తక్కువ మొత్తంలో కోట్ చేయు టెండరుదారుల నుండి టెండర్లను కోరడమైనది.

క్ర. సం.	లైసెన్సు మరియు వసూలు హక్కుల వివరాలు	ధరావత్తు సొమ్ము రూ.	టెండరు ప్రారంభం తేది & సమయం	టెండరు ముగింపు తేది & సమయం	సాంకేతిక టెండర్లు విప్పు తేది & సమయం	ప్రైస్ బిడ్ విప్పుట తేది & సమయం
01.	పూల అలంకరణ మరియు పూల దండలు, విడిపూల సప్లయి చేయు హక్కు	1,00,000/-	13.01.2024న ఉ.11.00 గం.లకు	20.01.2024న ఉ.గం.11.15 ని.లకు	20.01.2024న మ.గం.12.లకు	20.01.2024 మ.గం.12.30 లకు
02.	యాగశాల మరియు హోమ గుండాల నిర్మాణము చేయు హక్కు	10,000/-	13.01.2024 ఉ.11.00 గం.లకు	20.01.2024న ఉ.గం.11.15 ని.లకు	20.01.2024 మ.గం.12.లకు	20.01.2024 మ.గం.12.30 లకు
03.	విద్యుత్తు అలంకరణ చేయు హక్కు	50,000/-	13.01.2024 ఉ.11.00 గం.లకు	20.01.2024 ఉ.గం.11.15 ని.లకు	20.01.2024 మ.గం.12.లకు	20.01.2024 మ.గం.12.30 లకు
04.	(5) గోపురములకు స్కఫ్ హోల్డింగ్ (గోవా) ఏర్పాటు చేయు హక్కు	10,000/-	13.01.2024 ఉ.11.00 గం.లకు	20.01.2024 ఉ.గం.11.15 ని.లకు	20.01.2024 మ.గం.12.లకు	20.01.2024 మ.గం.12.30 లకు

ఆసక్తిగలవారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పూర్తి వివరముల కొరకు :
www.Tender.Telangana.gov.in లో endowments.marketting నందు చూడగలరు.
నోట్ : సరైన కారణములు తెలుపకనే టెండర్లు రద్దు చేయుటకు గాని వాయిదా వేయుటకు గాని కార్యనిర్వహణాధికారి గారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరముల కొరకు దేవస్థానము కార్యాలయము నందు కాని ఫోన్ : 9491000696, 9676889028కు ఫోన్ చేసి సమాచారము తెలుసుకొనగలరు.
సదా శ్రీ అమ్మవారి సేవలో..

ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు & చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

DIPR RO.No.9454-PP/CL/ADVT/1/2023-24, Dt:12.01.2024

కూలిన ఖమ్మం గ్రంథాలయ భవనం

» సెలవు కావడంతో తప్పిన పెను ప్రమాదం

» నిత్యం 80 మంది నిరుద్యోగుల ప్రిపరేషన్ ఇక్కడే..



ఖమ్మం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అది ఖమ్మం నగరం నడిబొడ్డున 73 ఏళ్ల క్రితం నిర్మించిన గ్రంథాలయ భవనం. ఒకప్పుడు వందలాది మంది పుస్తకాలు, దినపత్రికలు చదివేందుకు వినియోగించిన ఆ భవనం రానురాను రీడింగ్‌హాలుగా మారింది. నిత్యం 80 మంది వరకు నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. శిథిలావస్థకు చేరిన ఆ భవనం శుక్రవారం ఉదయం కుప్పకూలింది. ప్రతీ శుక్రవారం సెలవు దినం కావడంతో అక్కడకు చదువుకునేందుకు ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. ఉదయం 8:30 గంటల సమయంలో స్వీపర్ రీడింగ్ హాలు భవనాన్ని ఊడ్చి పక్కనే ఉన్న కార్యాలయ భవనంలోకి వెళ్లిన తర్వాత రీడింగ్ రూం ఉన్న భవనం కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే శుక్రవారం సెలవు కావడం, ఊడ్చేందుకు వెళ్లిన స్వీపర్ కూడా క్షేమంగానే కనిపించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 1950లో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థలో ఉన్నా అలాగే కొనసాగిస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా ఈ భవనానికి మరమ్మతులు కూడా చేయట్లేదని మండిపడ్డారు.

అధికారులపై మంత్రి ఆగ్రహం

జిల్లా గ్రంథాలయంలోని రీడింగ్‌రూం భవనం కుప్పకూలిన విషయం తెలుసుకున్న వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. అక్కడికి చేరుకుని పరిశీలించారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ భవనాన్ని కూల్చేయాలని సూచించానని, ఇంకా భవనాన్ని కొనసాగించడమేంటని గ్రంథాలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. శిథిలావస్థలో ఎన్ని భవనాలున్నా వాటిని తొలగించాలని కలెక్టర్ వీపీ గౌతమ్‌కు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ప్రమాదాలు పొంచి ఉన్న భవనాల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకుని వాటిని కూల్చి పైఅధికారులకు సమాచారం పంపాలని సూచించారు. ప్రస్తుతం కూలిన రీడింగ్‌హాల్‌కు ఆనుకుని ఉన్న గ్రంథాలయ కార్యాలయ భవనాన్ని తొలగించాలన్నారు. త్వరలో అక్కడే కొత్తభవనం నిర్మించడమా.. లేదంటే మరో ప్రదేశంలో జిల్లా గ్రంథాలయాన్ని నిర్మించడమా అనే విషయాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు తుమ్మల సూచించారు.

FORM NO.IV
Under SubRule (2A) of Rule of 5 of the DRT (Procedure) Rules 1993
BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL-I
III FLOOR, TRIVENI COMPLEX (PALACE HEIGHTS), ABIDS AT HYDERABAD
O.A.No. 90 of 2023

Indian Bank, represented by its Authorized Officer cum Asst.General Manager, Narayanaguda Branch, Hyderabad. ...Applicant

AND

M/S.Yawanth Enterprises represented by its proprietor Mrs Kommu Majulatha wife of k.Sham Rao, Occupation: Business, Female, resident of H.No.38-15/41, Near Naga Laxmi Funtion Hall, Vaupuri, Vinodba Nagar, Malkajgiri, Hyderabad-500056 ...Defendant

SUBSTITUTE SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas O.A.No.90/2023 was listed before Honourable Presiding Officer on 28.11.2023. Whereas this Honourable Tribunal was pleased to issue summons/notice on the said application under section 19(4) of Act, (OA) filed against you for recovery of debts of Rs.85,48,543/- (Rupees Eighty Five Lakhs Forty Eight Thousand Five Forty Three only) In accordance with sub-section (4) of Section 19 of the Act, You the defendants are directed as under

I) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted

II) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No.3(A) of the original application.

III) You are retained from delaying with dispossessing of secured assets or such other properties disclosed under serial No.3(A) of the original application, pending disposal of the application for attachment of properties.

IV) You shall not transfer by way of sale, lease of otherwise except in the ordinary course of his business any of the assets over which security interest is created and or other assets and properties, speficed in serial number 3A of the original application without prior approval of the tribunal.

V) You shall liable account for the sale of proceeds realized by sale of secured assts or other assets and properties in the ordinary course of business and deposists such sale proceeds in the account maintained with bank or financial Institutions holding security interesed, over such assets. You are directed to file written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 29.01.2024 at 10.30 am failing which the application shall be heard and decided in your absence

Given under my hand and the seal of this Tribunal on this date:

Signature of the Authorized Officer to issue summons

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్
జిల్లా కార్యాలయం, రంగారెడ్డి
ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, కలెక్టరేట్, 1వ అంతస్తు, ఎఫ్5 హాల్, కొంగరకలాన్-501510. ఇ-మెయిల్: districtmanagerrr@gmail.com, Ph: 7995050714

టెండరు ప్రకటన

నం. PDS.2/1589/FG/Stage-II/RR/2023-25 తేది:12.01.2024

- 2023-25 సంవత్సరానికి రంగారెడ్డి జిల్లాలో అంగన్‌వాడి సెంటర్లు (AWCs) మరియు జతపరచబడిన ఎల్‌పి స్కూలు వివిధ ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి నిత్యావసర వస్తువుల రవాణా కొరకు స్టేజ్-2 రవాణా కాంట్రాక్టర్ల నియామకం కొరకు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, రంగారెడ్డి జిల్లా వారు ఆన్‌లైన్ టెండర్లు కోరుచున్నారు.
- టెండరు యొక్క కాంట్రాక్ట్ కాలం 01.10.2023 నుండి 30.09.2025
- ఆసక్తి గల టెండరుదారులు వెబ్‌సైట్ www.tenders.telangana.gov.in నుండి టెండరు ఫారాలు డౌన్‌లోడ్ చేసుకొనగలరు. ఏదేని జాతీయ బ్యాంకులలో హైదరాబాద్ వద్ద చెల్లింపయ్యేలా డిస్ట్రిక్ట్ మేనేజర్, TSCSCL, రంగారెడ్డికి అనుకూలంగా ప్రతి టెండరు ఫారం మరియు డిడి ద్వారా టెండర్ ధర రూ.25,000/- చెల్లించాలి.
- టెండరు షెడ్యూల్ దిగువ విధంగా ఉన్నది.

1. షెడ్యూల్ అమ్మకం తెరుచు (ఆన్‌లైన్) తేది: 17.01.2024న ఉ. 11.00 గం.కు, 2. షెడ్యూల్ అమ్మకం ముగింపు తేది: 24.01.2024న సా. 5.00 గం.కు 3. బిడ్ పూరించు ముగింపు తేది (ఆన్‌లైన్) : 24.01.2024న సా. 5.00 గం.కు, 4. టిఎంఎల్ఆర్‌లకు హార్డ్ కాపీలు దాఖలు: 25.01.2024న మ.12.00 గం.కు 5. సాంకేతిక బిడ్ తెరుచు తేది (ఆన్‌లైన్): 29.01.2024న ఉ.11.00 గం.కు, 6. బిడ్ ధర తెరుచు తేది (ఆన్‌లైన్) : 29.01.2024న మ.3.00 గం.కు

దిగువ చూపిన విధంగా ఎంఎల్ఎస్ పాయింట్ల కొరకు వాహనాలు (స్వంత/లీజు), బయానా, ఎస్‌డి&బిజి యొక్క అవసరం.

ఎంఎల్ఎస్ పాయింట్ పేరు	ఎంఎల్ఎస్ పాయింట్ నెలవారి అలాట్‌మెంట్	బయానా (రూ.పై)	సెక్యూరిటీ డిపాజిట్ (రూ.పై)	బ్యాంక్ గ్యారెంటీ (రూ.పై)	వెహికల్ కేటగిరి: 10మె. & పైన స్వంతం	వెహికల్ కేటగిరి: 10మె. & గల స్వంతం	వెహికల్ కేటగిరి: 10మె. పై [illegible]	[illegible]
1. మహేశ్వరం 2. ఆమనగల్ 3. ఇబ్రహీంపట్నం 4. చేవెళ్ల	501 మె. నుండి 1000 మె. వరకు	100000	600000	300000	3	1	2	1
5. హయత్‌నగర్-1 6. శంషాబాద్-1 7. షాద్‌నగర్	1001 మె. నుండి 1500 మె. వరకు	150000	700000	400000	3	1	3	1
8. హయత్‌నగర్-II 9. శంషాబాద్-II	2000 మె. మరి ఎక్కువ	200000	900000	500000	4	1	3	1

- పైన పేర్కొన్న ఏదైనా తేదీన ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తే, ఆ ప్రక్రియ తరువాత పని రోజున చేపట్టబడుతుంది.
- స్టేజ్-2 టెండర్లకు సంబంధించిన ఏదేని ఇతర సమాచారం కొరకు నం.లు: 7995050714/9440559576ను సంప్రదించగలరు.

DIPR R.O.No.9435-PP/CL/ADVT/1/2023-24, Dt: 12.01.2024 సం/-. జిల్లా మేనేజర్ & DEO, TSCSCL, రంగారెడ్డి

చేతులు కట్టేసి.. కరెంట్ షాక్ ఇచ్చి!

» భర్తను చంపేందుకు ఓ ఇల్లాలి యత్నం

నర్సింహులపేట, జనవరి 12: వివాహేతర సంబంధం పెట్టుకున్నావంటూ వేధిస్తున్న భర్తపై ఓ భార్య హత్యాయత్నానికి ఒడిగట్టింది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం గోల్‌బోడ్కాతండా పంచాయతీ పరిధిలోని బోడ్కాతండాలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బోడ్కాతండాకు చెందిన బాదావత్ బీకుతో లీలకు పద్నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. ఏడాది నుంచి భార్య లీలకు వివాహేతర సంబంధముందనే అనుమానంతో బీకు తరుచూ గొడవ పడుతుండేవాడు. ఈ నెల 10న రాత్రి మద్యం మత్తులో భార్యతో గొడవపడి బీకు ఇంటి బయటనే పడుకున్నాడు. ఇదే అదనుగా భావించిన లీల.. భర్త రెండు చేతులను తాడుతో కట్టేసి ఇంటికి అమర్చిన విద్యుత్తు స్విచ్ బోర్డు నుంచి వైర్లతో షాకిచ్చి హతమార్చేందుకు ప్రయత్నించింది. గమనించిన బీకు తల్లిదండ్రులు స్విచ్‌బోర్డు నుంచి వైర్లు లాగేశారు. కరెంట్ షాక్‌తో అపస్మారక స్థితిలోకి వెళ్లిన బీకును మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

‘సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించాలి’

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలాన్ని జూన్ నెలవరకు పొడిగించాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. పదవీ కాలం ఈ నెల 31తోనే ముగుస్తోందని, కానీ చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పొడిగింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఆ సంఘం ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఉపసర్పంచ్‌ల జాయింట్ చెక్‌పవర్‌ను తక్షణమే రద్దు చేసి ఆ అధికారాన్ని ప్రభుత్వ అధికారికిగానీ, గ్రామ కార్యదర్శికిగానీ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచ్‌ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

నాగర్‌కర్నూల్‌లో గెలుపు కాంగ్రెస్‌దే: జూపల్లి

న్యూఢిల్లీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. ఒకట్రెండు మినహా రాష్ట్రంలోని అన్ని సీట్లలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న ఆయన శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సీట్లలో రెండు బీఆర్ఎస్ గెలుచుకున్నప్పటికీ ఆ ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై పడబోదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ద్వితీయ శ్రేణి నేతల రాక మొదలైందని జూపల్లి అన్నారు.

ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి

» జగన్ ప్రతిపాదన.. తన మద్దతు ఉండదన్న బాలినేని

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సర్వేలన్నారు.. పనితీరన్నారు.. ప్రజాభిప్రాయం అన్నారు.. చివరకు సంబంధం లేని స్థానికేతరులను సీఎం జగన్ అభ్యర్థులుగా ఖరారు చేస్తున్నారు. ఒంగోలుతో ఏ మాత్రం సంబంధం లేని చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్కడ లోక్‌సభ అభ్యర్థిగా రంగంలో దింపాలని ప్రతిపాదించారు. దీన్ని చెవిరెడ్డి కూడా ఆమోదించారు. అంతేకాదు.. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అభిప్రాయం తెలుసుకునేందుకు, మద్దతు కోరడానికి హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. ఆయన్ను కలిసి.. తాను ఒంగోలు లోక్‌సభకు పోటీ చేద్దామనుకుంటున్నానని.. ఇద్దరం కలిసి ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులుగా బరిలోకి దిగుదామని చెప్పారు. ఇందుకు ఆయన అంగీకరించలేదు. ఒంగోలు ఎంపీ టికెట్ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఇస్తేనే మద్దతిస్తానని స్పష్టం చేశారు.



ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ప్రజలే తేలుస్తారు!

మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ తీసుకున్న నిర్ణయం అనూహ్యమైనదేమీ కాదు. ఏక్‌నాథ్ షిండే వర్గానికి వ్యతిరేకంగా నిర్ణయం చేసి ప్రభుత్వాన్ని స్పీకర్ ప్రమాదంలో పడేస్తారని ఎవరూ అనుకోరు. షిండేను నిలబెడుతూనే, ఆయనదే అసలుసిసలు శివసేన అనీ, ఆయనకే అత్యధికుల మద్దతు ఉన్నదని నిర్ణయిస్తూనే, ఉద్ధవ్‌ఠాక్రే వెంట ఉన్న ఎమ్మెల్యేల జోలికి పోకుండా స్పీకర్ తెలివిగా వ్యవహరించారు. అధికారపక్షం ప్రయోజనాలను పరిరక్షించడం వినా, సర్వస్వతంత్రంగా స్పీకర్ వ్యవహరించడం చరిత్రలో చాలా అరుదు.

సుప్రీంకోర్టు వెంటపడగాపడగా ఎట్టకేలకు ఈ నిర్ణయం జరిగింది. ఇప్పుడు సుప్రీంకోర్టును, ఎన్నికల కమిషన్‌ను ఊతం చేసుకొని ఈ నిర్ణయానికి వచ్చిన స్పీకర్‌కు రెండువర్గాల్లో ఏది నిజమైన శివసేనో తేల్చడానికి ఏడాదిన్నర ఎందుకన్నది ప్రశ్న. జనవరి 10 గడువే లేకుంటే ఆయన ఈ వ్యవహారాన్ని తేల్చకుండా వదిలేసేవారేమో. స్పీకర్ నిర్ణయం ఉద్ధవ్ ఠాక్రేకు ఎదురుదెబ్బే కానీ, ఆయన ఇప్పటికే చాలా ఎదురుదెబ్బలు తిన్నారు. బహుశా ఉద్ధవ్ కూడా స్పీకర్ భిన్నమైన నిర్ణయం చేస్తారని అనుకొని ఉండకపోవచ్చు. ఏక్‌నాథ్‌షిండేదే అసలైన శివసేన అని స్పీకర్ నిర్ణయించినప్పుడు మా వర్గం ఎమ్మెల్యేలను ఎందుకు శిక్షించలేదు? అన్న ప్రశ్న సముచితమైనది. మళ్ళీ సుప్రీంకోర్టుకు పోతానని కూడా ఉద్ధవ్ అంటున్నారు. గతంలో సుప్రీంకోర్టు, ఆ తరువాత ఎన్నికల కమిషన్ చేసిన నిర్ణయాలు ఆయనకు వ్యతిరేకంగానే ఉన్నాయి. మీకు మీరుగా రాజీనామా చేసి దిగిపోయారు కానీ, లేకుంటే మిమ్మల్నే తిరిగి అధికారంలో కూచోబెట్టేవాళ్ళం అన్న భావనతో తీర్పు సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు, తిరిగి అధికారం దక్కకపోయినా ఉద్ధవ్‌కు మిగిలిన ఉపశమనం.

మహారాష్ట్రలో దశాబ్దాలుగా శివసేన బలమైన, ఎదురులేనిశక్తి. బీజేపీతో కలిసినడవడం, నిలబెట్టడం తప్ప తానే అధికారం చేపట్టాలనుకోవడంతో ఈ చిక్కంతా వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల తరువాత, ముఖ్యమంత్రి పీఠంమీద పేచీ వచ్చి బీజేపీతో తెగదెంపులు చేసుకొని, కాంగ్రెస్, ఎన్‌సిపిలతో కలసి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఓ సాహసం. ఈ తిరుగుబాటును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సహజంగానే సహించలేకపోయింది. మెజారిటీ సభ్యులను వెంటతెచ్చుకొని షిండే నిర్వహించిన చీలిక, ఈ విషయంలో మాకేపాపం తెలియదంటూనే ఆయనతో బీజేపీ వచ్చిచేరడం అందరికీ తెలిసిందే. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన ఆ తిరుగుబాటు చరిత్రలో ఎన్నటికీ చెరిగిపోకుండా బీజేపీ నాయకులు ఎప్పటికప్పుడు మనకు గుర్తుచేస్తూనే ఉన్నారు. విపక్షపాలిత రాష్ట్రాల్లో ఇక్కడా ఓ షిండే పుట్టుకొస్తాడు, మీకూ అదేగతి పడుతుందని హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు.

ఎన్నికలు ముంచుకొస్తున్నవేళ ఉద్ధవ్ వర్గాన్ని మరింత దెబ్బతీయడం రాజకీయంగా సరికాదన్నది స్పీకర్ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తున్నది. ఫడ్నవీస్‌ను పక్కనబెట్టి, షిండేను ముఖ్యమంత్రి చేయడం ద్వారా బీజేపీ వ్యూహాత్మకంగానే వ్యవహరించింది. కానీ, ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం, స్పీకర్ నిర్ణయాలతో ప్రభుత్వం మనుగడ ముడిపడడంతో, మహావికాస్ అగాడీని మరింత అగాధంలోకి నెట్టేస్తూ, ఎన్సీపీని చీల్చి అజిత్ పవార్ అధికారపక్షంలోకి వచ్చిచేరారు, ఉన్నతపదవులు అందుకున్నారు. ద్రోహం, నయవంచన అంటూనే శరద్‌పవార్ ఈ తిరుగుబాటును ఆశీర్వదించారని అత్యధికుల అనుమానం. చీలికలు, చేరికలతో, ఈడీలు, బేడీలతో అధికారాన్ని, అవసరమైన సంఖ్యాబలాన్ని సమకూర్చుకున్నా, అంతిమంగా ప్రజాక్షేత్రంలో పరీక్షకు నిలవకతప్పదు. ఈ ఏడాది తొలిభాగంలో సార్వత్రిక ఎన్నికలను, రెండోసగంలో అసెంబ్లీ ఎన్నికలను ఈ అసలుసిసలు శివసేన ఎదుర్కోబోతోంది. ఉద్ధవ్‌ను ఎందరు వెన్నుపోటు పొడిచినా, సంఖ్యాబలంలో ఎంత బలహీనపడినా, ప్రజలు ఆయనతో ఉన్నారని, సగానికి సగం లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటారని సర్వేలు చెబుతున్నాయి. స్పీకర్ నిర్ణయాన్ని ఉద్ధవ్ ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తారు. అజిత్‌పవార్ వర్గంపైనా ఇలాంటి పిటిషన్ పరిష్కారం కోసం ఎదురుచూస్తోంది కనుక ఈనెలాఖరులోగా అదీ తేలుతుంది. రెండేళ్ళుగా సాగిన అన్ని పరిణామాలమీదా కొద్దినెలల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు ఉద్ధవ్, ఆయన కుమారుడి రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

ధర్మమేవ జయతే

'భయం లేకుండా జీవించేందుకు నాకు గల హక్కును మళ్లీ నాకు ఇచ్చివేయండి'
— బిల్కిస్ బానో

ఆగస్టు 28, 2022న ఇదే కాలమ్‌లో నేను ఇలా రాశాను: 'మానవ ఆవేదనను ఎలా అర్థం చేసుకోగలం? క్షుభిత మనసు నుంచి, బాధాతప్త హృదయం నుంచి వెలువడే ఆవేదనను అత్యంత హేయమైన దురాగతానికి గురైన, జీవిత హుందా కాలరాచివేత జరిగిన, దుఃఖమూర్తి అయిన బిల్కిస్ బానో అనే తల్లి కంటే ఎవరు మానవ ఆవేదనను మెరుగ్గా వ్యక్తం చేయగలరు? దానిని అర్థం చేసుకోవడం లేదా చేసుకోలేక పోవడమనేది మనలోని మానవతకు ఒక గీటురాయి. లక్షలాది పేదలు, వివక్షకు గురవుతోన్న, అణచివేతకు సంఖ్యానేక పౌరుల అవ్యక్త వేదనను సహజమైన, అయితే హృదయ విదారకమైన మాటల్లో బిల్కిస్ బానో క్లుప్తంగా ఎలా వ్యక్తం చేశారో ఈ కాలమ్ ఆరంభంలోనే ఉటంకించాను. అవే మాటలను మళ్లీ ఉటంకిస్తాను: 'భయం లేకుండా జీవించేందుకు నాకు గల హక్కును మళ్లీ నాకు ఇచ్చివేయండి'.



■ పి. చిదంబరం

'పళని' పలుకు

బిల్కిస్ బానో కథలో మొదటి భాగాన్ని చెప్పవలసి ఉంది. ఆ మాటకొస్తే మళ్లీ మళ్లీ చెప్పవలసి ఉంది. 2002లో ఒక రైలు బోగీ లోని ప్రయాణికులు మంటల్లో దగ్ధమైన తరువాత గుజరాత్‌లో కనీవినీ ఎరుగని హింసాకాండ ప్రజ్వరిల్లింది. 21 ఏళ్ల బిల్కిస్ బానో వివాహిత. మూడేళ్ల కుమార్తె ఉన్నది. ఘటన సమయంలో మళ్లీ గర్భిణీగా ఉన్నది. ఆ హింసాకాండలో ఒక మూక ఆమెపై దాడి చేసింది. మూడేళ్ల కుమార్తెతో సహా బిల్కిస్ కుటుంబసభ్యులు ఏడుగురిని ఆమె కళ్ల ఎదుటే హతమార్చారు. అనంతరం ఆ దౌర్జన్యకారులు ఆమెపై సామూహిక అత్యాచారం చేశారు. ఆ భయానక అమానుషత్వం నుంచి బిల్కిస్ బతికి బైటపడ్డారు. తన విషాద కథను ప్రపంచానికి వెల్లడించారు.

ఆమెపై దురాగతానికి పాల్పడిన ముష్కరులపై గ్రేటర్ ముంబై కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి విచారణ జరిపారు. జనవరి 21, 2008న వెలువరించిన తీర్పు 11 మందిని దోషులుగా నిర్ధారిస్తూ వారికి యావజ్జీవ శిక్ష విధించింది. ఆగస్టు 15, 2022న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో భారత నారీ శక్తికి దేశ ప్రజలు అందరూ గర్వించాలని ఉద్ఘాటించారు. ఆయన ఈ మాటలు అన్న కొద్ది గంటల అనంతరమే అదే రోజున గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం బిల్కిస్ బానో కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న 11 మందికి మిగతా శిక్షా కాలాన్ని రద్దు చేసి వారిని జైలు నుంచి విడుదల చేసింది! అలా స్వేచ్ఛా ప్రపంచంలోకి వచ్చిన ఆ 11 మంది ఎటువంటి పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయలేదు. మౌనంగా తమ కుటుంబాల వద్దకు వెళ్లలేదు. కొంతమంది ఆ 11 మందిని ఘనంగా స్వాగతించారు. పూలమాలలు వేసి సత్కరించారు. మిఠాయిలు తినిపించారు. స్వాగతం పలికిన వారిలో కొంత మంది భక్తిప్రపత్తులతో ఆ దోషులకు సాష్టాంగ నమస్కారాలు చేశారు!



పౌరుల గౌరవం, స్వేచ్ఛ, వ్యక్తిగత గోప్యత, మానవహక్కులు నిర్భయంగా ఉల్లంఘింపబడ్డాయని బిల్కిస్ బానో కేసు నిర్ధారించింది. ఆ ఉల్లంఘనలకు పాల్పడిన వారిని, అందుకు సహకరించిన వారిని శిక్షించే నిజాయితీపరులైన పోలీసధికారులు, ధైర్యం గల న్యాయమూర్తులూ ఉన్నారని కూడా ఆ కేసు స్పష్టం చేసింది. మన జీవితావరణాన్ని అంతులేని నైరాశ్యం, నిరుత్సాహం కమ్మివేస్తున్నప్పటికీ ఆశకు భరోసా ఉన్నది, సమస్యల చీకట్లను పారద్రోలే న్యాయ వెలుగులూ ఉన్నాయని సుప్రీంకోర్టు తీర్పు అభయమిచ్చింది.

బిల్కిస్ బానో కథ రెండో భాగం కోర్టుల గురించి. జనవరి 8, 2024న భారత సర్వోన్నత న్యాయస్థానం ఒక చరిత్రాత్మక తీర్పులో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ సదరు 11 మంది దోషులు మళ్లీ జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ఈ కాలమ్, ఆ దోషులకు న్యాయ విరుద్ధంగా లభించిన ఉపశమనం గురించికాదు; చట్టబద్ధ పాలన, చట్టం, మానవహక్కుల పరస్పర ప్రభావానికి సంబంధించిన విశాల అంశాల గురించి.

సుప్రీంకోర్టు తీర్పులోని కొన్ని అంశాలను క్లుప్తంగా పేర్కొంటాను: ఒక మహిళ సామాజిక హోదా ఏమయినప్పటికీ ఆమెను గౌరవించి తీరాలి...; నిందితుల జాడ తెలియ లేదని దర్యాప్తు సంస్థ కేసు మూసివేత నివేదికలో పేర్కొంది. ఆ నివేదికను జుడీషియల్ మెజి[illegible] అంగీకరించారు...; బిల్కిస్ బానో కేసుపై మళ్లీ దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ దర్యాప్తు బాధ్యతను సిబిఐకి అప్పగించాలని ఆదేశించింది; 4 మే, 2017న బాంబే హైకోర్టు వెలువరించిన తీర్పు 11 మంది దోషులకు విధించిన యావజ్జీవ శిక్షను సమర్థించింది; తనను శిక్షా కాలం పూర్తికాకముందే విడుదల చేయాలన్న ప్రతివాది నెంబర్ 3 అప్లికేషన్ ప్రకారం ఆ వ్యవహారాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గుజరాత్ హైకోర్టు 17 జూలై, 2019న ఒక ఉత్తర్వులో పేర్కొంది; మే 13, 2022న సుప్రీంకోర్టు తన తీర్పులో పిటీషనర్ రాధేశ్యామ్ షా అప్లికేషన్‌ను 9 జూలై, 1992న జారీచేసిన విధానం ప్రకారం పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది; 26 మే, 2022న గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ జైల్ సలహా మండలి సమావేశం జరిగింది. సదరు 11 మంది దోషుల మిగతా శిక్షా కాలాన్ని రద్దు చేసి, వారిని విడుదల చేయాలని సిఫారసు చేసింది; గోధ్రా సెషన్స్ జడ్జి 1992 నాటి విధానం ప్రకారం ఆ అప్లికేషన్‌ను పరిశీలించి అనుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు; 11 జూలై, 2022న రాసిన ఒక లేఖలో హోం మంత్రిత్వ శాఖ 11 మంది దోషుల శిక్షను రద్దుచేసి, వారిని విడుదల చేసేందుకు తన అనుమతిని తెలిపింది.


జనవరి 8, 2024న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో, శిక్షా కాలం రద్దుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగిన తీరు, మే 13, 2022న సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం లేదని అభిప్రాయపడింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేసి తనను విడుదల చేయాలని ఒకే ఒక్క దోషి (రాధేశ్యామ్ షా) విజ్ఞప్తి చేయగా మిగతా పది మంది ఖైదీల విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని అందరినీ విడుదల చేశారని సుప్రీంకోర్టు పేర్కొంది. మహారాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశంపై గుజరాత్ ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకున్నదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బిల్కిస్ బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయడం ద్వారా ఒక చట్ట విరుద్ధ పనిలో గుజరాత్ ప్రభుత్వం భాగస్వామి అయిందని సుప్రీంకోర్టు నిష్కర్షగా చెప్పింది.

బిల్కిస్ బానో కథలో మూడో భాగం భారత పౌరులకు సంబంధించినది. పౌరుల గౌరవం, స్వేచ్ఛ, వ్యక్తిగత గోప్యత, మానవహక్కులు నిర్భయంగా ఉల్లంఘింపబడ్డాయనేది బిల్కిస్ బానో కేసు నేర్పిన పాఠాలలో ప్రధానమైనది. అయితే ఆ ఉల్లంఘనలకు పాల్పడిన వారిని, అందుకు సహకరించిన వారిని శిక్షించే సాహసిక పోలీసధికారులు, తెగువ గల న్యాయమూర్తులు కూడా ఉన్నారని బిల్కిస్ బానో కేసు స్పష్టం చేసింది. అటువంటి హేయ నేరాలకు పాల్పడిన వారితో రాజ్య వ్యవస్థ కుమ్మక్కువవచ్చు. తమకు తగని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వారు న్యాయవిరుద్ధంగా పొందేందుకు రాజ్యం సహాయపడవచ్చు. జరిగింది అదే కాదూ? ఆ నేరాలకు పాల్పడిన ఘరానా వ్యక్తులు న్యాయస్థానాలనే దగా చేయగలరు. న్యాయ నిర్ణయంలో న్యాయమూర్తులు ఘోరంగా పొరపడవచ్చు. అయితే ప్రజలు ఉదాసీనంగా ఉండబోరు. ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకు ఇతర న్యాయమూర్తులను ప్రజల ప్రతిస్పందనలు తప్పక పురిగొల్పుతాయి. నిష్పాక్షికుడు అయిన న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తాడు. సర్వత్రా న్యాయపాలన కచ్చితంగా అమలులోకి వస్తుంది. 'నేను మళ్లీ ఊపిరిపీల్చుకున్నట్లు అనిపిస్తోంది' అన్న బిల్కిస్ బానో మాటలు ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. మన జీవితావరణాన్ని అంతులేని నైరాశ్యం, నిరుత్సాహం కమ్మివేస్తున్నప్పటికీ ఆశకు భరోసా ఉన్నది, సమస్యల చీకట్లను పారద్రోలే న్యాయ వెలుగులూ ఉన్నాయి.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

దండావతే: విలువల వెలుగుబాట

విలువలు వెలుగుదారులు. మధు దండావతే మనం మరచిపోయిన ఒక వెలుగుబాట. భారతీయ సామ్యవాద సంప్రదాయం ఇప్పుడు అవసాన దశలో ఉందేమో గానీ అది ఒకప్పుడు రాజకీయాలు, సమాజంపై ప్రగాఢ, ఆరోగ్యప్రదమైన ప్రభావాన్ని నెరపింది. మరి సోషలిస్టు భావజాలం ప్రభావ ప్రాబల్యాలు, ప్రగతిశీల క్రియాశీలత గురించి ఇప్పుడు ఎంతమందికి తెలుసు? కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ప్రాంతీయ పార్టీలు, అంబేడ్కరైట్స్, (ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాలలో) జనసంఘ్, బీజేపీ... అన్ని పార్టీలకు వాటి వాటి సొంత చరిత్రకారులు ఉన్నారు. భజనపరులూ ఉన్నారు. తమ తమ నాయకుల జీవితచరిత్రలు, సైద్ధాంతిక సంప్రదాయాల పుట్టుపూర్వోత్తరాల గురించి చాలా పెద్ద పెద్ద పుస్తకాలు రాశారు, ఇంకా రాస్తున్నారు. మరి మన సోషలిస్టుల విషయమేమిటి? ఎందుకు వారిని ఉపేక్షిస్తున్నారు? భారతీయ చరిత్రకారులు నాడే కాదు, ఈనాడు కూడా సోషలిస్టులను పెద్దగా పట్టించుకోవడం లేదు.



akbar

స్వాతంత్ర్యానికి ముందు ఒక దశాబ్ద కాలం, స్వాతంత్ర్యానంతరం కనీసం మూడు దశాబ్దాల పాటు వినూత్న మేధోచర్చలకు, నైతిక సె[illegible]ానికి నిండు తార్కాణాలుగా ఉన్న రాజకీయాలకు పరిపూర్ణ ప్రతినిధులుగా సోషలిస్టులు భాసించారు. జాతి నిర్మాణంలో బృహత్తర పాత్ర నిర్వహించిన ఆ ఉదాత్తులలో మధు దండావతే (1923–2005) ఒక విశిష్ట వ్యక్తి. కేంద్ర కేబినెట్ మంత్రిగా భారత్ సమున్నతికి, సామాన్యుల శ్రేయస్సునకు ఆయన చేసిన కృషి సర్దార్ పటేల్, సి. సుబ్రమణియం, డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలతో సరిపోల్చదగింది.

సోషలిస్టులను గుర్తు చేసుకోవడానికి ఇది సరైన సమయం. వారి ఉత్కృష్ట ప్రతినిధి ఒకరి శత జయంతి ఇదే నెలలో జరగనున్నది. మధు దండావతే గురించి నేను ప్రస్తావిస్తున్నాను. 21 జనవరి, 1924న ఆయన జన్మించారు. బొంబాయిలో విద్యార్థిగా యువ దండావతే కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ (సిఎస్‌పి) సిద్ధాంతాలు, ఆ పార్టీ నాయకులు జయప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, యూసఫ్ మెహరాలీల వ్యక్తిత్వాలతో ప్రభావితుడయ్యాడు. ఆర్థిక న్యాయం, మహిళా హక్కులు మొదలైన అంశాలపై కాంగ్రెస్ ప్రధాన స్రవంతి నాయకత్వ మితవాద వైఖరిని సిఎస్‌పి హర్షించలేదు. అదే సమయంలో సోవియట్ యూనియన్‌కు విధేయులుగా ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీతో కూడా సోషలిస్టులు విభేదించారు. సోషలిస్ట్/కమ్యూనిస్ట్ వైఖరులలో వ్యత్యాసం 1942లో క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో స్పష్టంగా బహిర్గతమయింది. సోషలిస్టులు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనగా కమ్యూనిస్టులు ఆ మహోజ్వల పోరాటాన్ని వ్యతిరేకించారు. సైద్ధాంతికంగా కూడా సోషలిస్టులు మూడు అంశాలపై కమ్యూనిస్టులతో తీవ్రంగా విభేదించారు. అవి: 1) కమ్యూనిస్టులు స్టాలిన్‌ను ఆరాధించారు; సోవియట్ రష్యా నిర్ణయాలను ఔదలదాల్చారు. సోషలిస్టులు సహేతుకంగానే స్టాలిన్‌ను నియంతగా పరిగణించారు, రష్యా ఒక నియంతృత్వ వ్యవస్థ అని భావించారు; 2) లక్ష్యసాధనకు హింసాత్మక పద్ధతులను అనుసరించడానికి కమ్యూనిస్టులు సంకోచించలేదు. రాజకీయ వివాదాలను అహింసాత్మక పద్ధతులలో పరిష్కరించుకోవాలని సోషలిస్టులు విశ్వసించారు; 3) ఆర్థిక, రాజకీయ అధికారాల కేంద్రీకరణ అనివార్యమన్నది కమ్యూనిస్టుల వాదన కాగా సోషలిస్టులు ఆ రెండు రంగాలలోను వికేంద్రీకరణను అభిలషించారు.

స్వాతంత్ర్యానంతరం సోషలిస్టులు తమ మాతృసంస్థ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు. తమ సొంత పార్టీని ప్రారంభించారు. దరిమిలా సోషలిస్ట్ పార్టీ పలు పర్యాయాలు చీలిపోయింది. చీలిన వర్గాలు మళ్లీ ఏకమవుతుండేవి. విడిపోయినా లేక సమైక్యంగా ఉన్నా, కేంద్రంలో గానీ, రాష్ట్రాలలో గానీ అధికారంలో ఉన్నా, లేకపోయినా 1950, 1960, 1970 దశకాలలో చట్టసభల లోపలా బయటా రాజకీయ చర్చలు సమున్నతంగా, ప్రయోజనకరంగా జరిగేలా చూడడంలో సోషలిస్టులు కీలక పాత్ర నిర్వహించారు. జయప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా మొదలైన సోషలిస్టు నాయకులకు ఆసేతు శీతాచలమూ విశేష పేరుప్రఖ్యాతులు ఉండేవి. జెండర్ సమత్వానికి నిబద్ధమవడం సోషలిస్టు పార్టీ విశిష్టతగా ఉండేది. నిజానికి కాంగ్రెస్, జనసంఘ్, చివరకు కమ్యూనిస్టులతో పోల్చినా సోషలిస్టు పార్టీలో అసాధారణ మహిళా నాయకులు చాలా మంది ఉండేవారు. కమలాదేవి ఛటోపాధ్యాయ, మృణాల్ గోరే, మధు దండావతే సతీమణి ప్రమీల వారిలో అగ్రగాములు. సాంస్కృతిక రంగం, రంగస్థలం, పౌరహక్కులు, పర్యావరణ ఉద్యమాలలో కూడా సోషలిస్టులు మరెవ్వరి కంటే కూడా మహా క్రియాశీలంగా ఉండేవారు.

జయప్రకాశ్ నారాయణ్ వలే మధు దండావతే కూడా నైతిక ధైర్యం మెండుగా ఉన్న వ్యక్తి. లోహియా మాదిరిగా మేధావి. తనకు ఆదర్శప్రాయులు అయిన ఎన్‌జి గోరే, ఎస్‌ఎం జోషి, సానే గురూజీ వలే మహారాష్ట్ర పట్ల తన అవాజ్య ప్రేమానురాగాలను విశాల భారతదేశం పట్ల తన ఆరాధనాభావంతో మిళితం చేసిన ఉదాత్తుడు దండావతే. సహచర సోషలిస్టులలో ఆయన ప్రత్యేకంగా కనిపిస్తారు. అందుకొక కారణమున్నది. మధు దండావతే వారసత్వం ఎల్లకాలమూ నిలిచిపోయే ఆచరణశీలమైనది కావడమే ఆ విశిష్టతకు కారణంగా చెప్పితీరాలి. కోట్లాది భారతీయులు జీవన స్థితిగతులను గణనీయంగా మెరుగుపరచిన అరుదైన ముఖ్య నాయకులలో మధుదండావతే ఒకరు. జనతా పార్టీ ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా దండావతే తెచ్చిన మార్పులు ఆయన మానవతకు, పాలనాదక్షతకు తార్కాణాలు.



■ రామచంద్ర గుహ

గతానుగతం

1974లో రైల్వేకార్మికుల చరిత్రాత్మక సమ్మె, ఇందిర ప్రభుత్వం దానిని అణచివేసిన తీరు ఫలితంగా ప్రభుత్వం, రైల్వే యూనియన్ల మధ్య పరస్పర విశ్వాసం పూర్తిగా అడుగంటింది. దండావతే రైల్వే మంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన వెన్వెంటనే రైల్వే యూనియన్లు, ప్రభుత్వం మధ్య పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించారు. మరీ ముఖ్యంగా చెప్పితీరాల్సిన విషయం రైల్వేల్లో ప్రప్రథమంగా కంప్యూటరీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది దండావతే. అంతకంటే ముఖ్యమైనది ప్యాసెంజర్ ట్రైన్స్‌లో సెకండ్ క్లాస్ సెక్షన్‌లో చెక్క బెంచీలపై ఫోమ్ మెత్తలను ఏర్పాటుచేయడం. ఈ కొత్త మార్పుతో కోట్లాది ప్రయాణికులు నిత్యం తమ సుదూర గమ్యాలకు చాలా సౌఖ్యవంతంగా ప్రయాణించగలుగుతున్నారు. ఈ సౌఖ్యదాయక బెర్త్‌ల నేర్పాటు చేసిన మొదటి ట్రైన్ 1977 డిసెంబర్ 26న ప్రారంభమయింది. బొంబాయి నుంచి కలకత్తాకు వెళ్లే ఆ ట్రైన్‌కు ఈ[illegible] ఎక్స్‌ప్రెస్‌గా నామకరణం చేయాలని రైల్వే బోర్డ్ తొలుత ప్రతిపాదించింది. అయితే రైల్వే మంత్రి దండావతే ఈ ప్రతిపాదనతో ఏకీభవించలేదు ఆయనే స్వయంగా దానికొక స్ఫూర్తిదాయక పేరు పెట్టారు. అదే గీతాంజలి ఎక్స్‌ప్రెస్. ఆ రైలులో గురుదేవ్ రవీంద్రుడి చిత్రపటాలు ప్రతీ కంపార్ట్‌మెంట్‌లోనూ ఏర్పాటు చేసారు. రైల్వే శాఖను నిర్వహించిన మంత్రులు అందరిలోనూ అన్ని విధాల అత్యుత్తమ పాలనాదక్షుడు దండావతే అని ఎటువంటి సంకోచం లేకుండా చెప్పవచ్చు. కేంద్ర కేబినెట్‌లో రైల్వే, ఆర్థిక శాఖల మంత్రిగా భారత్ సమున్నతికి, సామాన్యుల శ్రేయస్సుకు దండావతే చేసిన కృషి సర్దార్ పటేల్ (హోం మంత్రి 1947–50), సి.సుబ్రమణియం (వ్యవసాయ శాఖ 1964–67), మన్మోహన్ సింగ్ (ఆర్థిక శాఖ 1991–96) సేవలతో సరిపోల్చదగింది.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో మధు దండావతే ఆర్థిక మంత్రిగా ఉన్నారు. 1990లో బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ చేసిన ప్రసంగంలో పర్యావరణ సమస్యలను ప్రత్యేక ప్రాముఖ్యతతో ప్రస్తావించారు. మన పర్యావరణ వ్యవస్థలకు ఎదురవుతున్న ముప్పును ఇంకెంత మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని ఆయన హెచ్చరించారు. 'భూసారం క్షీణించడం, నేలలు చవుడు పట్టిపోవడం, వృక్ష ఆచ్ఛాదనం పూర్తిగా నాశనమవడం మొదలైన కారణాల వల్ల దాదాపు 14 కోట్ల హెక్టార్ల భూములు వ్యవసాయానికి యోగ్యం కానివిగా భ్రష్టమయ్యాయి. అడవులు క్రమంగా అంతరించిపోతున్నాయి. పట్టణ ప్రాంతాలలో వాయు, నీటి కాలుష్యం అవధులు లేకుండా పెరిగిపోతోంది. ఆరోగ్యకరమైన పరిసరాలే జీవన నాణ్యతను సమున్నతంగా ఉంచగలుగుతాయి. అభివృద్ధికి ప్రాతిపదికలు అవుతాయి. గ్రామీణాభివృద్ధికి, వికేంద్రీకరణకు ఇచ్చిన ప్రాధాన్యం వల్ల అభివృద్ధి పథకాల రూపకల్పన, అమలులో పర్యావరణపరమైన అంశాలను అంతర్భాగం చేసుకొనే వెసులుబాటు కల్పిస్తుంది' అని మధు దండావతే అన్నారు. అయితే తదనంతర ప్రభుత్వాలు ఆయన వివేకపూరిత హెచ్చరికను పూర్తిగా విస్మరించాయి. ఫలితంగా అభివృద్ధి పేరిట అడ్డూ అదుపులేని విధ్వంసం చోటుచేసుకొంటోంది.

అష్టపదుల వయస్సులో 2005 జూలై 1న తన 'జ్ఞాపకాలు'కు రాసిన ముందు మాటలో దండావతే ఇలా పేర్కొన్నారు: '1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, బాబ్రీ మసీదు కూల్చివేత, తదనంతర హింసాకాండ, ఇటీవల గుజరాత్‌లో మతోన్మాద మారణకాండ లౌకికవాద విలువలు, సంప్రదాయాలను చావుదెబ్బ తీశాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో నాయకులు అనుపమాన కృషితో పెంపొందించిన మత సహనం స్ఫూర్తి పూర్తిగా కూలిపోయింది. అయితే ఈ శిథిలాల నుంచి మత సామరస్యత పరిపూర్ణంగా విలసిల్లే భారత్ ప్రభవిస్తుంది. ఉద్వేగాలు తాత్కాలికమే. శాశ్వతంగా ఉండేది మానవతాపూర్వక సంవేదనలే'. దేశ రాజకీయాలలో హిందూత్వ శక్తులు ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రస్తుత సందర్భంలో మత సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటున్నవారు దండావతే ఆశాభావాన్ని నిజం చేసేందుకు మరింత కష్టపడి పని చేయవలసిన అవసరమున్నది.

కాంగ్రెస్, కమ్యూనిస్టులు, హిందూత్వవాదులతో పోల్చితే సోషలిస్టుల ఘన చరిత్రను చరిత్రకారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆక్షేపణ, ఆవేదనతో నేనీ కాలమ్‌ను ఆరంభించాను. సోషలిస్టుల ఇటీవలి చరిత్ర ఏమంత ఉత్కృష్టమైనది కాకపోవడం కూడా ఆ ప్రాజ్ఞుల ఉపేక్షకు ఒక కారణంగా చెప్పవచ్చు. తమను తాము సోషలిస్టులుగా చెప్పుకుంటున్న వారిలో కొంతమంది హిందూత్వ శక్తులకు న్యాయ సమ్మతి సమకూరుస్తున్నారు. మరి కొంతమంది తమ వారసులకు అధికారాన్ని కట్టబెట్టడమే పరమ లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఒక దశాబ్ద కాలం, స్వాతంత్ర్యానంతరం కనీసం మూడు దశాబ్దాల పాటు చైతన్యశీల, వినూత్న మేధోచర్చలు, నైతిక సె[illegible]ం, వ్యక్తిగత ధైర్య సాహసాలకు నిండు తార్కాణాలుగా ఉన్న రాజకీయాలకు పరిపూర్ణ ప్రతినిధులుగా సోషలిస్టులు భాసించారు. రాజకీయాలలో, వివిధ మేధో రంగాలలో భారతీయ సామ్యవాదం నిర్వహించిన విశిష్ట పాత్రను విపులంగా తెలియజేసే సమగ్ర చరిత్ర ఇంకా రావలసే ఉన్నది. సోషలిస్టుల ఉత్థానం, పరిణతి, మేధో రంగాలకు, ప్రజా జీవితానికి వారు చేసిన బహుముఖీనమైన సేవలు, ఆ తరువాత క్రమంగా పతనమైన తీరుతెన్నులను నిష్పాక్షికంగా పరిశీలించవలసిన అవసరమున్నది. అయితే కనీసం జీవితచరిత్రల పరంగా ఆశాజనకమైన సూచనలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. 2022లో రాహుల్ రామగుండం సంఘటనల భరితమైన జార్జి ఫెర్నాండెజ్ జీవితచరిత్రను వెలువరించారు. నికో స్లేట్ రాసిన కమలాదేవి ఛటోపాధ్యాయ జీవితచరిత్ర ఈ ఏడాది ద్వితీయార్థంలో వెలువడనున్నది. లోక్‌నాయక్ జెపి సమగ్ర జీవితచరిత్రను అక్షయ ముకుల్ త్వరలోనే తప్పకుండా తీసుకురాగలరని నేను విశ్వసిస్తున్నాను. అదే విధంగా యువ చరిత్రకారులు ఎవరైనా మధు దండావతే, బహుశా మధు, ప్రమీల సంయుక్త జీవితచరిత్ర రచనకు తప్పక పూనుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను.


తెలంగాణ భూమిపుత్రుడు

రాజకీయ దురంధరుడు పరిపాలనాదక్షుడు డా. మర్రి చెన్నారెడ్డి. వికారాబాద్ జిల్లా సిరిపురం గ్రామంలో 1919 జనవరి 13న జన్మించారు. నిజాం విముక్తి పోరాటంలో చురుకుగా పాల్గొన్న చెన్నారెడ్డి ఉస్మానియా నుండి వైద్య విద్య పట్టా పొంది డాక్టర్‌గా కొంతకాలం సేవలు అందించారు. అతి చిన్న వయస్సులో రాజకీయ అరంగ్రేటం చేసి, ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో లెక్కలేనన్ని పదవులు అలంకరించి వాటికి వన్నె తెచ్చిన నాయకుడు. రాజ్యాంగపరిషత్ సభ్యునిగా, రాష్ట్ర శాసనసభ సభ్యునిగా, హైదరాబాద్ రాష్ట్ర మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా, కేంద్ర ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా, కేంద్ర మంత్రిగా, రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నాలుగు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేశారు.

నెహ్రూ, ఇందిరలకు అత్యంత సన్నిహితుడైన డాక్టర్ సాబ్ కాంగ్రెస్ పార్టీలో ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నిత్య తిరుగుబాటుదారునిగా పేరుగాంచాడు. కానీ కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్న ప్రతిసారి డాక్టర్ సాబ్ దానిని కాపాడుకొచ్చారు. ఎమర్జెన్సీ తరువాత దేశమంతా కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తున్న సమయంలో, ఏకంగా ఇందిర కూడా ఓడిపోయిన, జనతా ప్రభంజనం తరువాత 1978లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చిన, ఇందిర కాంగ్రెస్ ఉనికిని కాపాడిన ఘనత చెన్నారెడ్డిది. 1989లో ఎన్.టి.ఆర్. ప్రభంజనాన్ని చిత్తుచేసి తన రాజకీయ చతురతతో కాంగ్రెస్ పార్టీకి రెండవసారి అధికారం కట్టబెట్టారాయన. మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను దశాబ్దాలపాటు ప్రత్యక్షంగా ప్రభావితం చేసి అతిరథ మహారథులను ఢీకొన్న ఘనచరిత్ర చెన్నారెడ్డిది.


జీవిత పర్యంతం తెలంగాణ కోసం పరితపించిన చెన్నారెడ్డి, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ స్టేట్‌ను కలపవద్దని గట్టిగా వాదించారు. 1955లో హైదరాబాద్ అసెంబ్లీలో విశాలాంధ్ర తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో తెలంగాణను ఆంధ్రలో కలపవద్దని 45 నిమిషాలు గట్టిగా వాదించారాయన. కానీ, ఆంధ్ర నాయకుల ప్రభావం, తెలంగాణ నాయకుల సహకారంతో పెద్ద మనుషుల ఒప్పందం కుదిరినప్పుడు దానిమీద సంతకం పెట్టిన పిన్న వయస్కుడు చెన్నారెడ్డి. 1964లో కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో చెన్నారెడ్డి ఆర్థిక మంత్రి. శ్రీరాంసాగర్‌కు నిధులు ఇవ్వకపోతే రాజీనామా చేస్తా అని బెదిరించి నిధులు ఇప్పించిన తెలంగాణ బిడ్డ.

1965 అసెంబ్లీ ఎన్నికలలో తాండూర్‌లో అక్రమాలు జరిగాయంటూ వందేమాతరం రామచంద్రరావు హైకోర్టులో కేసు వేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెన్నారెడ్డిని ఆరేళ్ళపాటు అనర్హుడుగా ప్రకటించింది. 1968లో చెన్నారెడ్డి కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రిగా ఉన్నప్పుడు ఈ పరిణామం సంభవించింది. ఆయన వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రశాంత జీవితం గడపడం ప్రారంభించారు. మదన్‌మోహన్ సారథ్యంలో 1969 తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు, ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు చెన్నారెడ్డి ఈ ఉద్యమానికి సారథ్యం వహిస్తే అది తారాస్థాయికి చేరుతుందని భావించారు. "రావోయి రావోయి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమం చేపట్టువోయి" అని ఆయన ఇంటిముందు పాటలుపాడి మరీ ఆయనను ఉద్యమంలోకి తీసుకువచ్చారు. చెన్నారెడ్డి అడుగు పెట్టిన తరువాత తెలంగాణ ఉద్యమం ఉరకలెత్తింది. ఆయన తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడైన తరువాత ఆకాశాన్ని తాకింది. 369 మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేశారు. ప్రజలను చెన్నారెడ్డి ఎంత చైతన్యవంతం చేశారంటే, 1971 లోక్‌సభ ఎన్నికలలో 14 స్థానాలకు గాను 47% ఓట్లతో 10 స్థానాలు గెలిపించారు. అయితే, బంగ్లాదేశ్ యుద్ధం కారణంగా ఇందిరకు దేశమంతా బ్రహ్మరథం పట్టినందున కాంగ్రెస్ పార్టీ 352 స్థానాలతో బలమైన పార్టీగా ఆవిర్భవించింది. 369 మంది విద్యార్థుల బలిదానం 10 స్థానాల్లో విజయంతో ఇందిరాగాంధీ తెలంగాణ ప్రకటిస్తారని చెన్నారెడ్డి భావించారు. కానీ, తెలంగాణలో గెలిచిన 10 మంది ఎంపీల అవసరం ఆమెకు లేకపోయింది. 1972 శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజాసమితిని ఇందిర ముప్పుతిప్పలు పెట్టి పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించారు. విధిలేని పరిస్థితులలో తెలంగాణ ప్రజాసమితిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు డాక్టర్ సాబ్. కానీ, అందుకు అనేక షరతులు విధించారు. తెలంగాణకు స్వయంప్రతిపత్తి ఉండాలని, తెలంగాణకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని, తెలంగాణ పీసీసీ ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్నవి ఆ నిబంధనలు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ముగ్గురు ముఖ్యమంత్రులు ఆంధ్రప్రాంతం వారు ఉంటే, మొదటిసారి తెలంగాణకు చెందిన పి.వి నరసింహారావు ముఖ్యమంత్రి కాగలిగారు.



రాజకీయ జీవితంలో మర్రి చెన్నారెడ్డి ఎప్పుడూ విశ్రమించలేదు. ఉద్యమాలు చేశాడు, పార్టీలు స్థాపించాడు, పదవులు అలంకరించాడు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన సందర్భంలో ఎన్నో పాలనా సంస్కరణలు చేపట్టారు. బ్యూరోక్రాట్లపై ఆధారపడకుండా తనే ప్రజా సమస్యలను కూలంకషంగా అధ్యయనం చేశారు, పరిష్కార మార్గాలు కనుగొనడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు.

తన రాజకీయ జీవితంలో మర్రి చెన్నారెడ్డి ఎప్పుడూ విశ్రమించలేదు. ఉద్యమాలు చేశాడు, పార్టీలు స్థాపించాడు, పదవులు అలంకరించాడు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన సందర్భంలో ఎన్నో పాలనా సంస్కరణలు చేపట్టారు. బ్యూరోక్రాట్లపై ఆధారపడకుండా తనే ప్రజా సమస్యలను కూలంకషంగా అధ్యయనం చేయటం, పరిష్కార మార్గాలు కనుగొనడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. ప్రతి గ్రామానికి బస్సు, ప్రతీ ఇంటికీ కనీసం ఒక బల్బు వంటి అనేక ప్రజోపయోగ నిర్ణయాలు తీసుకున్నాడు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఇవ్వవలసిన గౌరవం, గుర్తింపు, విలువ ఇచ్చాడు. తనపై అవిశ్వాసం పెట్టిన కమ్యూనిస్టు నాయకులను వారి దగ్గరకు వెళ్ళి నవ్వుతూ పలకరించిన ప్రజాస్వామ్యవాది చెన్నారెడ్డి. తనపై కేసువేసిన వందేమాతరం రామచంద్రరావుకు, ప్రతిపక్ష నేత సుందరయ్యకు పదవులు ఇవ్వడం చెన్నారెడ్డికి మాత్రమే సాధ్యం.



గాంధీ నవ్వాడు!

గుజరాత్‌లో ఆటవికత పురివిప్పి ఆడినప్పుడు
మూకుమ్మడి మానభంగానికి తెగబడినప్పుడు
మతతత్వానికి ఓంకారం వినిపించలేదు
అమ్మలగన్న అమ్మ విశ్వరూపం కనిపించలేదు
పదకొండు మంది కొవ్వెక్కిన 'పంది'కొక్కులు
ఒక గర్భవతిపైన ఒకరి వెంట ఒకరుగా
ఛీ! ఛీ! చెప్పటానికే సిగ్గుపడే పని చేసినప్పుడు,
ఆమె కడుపులోని బిడ్డడు ఎంత ఆక్రోశించాడో
జైలు నుండి బెయిలు లేకుండానే
బయటకు తెచ్చిన పాపానికి
అత్యున్నత న్యాయస్థానం పెట్టిన పేరు
అధికార దుర్వినియోగం!
బిల్కిస్ బానో అంటే పైశాచికత్వంపై విజయం!
బిల్కిస్ బానో అంటే న్యాయానిదే గెలుపనే నమ్మకం!
ఇంతకీ బిల్కిస్ బానో అంటే అర్థం తెలుసా?
'ఇస్లామీయుల్లో పతివ్రతాశిరోమణి' అని!
అత్యాచారాన్ని ఏ ఆదికేశవుడు ఆమోదిస్తాడు?
అసహనాన్ని ఏ మహదేవుడు హర్షిస్తాడు?
అన్యాయాన్ని ఏ పరబ్రహ్మ మెచ్చుకుంటాడు?
ఏ పరమాత్మ భళిభళి అని భుజం తడతాడు?
దోషులకు నెలవైన పాలకుల్ని చూస్తూ,
మౌనం వహిస్తూ, ధ్యానం రహిస్తూ గడిపిన
గాంధీ మహాత్ముడు ఇప్పుడు నవ్వాడు
గెలిచింది బిల్కిస్ బానో కాదు, భారతీయత అని!

– డా. జి.వి. పూర్ణచందు

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్విని లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.7 కనిష్ఠం 18.1



ఫైల్ ఫొటోలు

ఈవెంట్లే ఈవెంట్లు..

సంక్రాంతి నుంచి దాదాపు రెండు వారాలు

కైట్ ఫెస్టివల్, ఏవియేషన్ షో, కామిక్‌కాన్, వింటేజ్ కార్ల ర్యాలీ, బ్యూటీ ఎక్స్‌పో.. ఇలా నెలాఖరు వరకూ నగరంలో ఈవెంట్ల సందడి నెలకొననుంది. కరోనా కారణంగా కొన్నేళ్లుగా దూరమైన వేడుకలకు ఈసారి నగరం మారోసారి వేదికగా మారుతోంది.

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. పండుగ కోసం నగరం పల్లెకు పయనమైంది. సొంతూళ్లకు వెళ్లడానికి వీలు లేని వారికి నగరంలోనే సందడి కనిపించబోతోంది. దేశవ్యాప్తంగా కళాకారులు, ఎగ్జిబిటర్లతో నుమాయిష్ ఇప్పటికే కొనసాగుతోంది. భోగి పండుగకు ఒక రోజు ముందుగానే నగరంలో పతంగుల పండుగ ప్రారంభమవుతుంది. సంప్రదాయ పండుగ అనుభూతులు కావాలనుకుంటే శిల్పారామం

మిగతా 8వ పేజీలో..

పద పదవే వయ్యారి గాలిపటమా..!

● కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు ముస్తాబు

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ కారణంగా మూడేళ్లుగా నిలిచిన అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు నగరం ముస్తాబైంది. దేశీ పతంగులతోపాటు విదేశాల్లో పేరొందిన కైట్ ఫ్లయర్స్ సందడి చేయనున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఈ ఫెస్టివల్ జరగనుంది. దాదాపు రెండున్నర లక్షల మంది వీక్షకులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నగరంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఇందులో సాధారణ పతంగులకు భిన్నంగా పక్షులు, జంతువుల ఆకారంలో ఉండేలా భారీ నైలాన్, రబ్బర్, రిమోట్ కైట్లు సందడి చేయనున్నాయి. 2018లో కైట్ ఫెస్టివల్‌కు తోడుగా స్వీట్ ఫెస్టివల్‌ను కూడా ప్రారంభించారు. అయితే,

మిగతా 8వ పేజీలో..

ఏవియేషన్ షో



దాదాపు రెండేళ్ల తరువాత మరోమారు నగరవాసుల ముంగిటకు రాబోతుంది వింగ్స్ ఇండియా షో. జనవరి 18 నుంచి 21 వరకూ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో జరిగే ఈ షోలో తొలి రెండు రోజులూ ఎప్పటిలాగానే బిజినెస్ విజిటర్స్‌కు మాత్రమే అందుబాటులో ఉంటుంది. చివరి రెండు రోజులూ సామాన్య ప్రజానీకానికి ఈ షో అందుబాటులో ఉంటుంది. దాదాపు 12 విమానాలు ప్రదర్శించనున్నారు.


కేక్ కట్ చేస్తున్న వైద్యులు

వంద రోబోటిక్ సర్జరీలు

ఆరు నెలల్లో నిమ్స్ రికార్డ్

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆరు నెలల్లో వంద రోబోటిక్ సర్జరీలు చేసి నిమ్స్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో 35, యూరాలజీలో 48, సర్జికల్ అంకాలజీలో 17 సర్జరీలను రోబోటిక్ విధానంతో పూర్తి చేశారు. సర్జరీలు విజయవంతమైన సందర్భంగా వైద్యులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. సర్జరీల వివరాలను వైద్యులు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు అందజేశారు. నిమ్స్‌లో గత ఏడాది జూలైలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు మొదలయ్యాయి. ఇప్పటి వరకు మూడు విభాగాల వైద్యులు అత్యంత సంక్లిష్టమైన చికిత్సలను పూర్తి చేశారు. కేవలం కీ హోల్ విధానం అంటే పరికరాలతో పాటు, కెమెరా మాత్రమే సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన యూరాలజీ వైద్యులు ప్రొఫెసర్ రాహుల్ దేవ్ రాజ్, ప్రొఫెసర్ రాంరెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు వేణు మాధవ్, వర్మ, అనస్థీషియా ప్రొఫెసర్ నిర్మల, నర్సింగ్, సిబ్బందిని నిమ్స్ డైరెక్టర్ అభినందించారు.

ముంబై నుంచి డ్రగ్స్.. సిటీలో సరఫరా

● నిందితుడి అరెస్ట్.. ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): విమానంలో ముంబైకి వెళ్లి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బస్సులో నగరానికి చేరుకుని విక్రయిస్తున్న స్మగ్లర్‌తో పాటు, ఓ వినియోగదారుడిని ఫలక్‌నుమా, ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 3.12 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సౌత్‌జోన్ డీసీపీ సాయిచైతన్య కథనం ప్రకారం.. ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ అమీర్‌కు నటుడు కావాలనే కోరిక. యాక్టింగ్, మోడలింగ్ కోసం కొంతకాలం క్రితం ముంబైకి వెళ్లాడు. అక్కడ డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. అక్కడి నుంచి వచ్చేటప్పుడు డ్రగ్స్ తీసుకొని నగరానికి వచ్చి ఇక్కడ వినియోగదారులకు అమ్మేవాడు. ఇటీవల ముంబై నుంచి నగరానికి మకాం మార్చిన అమీర్ ఫలక్‌నుమాలోనే ఉంటూ రియల్ ఎస్టేట్ మీడియేటర్‌గా పనిచేస్తున్నాడు. అవసరమైనప్పుడు విమానంలో ముంబైకి వెళ్లి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో ముంబైలోని హర్షద్ వద్ద 26 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ కొని నగరానికి వచ్చాడు. శుక్రవారం వట్టేపల్లి వద్ద స్నేహితుడు జుబేర్‌కు డ్రగ్స్‌ను అందజేస్తుండగా ఈస్టుజోన్ టాస్క్‌ఫోర్స్, ఫలక్‌నుమా పోలీసులు మాటువేసి నిందితులను పట్టుకున్నారు. ముంబైకి చెందిన ప్రధాన స్మగ్లర్ అర్షద్ అలియాస్ రెహమాన్ పటేల్ పరారీలో ఉన్నాడు.

సీసీఎల్ఏకు చంద్రయ్య?

హెచ్ఎండీఏ కార్యదర్శిగా పొడిగింపునకు నో

హైదరాబాద్ సిటీ, జనవరి12 (ఆంధ్రజ్యోతి):హెచ్ఎండీఏ కార్యదర్శిగా మూడేళ్లుగా కొనసాగుతున్న చంద్రయ్య డిప్యూటేషన్ గడువు ఈ నెల 21తో ముగియనుంది. మరోసారి పొడిగించాలని ఇటీవల ప్రభుత్వానికి దరఖాస్తు చేసినప్పటికీ, ఆ దరఖాస్తును రద్దు చేసి వెనక్కి పంపినట్లు తెలిసింది. దీంతో ఆయన సొంత శాఖ సీసీఎల్ఏకు తిరిగి వెళ్లనున్నారు. గత ప్రభుత్వ హయాంలో సలహాదారు అయిన ఒకరికి నమ్మిన బంటుగా చంద్రయ్య ఉన్నారు. వికారాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న చంద్రయ్యకు అప్పట్లో హెచ్ఎండీఏ కార్యదర్శి పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులిచ్చారు. సాధారణంగా ఎవరైనా బదిలీపై వస్తే వారికి హెచ్ఎండీఏ కమిషనర్ పోస్టు కేటాయిస్తారు. కానీ, చంద్రయ్య విషయంలో హెచ్ఎండీఏ కార్యదర్శిగా గత రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లోనే పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఆయనను వెనక్కి పంపుతున్నారు.

రైళ్లు, బస్సులు ఫుల్..

- బస్టాండ్లు, రైల్వేస్టేషన్ నిండా జనాలే
- సంక్రాంతికి సొంతూళ్లకు పయనం
- ఏపీ, తెలంగాణ జిల్లాలకు 1,250 ప్రత్యేక బస్సులు
- నేడు మరింత రద్దీ పెరిగే అవకాశం
- ఉచిత ప్రయాణంతో జిల్లా బస్సుల్లో మహిళల పోటీ

సంక్రాంతికి ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. బస్టాండ్లు రద్దీగా మారుతున్నాయి. సీట్ల కోసం ప్రయాణికులు ఫీట్లు చేస్తున్నారు. రన్నింగ్‌లో కూడా ఎక్కేందుకు పోటీ పడుతున్నారు.

హైదరాబాద్ సిటీ/సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లలో భారీ రద్దీ కనిపిస్తోంది. సికింద్రాబాద్ నుంచి కాకినాడ, విశాఖపట్నం, ఇంటర్‌సిటీ, వంటి ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికులు మూడు నెలల ముందుగానే టికెట్ రిజర్వేషన్లు చేయించుకున్నారు. వాటిల్లోకి సాధారణ ప్రయాణికులు

మిగతా 8వ పేజీలో..


ఎంజీబీఎస్‌లో చంటిబిడ్డతో బస్సు కోసం పరుగులు

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

చలో సొం'టూర్'

లబ్ధిదారులు ఎందరు?

- ఆహార భద్రత కార్డులపై నజర్
- ఈ కేవైసీ నమోదుపై అధికారుల దృష్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల లెక్కలు తీయడంలో పౌర సరఫరాల అధికారులు బిజీగా ఉన్నారు. రెండు నెలల క్రితమే ప్రారంభమైన ఈ కేవైసీ ఇంకా పూర్తి కాలేదు. లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. రేషన్ దుకాణాలకు వచ్చి కుటుంబ సభ్యుల బయోమెట్రిక్ ఇవ్వాల్సి ఉన్నా, ఇప్పటి వరకు హైదరాబాద్‌లో కేవలం 68 శాతం మాత్రమే కేవైసీ నమోదైనట్లు జిల్లా ఇన్‌చార్జి సరఫరా అధికారి (డీఎస్‌ఓ) శ్రీనాథ్ తెలిపారు. చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ పరిధిలో 6,39,609 ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. మొత్తం 23,64,779 మంది కుటుంబ సభ్యులున్నారు. కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరూ రేషన్ దుకాణానికి వెళ్లి బయోమెట్రిక్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల ఎంత మంది అందుబాటులో ఉన్నారు, ఎందరు లేరన్నది స్పష్టం అవుతుందని అధికారుల అంచనా. కొందరు చనిపోవడం, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, విద్యార్థులు చదువు, ఉద్యోగ రీత్యా విదేశాలకు వెళ్లడం కారణంగా కార్డులో ఉన్నవారిలో చాలా మంది ఉండరని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేవైసీ వెరిఫికేషన్ వేగవంతం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

లంచం తీసుకున్న అధికారికి మూడేళ్ల జైలు 8

వేధిస్తున్నాడని హతమార్చారు..
● రౌడీషీటర్ హత్యకేసులో 8మంది అరెస్ట్

ఎస్ఆర్‌డీపీకి నిధుల గండం

- చేసిన అప్పు పూర్తిగా ఖర్చు ● కొత్త రుణానికి నో చాన్స్
- జీహెచ్ఎంసీ వాటా నిధులు ఎలా..?
- రూ.1000 కోట్లు అవసరం ● ప్రభుత్వంపైనే ఆశలు

వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ) మొదటి దశ పనులపై నీలి నీడలు కమ్ముకున్నాయి. నిధుల కొరతతో నిర్మాణంలో ఉన్న పనుల పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. తీసుకున్న అప్పు పూర్తిగా ఖర్చవడం.. కొత్తగా రుణాలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో ఏం చేయాలో తెలియని అయోమయస్థితి బల్దియాలో నెలకొంది.



హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రూ.7 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఎస్ఆర్‌డీపీ కోసం మునిసిపల్ బాండ్లు, రూపీ టర్మ్ రూపంలో రూ.3500 కోట్ల రుణం తీసుకున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 52 శాతం రుణం ద్వారా.. మరో 48 శాతం జీహెచ్ఎంసీ భరించాల్సి ఉంది. ఆస్తుల సేకరణ, ప్రాజెక్టు ప్రారంభంలో రూ.400 కోట్లకుపైగా బల్దియా ఖర్చు చేసింది. మరో రూ.1000 కోట్ల వరకు ప్రస్తుతం అవసరమని అధికారులు చెబుతున్నారు. రుణం ద్వారా తీసుకున్న మొత్తం ఖర్చయిన నేపథ్యంలో రూ.1000 కోట్లు జీహెచ్ఎంసీ సమకూర్చాలి. ఉద్యోగుల వేతనాల చెల్లింపుకే అష్టకష్టాలు పడుతోన్న సంస్థ నిధులు వెచ్చించే అవకాశం దాదాపుగా లేదు. దీంతో వివిధ దశల్లో ఉన్న ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టుల పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరో పక్క ఎస్ఆర్‌డీపీ బిల్లుల చెల్లింపులో జాప్యం మొదలైంది. దీంతో పనుల్లో వేగం తగ్గడంతోపాటు ఎప్పటికి పూర్తవుతాయన్న సందేహాలు మొదలయ్యాయి. ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో

మిగతా 8వ పేజీలో..

కుషాయిగూడలో భారీ చోరీ

- స్కూల్ వార్షికోత్సవానికి వెళ్లొచ్చేసరికి..
- 42 తులాల బంగారం, రూ. 20 వేలు అపహరణ

ఏఎస్‌రావునగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కుషాయిగూడలో భారీ చోరీ జరిగింది. 42 తులాల బంగారు నగలు, రూ. 20 వేలు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. కుషాయిగూడ శ్రీసాయికృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో వ్యాపారి దినేష్ చౌదరి కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. గురువారం సాయంత్రం పిల్లలు చదువుకుంటున్న కాప్రాలో ఓ ప్రైవేటు పాఠశాల వార్షికోత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. రాత్రి తిరిగి ఇంటికి రాగా వంటగది తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బెడ్‌రూమ్‌లో బీరువాలో దుస్తులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. అందులో భద్రపరిచిన 42 తులాల బంగారు నగలు, రూ. 20 వేలు కనిపించలేదు. చోరీ జరిగిందని కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజారెడ్డి, ఏసీపీ రవీందర్, ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. దినేష్‌చౌదరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌గౌడ్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకుడు నాగపురి కనకరాజుగౌడ్ పరామర్శించారు.

కోర్టులో స్థల వివాదం

- అక్రమంగా షెడ్డు నిర్మించి వైన్‌షాపు ఏర్పాటు
- కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



షెడ్డును కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

బంజారాహిల్స్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కోట్ల రూపాయల విలువ చేసే స్థలం విషయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారుల మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. యథాతథ స్థితి కొనసాగించాలని కోర్టు ఆదేశించినప్పటికీ కొంత మంది అక్రమంగా షెడ్డు నిర్మించి వైన్‌షాపు ఏర్పాటు చేయడంతో రెవెన్యూ అధికారులు శుక్రవారం కూల్చివేతలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 3లో 2200 గజాల స్థలం విషయంలో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం నేపథ్యంలో కోర్టు స్టేటస్‌కో విధించింది. పది రోజుల క్రితం ఈ స్థలంలో అక్రమంగా షెడ్లు నిర్మించి అందులో మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు మద్యం దుకాణాన్ని సీజ్ చేసి ఉపేందర్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుకాణంలో ఉన్న మద్యం సీసాలను ఎలా సీజ్ చేస్తారంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయగా.. ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు తాళాలు ఇచ్చారు. అయితే, ఎక్సైజ్ అధికారుల అండతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. దీంతో శుక్రవారం షేక్‌పేట తహసీల్దార్ సిబ్బందితో కూల్చివేతలు చేపట్టారు. మద్యం ఉంచేందుకు ఒక షెడ్డును వదిలేసి మిగతా వాటిని కూల్చివేశారు.

'నిజాం అసఫ్ జాహీ ఆస్తులు కాపాడుకోవాలి'

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నిజాం అసఫ్ జాహీ రాజవంశం ఆస్తులు కాపాడుకోవాల్సిన బాధ్యత అసఫ్‌జాహీ రాజవంశ కుటుంబీలకు ఉందని అసఫ్ జాహీ రాజవంశస్థుల 9వ నిజాం నవాబ్ రౌనక్ యార్ ఖాన్ అన్నారు. బేగంపేటలో నవాబ్ రౌనక్ యార్ ఖాన్ ఫంక్షన్ విల్లాలో శుక్రవారం అసఫ్ జాహీ రాజవంశం సమావేశం జరిగింది. నిజాం ఆస్తుల గురించి రాజవంశ కుటుంబీకులకు అవగాహన కల్పించడంతో పాటు వారికి చట్టపరమైన హక్కులు, భారతీయ ముస్లిం చట్టానికి అనుగుణంగా దేశంలో వివిధ రాష్ట్రాలు, విదేశాలలో ఉన్న ఆస్తి పరిరక్షణ అనే అంశాలపై చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీలు స్వరణ్‌జిత్ సేన్, దినేష్ రెడ్డి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర హోం శాఖ మాజీ కార్యదర్శి, ప్రస్తుత రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ అజయ్ మిశ్రా, మాజీ జనరల్ రాజేష్ కుంద్రా, అంతర్జాతీయ బోధకుడు జనాబ్ సాదత్ పీర్, ముస్లిం సంఘం నాయకుడు జనాబ్ ఇఫ్తేకార్ షరీఫ్ పాల్గొన్నారు.

జైలులో నిందితుడికి కరోనా పాజిటివ్

సైదాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడ జైలులో ఓ నిందితుడికి కరోనా పాజిటివ్ వచ్చింది. లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ కేసు విషయమై ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. వారికి నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో కరోనా పరీక్షలు చేయించారు. వీరిలో ఒకరికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మిగతా ఇద్దరికి జైలు వైద్యులు మరోసారి కరోనా పరీక్షలు నిర్వహించారు. కరోనా లక్షణాలు లేవని తేలింది. ముందు జాగ్రత్తగా వారిని ప్రత్యేక బారక్‌లో ఉంచినట్లు సమాచారం.

ఘనంగా వివేకానంద జయంతి



పద్మశాలిపురంలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, శ్రీనివాస్

రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు ప్రతి విద్యార్థి సంస్కారాన్ని నేర్చుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. పద్మశాలిపురం బస్తీలోని స్వామి వివేకానంద విగ్రహానికి రామకృష్ణ సేవా సమితి, పద్మజ్యోతి యువజన సంఘాల నిర్వాహకులు బొల్ల శ్రీనివాస్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ మండలంలోని పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు అందజేశారు.

శ్రీచరణ్‌కు ప్రథమ బహుమతి

రాజేంద్రనగర్ మండలంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 26 పాఠశాలలకు చెందిన 2019 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో రాజేంద్రనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం.శ్రీచరణ్ ప్రథమ స్థానంలో నిలిచి రూ. 12,500 గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిగా రూ. 7,500 అత్తాపూర్ టైనీ స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థి ఎం.అవినాష్ కైవసం చేసుకున్నారు. తృతీయ బహుమతిగా రూ. 5వేల టీఎన్‌జీవోస్ కాలనీకి చెందిన పయనీర్ కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థినీ రిషికారెడ్డి గెలుచుకున్నారు. 26 పాఠశాలల నుంచి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బొల్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు మసున వెంకటేశ్, పి.సూర్యకిరణ్, గంజి వెంకటేశ్, కాశి గారి యాదగిరి, బొల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రినాక వద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు రాజ్‌కుమార్, సత్యనారాయణ, చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు
- చాంద్రాయణగుట్ట, జనవరి 12(ఆంధ్రజ్యోతి)



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా సభ్యుడు సురేశ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి
అఫ్జల్‌గంజ్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)

● హైదర్‌గూడ మహాత్మాగాంధీ విగ్రహం ఆవరణలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సులిగె మహేందర్ అధ్యక్షతన స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కొలన్ సుభాష్‌రెడ్డి, మ్యాడం రామేశ్వర్‌రావు, నారగూడెం మల్లారెడ్డి, కొమురయ్య, శేఖర్‌రెడ్డి, వనం నర్సింహ, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్, వివేకానంద యువజన సంఘం నాయకులు కొలన్ జైపాల్‌రెడ్డి, కె.శివకుమార్, బండారు విద్యాసాగర్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



హైదర్‌గూడ మహాత్మాగాంధీ విగ్రహం ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు

వివేకానంద మాటలను మననం చేసుకోవాలి



మాట్లాడుతున్న పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నరసింహా రెడ్డి

హిమాయత్‌నగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): దేశం ముందు.. ఆ తర్వాత నేను అన్న వివేకానంద మాటలను మననం చేసుకుంటూ యువత ముందుకు సాగాలని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణగూడ కేశవ్ మెమోరియల్ ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తులు, విద్యా సంస్థల అధ్యక్షులు నరసింహా రెడ్డి హాజరై మాట్లాడుతూ... యువజన దినోత్సవం సందర్భంగా ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నర్సింహా రావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ శ్రీదర్‌రెడ్డి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ నాగేశ్వర్ రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తా..



విక్రమ్ గౌడ్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ నర్మదా సింగ్, సీకే మూర్తి, లోకేశ్ యాదవ్

గోషామహల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త, నాయకులను కలుపుకొని ముందుకెళ్తానని దివంగత మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ కుమారుడు ఎం.విక్రంగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంజే మార్కెట్‌లోని పార్టీ కార్యాలయంలో విక్రమం గౌడ్‌ను కాంగ్రెస్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ నర్మదా సింగ్, జాంబాగ్ డివిజన్ ఏ-బ్లాక్ అధ్యక్షులు సి.కె.మూర్తి, జ్యోగేందర్, లోకేశ్ యాదవ్, కె.స్వరూప, అజ్జులు విక్రం గౌడ్ శాలువా, పూలమాలతో సత్కరించారు.

ఆయన మాజీ అధ్యక్షుడు : మున్నూరుకాపు సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి శివకుమార్, తదితరులు

చాంద్రాయణగుట్ట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పాతనగర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న మాజీ అధ్యక్షుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడి తిరుపతి శివకుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో తిరుపతి శివకుమార్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా అధ్యక్ష పదవిని అనుభవించిన ఓ మాజీ అధ్యక్షుడు ఇంకా తానే అధ్యక్షుడినని ప్రచారం చేసుకోవడం తగదన్నారు. పాతనగర మున్నూరుకాపు అధ్యక్షుడి పేరిట పత్రికల్లో స్టేట్‌మెంట్లు, వాట్సప్‌లో పోస్టింగ్‌లు పెడుతూ చెలామణి అవుతూ కులస్తులను అయోమయానికి గురిచేస్తున్నాడని అన్నారు. ఇకపై అతను, అతని అనుచరులు పాతనగర మున్నూరుకాపు సంఘం పేరు వాడుకున్నా, లోగోను, రిజిస్ట్రేషన్ నంబర్(8759/2000)ను వాడుకున్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి చుక్క అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.భాస్కర్‌రావు, కార్యవర్గ సభ్యుడు తోట అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



దేశంలోనే టాప్ పోలీస్ స్టేషన్‌గా నిలచి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ స్థాయిలో ట్రోఫీని అందుకున్న రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.నాగేంద్ర బాబును శుక్రవారం హ్యాపీ హోమ్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా షఫీ, బుద్వేల్‌కు చెందిన సుజాత్ పటేల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.రఘుగౌడ్ సన్మానించారు. రాజేంద్రనగర్ లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేసిన కృషికి గాను అవార్డు రావడం సంతోషకరమన్నారు.
- రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి)

నిలోఫర్‌లో యువజన దినోత్సవం



యువ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ హైదరాబాద్ తెలంగాణ సహకారంతో నిలోఫర్‌లోని యువ సెమినార్ హాల్‌లో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాని నిర్వహించారు. కార్యక్రమంలో 31 మంది బాలురు, 16 మంది బాలికలు పాల్గొన్నారు. కౌమర దశలో ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన పోషకాహారాన్ని, యుక్త వయస్సులో వచ్చే మార్పులపై యువ నోడల్ అధికారి డాక్టర్ రమేష్ బి.దంపూరి వివరించారు. వైద్యులు నిర్మల, రాధకృష్ణ, సుదీర్, కౌన్సిలర్లు శ్రీనివాస్ తదిరతులు తెలిపారు.
- హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)

పోలీస్‌నంటూ బెదిరింపులు

● నెలరోజులు సాధారణ జైలు



జి.రామకృష్ణ

చాంద్రాయణగుట్ట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పోలీస్ యూనిఫాం వేసుకుని కుటుంబంపై దౌర్జన్యం చేసిన వ్యక్తికి న్యాయస్థానం నెలరోజులు సాధారణ జైలుశిక్ష విధించిందని ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ బోజ్యా నాయక్ తెలిపారు. పాతబస్తీ రాజన్నబావికి చెందిన జి.రామకృష్ణ(42)కు అదే ప్రాంతానికి చెందిన ఎస్.నాగేంద్ర కుమార్ నాయుడు మధ్య చిన్నపాటి విభేదాలున్నాయి. 2020 డిసెంబర్‌లో రామకృష్ణ పోలీస్ యూనిఫాం వేసుకుని నాగేంద్రకుమార్ ఇంటికి వెళ్లి నేను పోలీస్‌నంటూ బెదిరించాడని అప్పట్లో ఛత్రినాక పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా వాదనలు విన్న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రాధిక జైస్వాల్ నిందితుడికి నెలరోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

పహాడిషరీఫ్‌లో రెండు ఇళ్లల్లో చోరీ..

● బంగారు, వెండి ఆభరణాలు తస్కరించిన దొంగలు

హైదరాబాద్ సిటీ/ పహాడిషరీఫ్ జనవరి 12(ఆంధ్రజ్యోతి): రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. సర్దార్‌నగర్‌లో నివసిస్తున్న లక్ష్మమ్మ ఇంట్లోకి ఎవరూలేని సమయంలో గురువారం రాత్రి దొంగలు ప్రవేశించి అల్మారాలో ఉన్న 50 తులాల వెండి చోరీ చేశారు. అదే అదునుగా పక్క ఇంట్లో పడుకొని ఉన్న పావని అనే మహిళ మెడలో ఉన్న 2 తులాల బంగారు పుస్తెల తాడును చోరీ చేశారు. కొంత సేపటి తర్వాత మేల్కొన్న పావని బంగారం పుస్తెల తాడు కనిపించకపోవడంతో భర్త తీసి ఉంటాడని భావించింది. ఉదయం భర్తను అడగగా తీసుకోలేదని చెప్పడంతో దొంగలు పడ్డారని గుర్తించారు. దాంతో బాధితులు శుక్రవారం పహాడిషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు,

ఏటీఎం ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ సిటీ/పహాడిషరీఫ్ జనవరి 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కనే ఉన్న ఏటీఎం మిషన్‌ను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన యువకుడిని పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. తుక్కుగూడలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎంను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశాడు. గుర్తించిన బ్యాంక్ ఏటీఎం ఇన్‌చార్జి వంశీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా జల్‌పల్లి గేట్ వద్ద నివసించే అబ్దుల్ మోమిన్‌ఖాన్(27)ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

స్నేహితుల మధ్య ఘర్షణ.. కత్తితో దాడి

కార్వాన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు స్నేహితుల మధ్య వంద రూపాయల విషయంలో జరిగిన గొడవ కారణంగా స్నేహితుడిపై మరో స్నేహితుడు కత్తితో దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జిర్రా హరిదర్గా ప్రాంతానికి చెందిన మహ్మద్ షరీఫ్(22), అతని స్నేహితుడు సల్మాన్(22) ఇద్దరు మంచి స్నేహితులు. ఇరువురు స్థానికంగా లేబర్ పనులు నిర్వహిస్తుంటారు. ఇద్దరి మధ్యలో శుక్రవారం ఉదయం వంద రూపాయల విషయంలో గొడవజరిగింది. దీంతో సల్మాన్, షరీఫ్‌ను కత్తితో తలపై దాడి చేశాడు. షరీఫ్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉంది



జల్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో మహిళ్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పహాడిషరీఫ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతో మాట్లాడారు. సౌకర్యాలపై ఆరా తీశారు. మంత్రిగా ఉన్నప్పుడు దూరదృష్టితో పార్కులో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు, వాకింగ్ ట్రాక్ లాంటి వాటిని నేడు నిత్యం వందలాది మంది ఉపయోగించుకుంటున్నారని అక్కడకు వచ్చిన వారు తెలిపారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యే సబితారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాధి, నాయకులు యూసుఫ్ పటేల్ ,కౌన్సిలర్ శంషోద్దీన్ పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీ విశ్రాంత పీఆర్‌వో కన్నుమూత



రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారిగా పనిచేసిన ప్రొఫెసర్ గోగినేని వీరేంద్రనాథ్(70) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో గోపన్‌పల్లిలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయనకు భార్య లలిత, కుమారుడు జస్వంత్, కూతురు హర్షిణీ ఉన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1971 బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన గోగినేని వీరేంద్రనాథ్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఫార్మ్ రేడియో ఆఫీసర్‌గా మొదలుకొని వివిధ హోదాల్లో పనిచేశారు. గరికపాడు వ్యవసాయ పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్‌లోని విస్తరణ విద్యా సంస్థ, వ్యవసాయ సమాచార కేంద్రం, పరిపాలన కార్యాలయంలో ఆయన సేవలందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పూర్తి స్థాయి ప్రజా సంబంధాల అధికారి లేని సమయంలో ఆయన వర్సిటీ పేరు ప్రఖ్యాతులను రాష్ట్ర ప్రజలకు తెలియజేయడానికి, వ్యవసాయ పరిశోధనలను రైతాంగానికి చేరవేయడానికి ఎంతో కృషి చేశారు. విస్తరణ విభాగంలో ప్రొఫెసర్‌గా ఆయన పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఆయన అనంతపురంలోని ప్రైవేటు వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులను నిర్వహించారు.

శాస్త్రవేత్తలు, అధికారుల శ్రద్ధాంజలి

వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.వీరేంద్రనాథ్ మరణవార్త తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వన్నోజ్ సుధాకర్, సహాయ ప్రజా సంబంధాల అధికారి మార్క్స్ బాబు, ఫొటో గ్రాఫర్ సంజిత్, వీరేంద్రనాథ్ సోదరీ విశ్రాంత ప్రొఫెసర్ స్వరాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ రవీంద్రబాబు ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు డాక్టర్ జి.వీరేంద్రనాథ్ అంత్యక్రియలు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శుక్రవారం సాయంత్రం జరిగాయి.

వేసవి, రబీ డిమాండ్‌కు తగ్గట్టుగా చర్యలు

● దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్ సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాబోయే వేసవి, రబీ సీజన్‌లో పీక్ డిమాండ్ తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని దక్షిణతెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ టీఎస్ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీజీఎం, సూపరింటెండింగ్ ఇంజనీర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది దక్షిణ డిస్కం పరిధిలో 9,860 మెగావాట్లు, రాష్ట్రంలో 15,497 మెగావాట్ల డిమాండ్ నమోదైందని ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో డిమాండ్ నమోదయ్యే అవకాశముందన్నారు. గ్రేటర్‌లో గతేడాది మే నెలలో 3,756 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదై 79.33 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైందన్నారు. ఈ సంవత్సరం మే నెలలో 4 వేల మెగావాట్ల గరిష్ఠ డిమాండ్, 85 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదయ్యే అవకాశముందన్నారు. విద్యుత్ అంతరాయాలు నివారించాలని, అందుకు కారణాలు విశ్లేషించి చర్యలు తీసుకోవాలన్నారు. 11 కేవీ ఫీడర్లలో ఎనర్జీ ఆడిట్ నిర్వహించాలని, సరఫరా చేసిన విద్యుత్‌కు, బిల్లింగ్‌కు వ్యత్యాసం ఉంటే తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ నష్టాల తగ్గింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ నిలిపి వేసే సమయం గురించి మెసేజ్‌ల ద్వారా ఒకరోజు ముందుగానే వినియోగదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 20 నుంచి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశమున్నందున ఆ లోపు నిర్వహణ పనులు పూర్తిచేయాలన్నారు.



● యూఎస్ కాన్సులేట్ ఓవర్‌సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చీఫ్ ఎరిన్ షిషర్, చేతన్‌లు రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబును శుక్రవారం కమిషనరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. వీసాల జారీ ప్రక్రియ, పాస్‌పోర్ట్ సంబంధిత నేరాలు, పరిశోధన శిక్షణలో సహకారం తదితర విషయాలపై చర్చించారు.
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, తదితరులు

క్యాలెండర్ ఆవిష్కరణ

రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని పీవీ నర్సింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను శుక్రవారం వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ వి.రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జ్ఞానప్రకాశ్, డీన్ డాక్టర్ టి.రఘునందన్, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆర్.సుదర్శన్, సభ్యులు సి.మధుసూదన్, ఆర్.అంజనేయులు, టి.నర్సింహ, రాజ్‌కుమార్, మోహనకృష్ణ, పెంటయ్య, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

రవీంద్రభారతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇలైట్ బాలానగర్ ఆధ్వర్యంలో నగరంలోని పలు హాస్పిటల్స్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో పాటు నాంపల్లి ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు డా.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ప్రతినిధుల బృందం ఎర్రగడ్డ హాస్పిటల్, నీలోఫర్ హాస్పిటల్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇలైట్ బాలానగర్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. నిరుపేదల సహాయార్థం తమ సంస్థ పనిచేస్తోందన్నారు. హైదరబాద్ నగరంతో పాటు జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీ రేసు మల్లారెడ్డి, డీజీ1 రాజేంద్రప్రసాద్, ప్రకాష్‌రెడ్డి, పాండురంగం, వాసు, ఉమ, మల్లిఖార్జున్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌పై దృష్టి సారించాలి'

రవీంద్రభారతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ నాయక్‌ను తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్స్ బాధితుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షుడు శశికుమార్ గౌడ్ ప్రతినిధులు బృందం రవీందర్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రైవేటు హాస్పిటల్స్ చేస్తు న్న దోపిడీని వివరించామన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రజల పట్ల డాక్టర్‌లు వ్యవహరిస్తున్న తీరును తెలియజేశామన్నారు. కార్యక్రమంలో సంఘం నేతులు కానుగుల శేఖర్, దివాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



● పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా చార్మినార్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ షా ముజహిద్, హైదర్ జాఫ్రి, ముసా ఖాసీం, దిలవర్ హుస్సేన్, తదితరులు - చార్మినార్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)



● కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మైలార్‌దేవుపల్లి డివిజన్ ఉడంగడ్డ దళితబస్తీలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి
- రాజేంద్రనగర్, (ఆంధ్రజ్యోతి)

26 నుంచి మెగా రిపబ్లిక్‌డే చెస్ టోర్నమెంట్

చార్మినార్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా రిపబ్లిక్‌డే గోల్డ్ కప్ చెస్ టోర్నమెంట్‌ను ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ఏపీజే అబ్దుల్ కలాం వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి సయ్యద్ ఖాదీరుల్లా ఖాద్రీ ఓ ప్రకటనలో తెలిపారు. 2009 జనవరి 1వ తేదీ తర్వాత పుట్టినవారు అర్హులని తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈనెల 15లోగా 85002 12306 నంబరుకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు భోజనం, వసతి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

మనూలో ముగిసిన టీచర్ ట్రైనింగ్ శిక్షణ

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నూతన విద్యావిధానం అమలులో భాగంగా మాలవీయ మిషన్ ఆధ్వర్యంలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో నిర్వహించిన టీచర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఎంఎంటీటీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సనీమ్ ఫాతిమా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులకు నూతన విద్యావిధానానికి సంబంధించి మల్టీ డిసిప్లేనరీ ఎడ్యుకేషన్, ఇండియన్ నాలెడ్జ్ సిస్టం, అకడమిక్ లీడర్ షిప్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఫుడ్ ఫెస్టివల్‌లో మొదటి బహుమతి అందుకుంటున్న స్వప్న

చాంద్రాయణగుట్ట, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వెంకట్రావు స్మారక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం గౌలిపురాలోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ క్లబ్ (మిత్రక్లబ్)లో నిర్వహించారు. పూర్వ విద్యార్థి, బీజేపీ సీనియర్ నాయకురాలు తారకేశ్వరి నేత ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, సీనియర్ క్రీడాకారుడు బి.జానకిరామ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబేడ్కర్, పాఠశాల కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో టి.స్వప్న, బి.స్వాతి, దీపిక, కైట్ ఫెస్టివల్‌లో దీపిక, మాధవి, మౌనిక, వైష్ణవి గెలుపొందారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెడ్మాస్టర్ వాణి, పూర్వ విద్యార్థులు రాఘవేంద్ర, మహేశ్ పాల్గొన్నారు.



జీవో 55ను ఉపసంహరించుకోవాలి



అగ్రి బయోడైవర్సిటీ పార్కు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

రాజేంద్రనగర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వంద ఎకరాలను హైకోర్టుకు కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 55ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం తరగతులు బహిష్కరించి నిరసన చేపట్టారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి దగ్గరలోని సాతంరాయి వద్ద ఉన్న 121 ఎకరాల హెచ్ఎండీఏ భూములను హైకోర్టుకు కేటాయిస్తే ఎవరికీ ఇబ్బందులు ఉండవని అన్నారు. జీవ వైవిధ్యం కలిగిన అగ్రో బయోడైవర్సిటీ భూములు, లక్షలాది చెట్లు, పక్షులు, జంతువులు, మొక్కలకు సంబంధించిన జాతుల సమాహాలున్న వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల భూముల్లో హైకోర్టు భవనాలు నిర్మించవద్దన్నారు. ఐదు రోజులుగా నిరసనలు చేస్తున్న విద్యార్థులు శుక్రవారం తరగతులు బహిష్కరించి వర్సిటీ ఆవరణలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నుంచి అగ్రి బయోడైవర్సిటీ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి పార్కు ముందు బైఠాయించారు. చెట్లకు పూజలు చేశారు. బతుకమ్మ ఆడి నిరసన చేపట్టారు. ప్రభుత్వం జీఓ నెంబర్ 55ను వెనక్కు తీసుకునే వరకు నిరసన ఆగదన్నారు. విద్యార్థి సంఘం నాయకులు రాజ్‌కుమార్, మధుకర్, సత్యమూర్తి, శ్రీజ, భానుచందర్, హరిప్రియ, శివజ్యోతి పాల్గొన్నారు.



అగ్రి బయోడైవర్సిటీ పార్కులోని చెట్లకు పూజలు చేస్తున్న విద్యార్థులు

యువకుడి అవయవదానం

● తలనొప్పితో బ్రెయిన్‌డెడ్


శ్రీకాంత్ చారి (ఫైల్)

సనత్‌నగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తీవ్రమైన తలనొప్పితో ఓ యువకుడు బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. అతని అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు తమ గొప్ప మనసు చాటుకున్నారు. వరంగల్ జిల్లా గీసుకొండకు చెందిన కర్నాకంటి బ్రహ్మచారి, సరస్వతి దంపతుల కుమారుడు కర్నాకంటి శ్రీకాంత్ చారి (22) ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈనెల 9న శ్రీకాంత్‌చారి తీవ్రమైన తలనొప్పితో బాధపడటంతో కుటుంబ సభ్యులు అతడిని బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రిలో చేర్చారు. రెండు రోజులపాటు చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో వైద్యులు ఈనెల 11న బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ సంస్థ సభ్యులు శ్రీకాంత్ చారి తల్లిదండ్రులను సంప్రదించి, అవయవదానం కోసం ఒప్పించారు. దాంతో వైద్యులు శ్రీకాంత్ చారి నుంచి 2 కిడ్నీలు, లివర్, గుండె, ఊపిరితిత్తి, రెండు కార్నియాలు సేకరించారు.

'కామ్' సెగ్మెంట్ తయారీకి బీఈఎల్‌తో ఈసీఐఎల్ ఒప్పందం


ఆర్.సంతోష్ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఈసీఐఎల్, బీఈఎల్ అధికారులు


కుషాయిగూడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్స్ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన ఈసీఐఎల్ సంస్థ మరో భారీ ప్రాజెక్టు దక్కించుకుంది. భారత సైనిక అవసరాల కోసం రూ.980 కోట్ల అంచనా వ్యయంతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బీఈఎల్) రూపొందిస్తున్న ఇంటిగ్రేటెడ్ వార్ ఫేర్ సిస్టమ్ (ఐఈడబ్ల్యూఎస్) రూపకల్పనలో తనవంతు భాగస్వామ్యం అందిస్తూ 'కామ్' సెగ్మెంట్ తయారీకి అంగీకరించింది. ఈమేరకు శుక్రవారం డిఫెన్స్ రిటైర్డ్ ఈడీ ఆర్.సంతోష్ సమక్షంలో బీఈఎల్ జనరల్ మేనేజర్ డాక్టర్ సీహెచ్.విశ్వనాథానికి ఈసీఐఎల్ అధికారులు ఒప్పంద పత్రాన్ని అందజేశారు.

కార్మికుల కృషి, ప్రజల సహకారంతో అవార్డులు



అవార్డులు, సర్టిఫికెట్లతో మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ అధికారి

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అధికారులు, కార్మికుల కృషి, ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో జీహెచ్ఎంసీకి ఐదు కేటగిరీల్లో అవార్డులు దక్కాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. హైదరాబాద్‌ను మరింత పరిశుభ్రంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి చేతుల మీదుగా అందుకున్న అవార్డులను శుక్రవారం అధికారులు మేయర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటికిపైగా జనాభా ఉన్న నగరానికి క్లీన్ సిటీలో తొమ్మిదో స్థానం దక్కడం సాధారణ విషయం కాదన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు.


జాతీయ యువజన దినోత్సవంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తదితరులు

నిబద్ధతతో పనిచేయాలి

అల్వాల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఏ వృత్తిని స్వీకరించినా పూర్తి నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్రపతి నిలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ ధర్మసాగర్, రామకృష్ణ మఠ్ నుంచి బాలాజి సుకుమార్ హాజరయ్యారు. వివిధ రంగాల్లో ప్రతిభను చాటిన విద్యార్థులను 'యంగ్ అచీవర్స్' పేరుతో అతిథులు సన్మానించారు. ఈ సందర్భంగా 'కాల్ టు ది నేషన్' పేరుతో విద్యార్థులకు స్లోగన్ పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులను ప్రదానం చేశారు.

నేడు, రేపు ముగ్గులు, వంటల పోటీలు

సంక్రాంతి పండుగ సందర్భంగా శని, ఆదివారం రాష్ట్రపతి నిలయంలో ముగ్గులు, వంటల పోటీలు, సంప్రదాయ దుస్తుల పోటీలతో పాటు వేడుకలను నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి నిలయం అధికారి కె.రజని ప్రియ వెల్లడించారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రామకృష్ణమఠ్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ఈనెల 14 వరకు నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు.


సమ్మిట్‌లో ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు

విజ్ఞానాన్ని పంచుకునేందుకు తోడ్పాటు

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆసియన్ మెడ్‌టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2024 సహకారంతో ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో కీలకంగా వ్యవహరిస్తామని ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఏఐజీ ఆస్పత్రిలో శుక్రవారం ఆసియన్ మెడ్‌టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2024ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులందరినీ ఒకచోట చేర్చడం ద్వారా, విజ్ఞానాన్ని, అనుభవాలను పంచుకోవడానికి తాము తోడ్పాటును అందిస్తామని అన్నారు. మెడ్‌టెక్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే భాగస్వామ్యాలకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సమ్మిట్ ఆర్గనైజర్ డాక్టర్ రాకేష్ కలపాలా మాట్లాడుతూ నిష్ణాతుల అనుభవాలను పంచుకోవడానికి, సహకారాన్ని గుర్తించడానికి ఒక వేదికను రూపొందించడం తమ లక్ష్యమన్నారు. ఈ సమ్మిట్‌లో పెర్డ్యూ విశ్వ విద్యాలయం, జపాన్‌లోని టోహోకు యూనివర్సిటీ హాస్పిటల్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రపంచ విద్యాసంస్థల నుంచి, మెడ్‌ట్రానిక్, సిమెన్స్ వంటి బహుళజాతి వైద్య పరికరాల సంస్థల నుంచి ముప్పై కంటే ఎక్కువ టెక్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆండ్రూ బ్రైట్‌మాన్, ప్రొఫెసర్, డాక్టర్ అట్సుహిరో నకగావా, ప్రొఫెసర్ ఆరోన్ లొట్టెస్, హైదరాబాద్‌లోని మెడ్‌ట్రానిక్ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ సైట్ లీడర్ దివ్య ప్రకాష్ జోషి, వసంత గ్రూప్ హైదరాబాద్ వ్యవస్థాపకుడు ఎండీ దయానంద్ రెడ్డి అనుగు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు స్వామి వివేకానంద

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ సన్యాసిగా గుర్తింపు పొందిన మహనీయుడు స్వామి వివేకానంద అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్‌భవన్‌లో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న పేదరికం, విద్యావిధానంలో ఉన్న లోపాలు, అణగారిన వర్గాలను దూరంగా ఉంచడం వంటి రుగ్మతలను వివేకానంద గుర్తించారన్నారు. ఈ రుగ్మతలను రూపుమాపడానికి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్, పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కృషిచేశారని వివరించారు. కాషాయ వస్త్రం కట్టిన లౌకికవాది ఎన్టీఆర్ అని అన్నారు.

సంక్రాంతి సంబురాలు





సంక్రాంతి సంబురాలు నగరంలో ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సందర్భంగా పంజాబీల జానపద పండుగ లోహ్రీని, ఇక్కడి పంజాబీలు శుక్రవారం శిల్పకళ వేదికలో వైభవంగా జరుపుకున్నారు. పలు మాళ్లలో బొమ్మల కొలువులను ఏర్పాటు చేశారు. - ఫొటోలు : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్స్

అవిశ్వాస సెగలు

ఇప్పటికే రెండుచోట్ల అవిశ్వాస నోటీసులు

● తాజాగా బండ్లగూడ జాగీర్ మేయర్‌పై..
● అవిశ్వాస తీర్మానం పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించిన కార్పొరేటర్లు
● అవిశ్వాసం దిశగా తుర్కయంజాల్, షాద్‌నగర్ సభ్యుల అడుగులు


బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు అందజేస్తున్న సభ్యులు

రంగారెడ్డి అర్బన్, నార్సింగ్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మాన సెగలు ఆసక్తి రేపుతున్నాయి. గత సర్కార్ హయాంలో ఇబ్బందులుపడ్డ వారంతా ఏకమై అవిశ్వాసాలను తెరపైకి తెస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర సభ్యులంతా కలిసి బల నిరూపణ కోసం సవాల్ విసురుతున్నారు. ఇప్పటికే రెండు చోట్ల అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇవ్వగా.. తాజాగా బండ్లగూడ జాగీర్ మేయర్‌పై కూడా అవిశ్వాసం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్లు కలెక్టర్‌కు నోటీసును అందజేశారు. మరో రెండు చోట్ల నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇప్పటికే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పర్తి స్రవంతిపై, 15 మంది బీఆర్ఎస్, ఇద్దరు బీజేపీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రతిపై సంతకాలు చేసి ఈనెల 8న కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ కొత్త ఆర్థిక, వైస్ చైర్మన్ కోరె కమలమ్మలపై తోటి కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులతోపాటు బీజేపీ సభ్యుడు అవిశ్వాస తీర్మానం ప్రతిపై సంతకాలు చేసి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. తాజాగా.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సీటుకు కార్పొరేటర్లు ఎసరు పెట్టారు. మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సభ్యులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ శశాంకను కలిసిన 16మంది కార్పొరేటర్లు, మేయర్‌పై అవిశ్వాసం వ్యక్తం చేస్తూ సంతకాలు చేసిన పత్రాన్ని సమర్పించారు.

ఇదే బాటలో నార్సింగ్ మున్సిపాలిటీ నాయకులు కూడా అవిశ్వాసానికి సిద్ధం అవుతున్నారు. నార్సింగ్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రేఖాదేవి చైర్మన్‌గా ఉన్నారు. అక్కడ బొటాబొటి మెజార్టీతో చైర్మన్ అయ్యారు. ఇక్కడ కూడా విశేషం ఏమిటంటే పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్‌ను దింపేందుకు సమావేశం అయినట్లు సమాచారం. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ (కాంగ్రెస్), వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత (బీఆర్ఎస్) పై, షాద్‌నగర్ మున్సిపాలిటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కౌన్సిలర్లు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

బందోబస్తు నడుమ ఇల్లు ఖాళీ చేసిన నవీన్ కుమార్

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ పత్రాలు సృష్టించి విశ్రాంత ఐఏఎస్ బన్వర్‌లాల్ ఇంటిని ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ ఆ ఇంటిని శుక్రవారం రాత్రి పోలీస్ బందోస్తు నడుమ ఖాళీ చేసినట్లు తెలిసింది. ఇల్లు ఖాళీ చేసి, రెండు డీసీఎం వ్యాన్‌లలో సామగ్రిని తరలించిన పోలీసులు పంచనామా నిర్వహించి ఇంటికి తాళం వేసినట్లు సమాచారం. పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ నవీన్‌కుమార్ సోదరుడు సాంబశివరావు ఐదేళ్లు అద్దెకు ఉంటామని అగ్రిమెంట్ చేసుకొని ప్రశాసన్‌నగర్ రోడ్డు నంబర్-72లో ఉన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి బన్వర్‌లాల్ ఇంటిని తీసుకున్నాడు. ఆ తర్వాత నవీన్‌కుమార్ సైతం కుటుంబంతో అదే ఇంట్లోకి దిగారు. అయితే 2019లోనే అగ్రిమెంట్ గడువు ముగిసినా ఖాళీ చేయకుండా అదే ఇంట్లోనే ఉంటున్నారు. అప్పటి నుంచి సుమారు రూ. 42లక్షలు అద్దె చెల్లించకపోగా.. బన్వర్‌లాల్ భార్య మణిలాల్ సంతకాలు ఫోర్జరీ చేసి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అగ్రిమెంట్ గడువు 20 ఏళ్లకు పెంచి ఇల్లును పూర్తిగా ఆక్రమించుకోవాలని పథకం వేశారని, విశ్రాంత ఐఏఎస్ అధికారి బన్వర్‌లాల్, మణిలాల్ దంపతులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. దాంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన సీసీఎస్ పోలీసులు సాంబశివరావు దంపతులను అరెస్టు చేశారు. ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్‌కు 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. జనవరి-12న రాత్రి పోలీస్ బందోబస్తు నడుమ నవీన్‌కుమార్ ఇంటిని ఖాళీ చేశారు.

రైళ్లు, బస్సులు ఫుల్..

(5వ పేజీ తరువాయి)

ఎక్కేస్తుండడంతో రిజర్వేషన్ తీసుకున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రయాణికులతో బస్టాండ్లు కిటకిట

మహాత్మాగాంధీ, జూబ్లీ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. సాధారణ రోజుల్లో బస్సుల్లో 1.6 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తే రెండు రోజులుగా రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు జిల్లాలకు వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ, తెలంగాణ జిల్లాలకు రెగ్యులర్ సర్వీసులతో పాటు గురువారం రాత్రి 8 గంటల వరకు 975 ప్రత్యేక బస్సులు నడిపినట్లు రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్ తెలిపారు. రాత్రి 12 గంటల వరకు 1250 బస్సులు జిల్లాలకు వెళ్లే అవకాశముందన్నారు. శనివారం రద్దీ మరింత పెరిగితే బస్సుల సంఖ్య పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలకు వెళ్లే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆయా బస్సుల్లో ప్రయాణానికి పోటీ పడుతున్నారు.

శివారు ప్రాంతాల నుంచే..

శివారు ప్రాంతాల నుంచే పలు జిల్లాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో ప్రయాణికులు రోడ్లపై పడిగాపులు కాస్తున్నారు. పలు ప్రాంతాల్లో ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి ఆర్టీసీ ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సులు రద్దీగా మారడంతో ప్రైవేట్ బస్సుల్లో రెట్టింపు చార్జీలు చెల్లించి సొంతూళ్లకు వెళ్లేందుకు నగరవాసులు క్యూ కట్టారు. ఏపీ, తెలంగాణ జిల్లాలకు వెళ్లే బస్సులతో మియాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్‌జాం సమస్యలు నెలకొన్నాయి.

ఎస్ఆర్‌డీపీకి నిధుల గండం

(5వ పేజీ తరువాయి)


నిధులు విడుదల చేస్తే తప్ప పురోగతిలో ఉన్న ఎస్ఆర్‌డీపీ పనులు పూర్తవడం దాదాపు కష్టమే.

పురోగతిలో ఆ ప్రాజెక్టులు...

గ్రేటర్‌లో సిగ్నల్ చిక్కులకు చెక్ పెట్టేలా వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ)కు శ్రీకారం చుట్టారు. మొదటి దశలో రూ.7 వేల కోట్లతో 42 ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఇందులో 20 వంతెనలు, ఐదు అండర్‌పాస్‌లు, ఎనిమిది చోట్ల ఆర్‌ఓబీ/ ఆర్ యూబీలు కలిపి మొత్తం 32 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఐటీ రంగానికి కేంద్రబిందువుగా ఉన్న గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులు ఎక్కువగా చేపట్టారు. బయో డైవర్సిటీ జంక్షన్ వద్ద రెండు లెవల్స్‌లో ఫ్లై ఓవర్లు, మైండ్ స్పేస్ జంక్షన్ వద్ద వంతెన, అండర్‌పాస్, అంతర్జాతీయ విమానాశ్రయానికి సులువైన రాకపోకల కోసం గచ్చిబౌలి వంతెన మీదుగా శిల్ప లే అవుట్, కొండాపూర్, కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీ విగ్రహం చౌరస్తాల్లో వంతెనలు, అయ్యప్ప సొసైటీ వద్ద అండర్‌పాస్ వినియోగంలోకి వచ్చాయి. ఐటీ కారిడార్ అనంతరం ఎక్కువగా ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులు ఎల్బీనగర్‌లో చేపట్టారు. నాగోల్, కామినేని వద్ద కుడి, ఎడమ వైపు వంతెనలు, ఎల్బీనగర్ చౌరస్తా వద్ద రెండు, అండర్‌పాస్, బైరామల్‌గూడ చౌరస్తా వద్ద ఎడమ, కుడి వైపు ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వచ్చాయి. బైరామల్‌గూడ- సాగర్ రోడ్డులో నిర్మిస్తోన్న వంతెన మరో రెండు నెలల్లో సిద్ధమవుతుందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు. నల్గొండ ఎక్స్ రోడ్‌లో స్టీల్ వంతెన, అరాంఘర్, శిల్ప లే అవుట్ ఫ్లై ఓవర్లు పూర్తయ్యేందుకు మరింత సమయం పట్టే అవకాశముంది.

వేధిస్తున్నాడని హతమార్చారు..

● రౌడీషీటర్ హత్యకేసులో ఎనిమిది మంది అరెస్ట్


కేసు వివరాలను వెల్లడిస్తున్న మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి

పహాడిషరీఫ్ జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఫోన్లు, డబ్బు, వాహనాలను తీసుకుని ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్న ఓ రౌడీషీటర్‌ను కొందరు పథకం ప్రకారం హతమార్చారు. ఈ కేసును మహేశ్వరం ఎస్ఓటీ, బాలాపూర్ పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. శుక్రవారం తుక్కుగూడలోని మహేశ్వరం డీసీపీ కార్యాలయంలో డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఓటీ, బాలాపూర్, ఇన్‌స్పెక్టర్‌లతో కలసి వివరాలు వెల్లడించారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కొత్తపేటలోని అబుబాకర్‌కాలనీకి చెందిన ముబారక్ సిగార్‌పై పలు పోలీస్‌స్టేషన్‌లలో 23 చోరీ కేసులతోపాటు రౌడీషీట్ నమోదై ఉంది. పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన అతను స్థానికంగా ఉండే యువకులను బెదిరిస్తూ వారి సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలు, డబ్బులు బలవంతంగా తీసుకుని వేధింపులకు గురిచేసేవాడు. వాదియేసాలేహీన్‌కు చెందిన షేక్ అమీర్ అలియాస్, షా సాబ్, (26), వాదియే ముస్తఫాకు చెందిన మహమ్మద్ సయ్యద్ అలియాస్ నాసర్ (23), సయ్యద్ ఖాజా (20), మహమ్మద్ సమీర్ (22), షాహీనగర్‌కు చెందిన షేక్ హుస్సేన్ (22), ఎర్రకుంటకు చెందిన అబ్దుల్ ఫరీద్‌ఖాన్(20), రాజేంద్రనగర్ జలాల్‌బాబానగర్‌కు చెందిన సయ్యద్ ఇలియాస్ (23)లు స్నేహితులు. వీరి నుంచి ముబారక్ ఫోన్లు, బైకులు, డబ్బు గుంజుకున్నాడు. దీంతో బాధితులు ముబారక్ స్నేహితుడు ఖుబా కాలనీకి చెందిన షేక్ ఇస్మాయిల్ అలియాస్ ఆదిల్ వద్దకు వెళ్లి అతని వేధింపుల గురించి చెప్పి, తమ బైకు, ఫోన్లు, డబ్బులు ఇప్పించాలని కోరారు. ఆదిల్ మాట్లాడగా బైకులు తిరిగి ఇచ్చాడు కానీ.. ఫోన్లు, డబ్బులు ఇవ్వకుండా వేధింపులు పెంచాడు. దీంతో అందరూ కలిసి ముబారక్‌ను హత్య చేయాలని భావించారు. ముందుగా నిర్వహించిన రెక్కీ ప్రకారం ముబారక్‌తో మాట్లాడాలని ఆదిల్‌తో చెప్పి పిలిపించుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. అప్పటికే ఆయుధాలతో సిద్ధంగా ఉన్న బాధితులు విచక్షణారహితంగా ముబారక్‌పై దాడి చేసి, హత్య చేశారు. బాధితులకు సహకరించిన ఆదిల్ సహా ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి హత్యకు ఉపయోగించిన నాలుగు కత్తులు, నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు, కర్ర, రెండు బేస్‌బాల్ స్టిక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

మహిళపై దాడి

● పోలీస్ స్టేషన్‌కు వెళ్తే పట్టించుకోని పోలీసులు
● విషయం సోషల్ మీడియాలో వైరల్
● నిందితులపై పెట్టీ కేసు నమోదు

గాజులరామారం. జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. న్యాయం చేయాలని బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే పోలీసులు పట్టించుకోలేదు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. స్పందించిన పోలీసులు బాధితురాలిని పిలిచి ఫిర్యాదు తీసుకొని నిందితులపై కేసు పెట్టీ కేసు నమోదు చేశారు. ఈ ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. దేవేందర్ నగర్ ప్రభుత్వ సర్వే నెంబర్ 329లో ఓ కబ్జాదారుడు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టాడు. అక్కడు ఉంటున్న మహిళ, కబ్జాదారుడి అనుచరుల మధ్య వివాదం తలెత్తింది. వారు ఆమెపై దాడి చేశారు. బాధితురాలు సూరారం పోలీసులను ఆశ్రయించగా పట్టించుకోలేదు. ఆమె విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయింది. పోలీసులు బాధితురాలిని శుక్రవారం పిలిచి మాట్లాడారు. ఫిర్యాదు తీసుకొని దాడి చేసిన వారిపై పెట్టీ కేసు నమోదు చేశారు. దీనిపై సీఐ వెంకటేశ్వర్‌రావును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. బాధితురాలు స్టేషన్‌కి రాలేదని, బయట ఉండి మాట్లాడిందన్నారు.

లంచం తీసుకున్న మూడేళ్ల జైలు

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): 14ఏళ్ల క్రితం రూ. 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వాటర్ వర్క్స్ మేనేజర్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఏసీబీ కోర్టు తీర్పునిచ్చింది. అప్పట్లో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, సివరేజ్ బోర్డు సికింద్రాబాద్, సైనిక్‌పురి డివిజన్ నెం-14కి రాత్లావత్ లోకిలాల్ జనరల్ మేనేజర్‌గా వ్యవహరించారు. అదే సమయంలో ఓయూ క్యాంపస్, మాణికేశ్వరినగర్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ బొంత మైసయ్యకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరింగ్ నిమిత్తం అధికారి రూ. 50వేలు లంచం అడిగాడు. దాంతో కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించగా వల పన్నిన అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కోర్టులో హాజరు పరిచారు. విచారణ పూర్తయిన తర్వాత శుక్రవారం ఏసీబీ కోర్టు నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 15వేల జరిమానా విధించింది.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన.. మారు తండ్రిపై కేసు

పహాడీషరీఫ్ జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పదమూడేళ్ల కుమార్తెపై మారుతండ్రి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం జల్‌పల్లికి చెందిన ఓ జంటకు 13 సంవత్సరాల కుమార్తె ఉంది. దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో వారు విడిపోయారు. దీంతో కుమార్తె తల్లి వద్దనే ఉంటోంది. ఆమె ఆరేళ్ల క్రితం ఓ ఆటోడ్రైవర్‌ను రెండో వివాహం చేసుకుంది. అయితే, భార్య పనులకు వెళ్లిన క్రమంలో మారుతండ్రి (ఆటోడ్రైవర్) బాలిక పట్ల వారం రోజులుగా అసభ్యకరంగా ప్రవర్తించసాగాడు. విషయం తెలిసిన తల్లి బాలికను నిలదీయగా మారుతండ్రి చేసే బాగోతాన్ని బయట పెట్టింది. వెంటనే ఆమె అతనిపై పహాడిషరీఫ్ పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పద పదవే వయ్యారి గాలిపటమా..!

(5వ పేజీ తరువాయి)

కొవిడ్ కారణంగా 2021, 2022, 2023 ఈ ఫెస్టివల్ జరగలేదు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ ఏడాది ఘనంగా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కోసం అధికారులు వారం రోజులుగా అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం 10.30కు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పించారు.

ఈవెంట్లే ఈవెంట్లు..

(5వ పేజీ తరువాయి)

స్వాగతం చెబుతుంది. గంగిరెద్దుల ఆటలు సహా పల్లె వాతావరణం ఇక్కడ అణువణువునా కనిపిస్తాయి. కనిపిస్తుంది. ఇక్కడంత కాకపోయినా సంప్రదాయ పల్లె వాతావరణం ఉట్టిపడుతుండగా, సంక్రాంతి సంబురాలు చేస్తామంటూ అక్షయ కల్ప ఆర్గానిక్ సంస్థ తమ షాద్‌నగర్ ఫార్మ్‌లో పెద్దఎత్తున వేడుకలు చేస్తోంది. భోగి రోజు మాత్రమే ఇక్కడ వేడుకలు జరుగనున్నాయి.

కామిక్ కాన్..


కామిక్ ప్రేమికులు అమితంగా ఇష్టపడే షో కామిక్‌కాన్ మరో మారు నగరవాసులను పలకరించడానికి సిద్ధమైంది. జనవరి 27 - 28 తేదీల్లో హైటెక్స్‌లో జరగనున్న ఈ షో కోసం ఇప్పటికే వర్క్‌షాప్‌లు కూడా జరిగాయి.

వింటేజ్ కార్ షో

గణతంత్ర్య దినోత్సవ వేళ ప్రతి సంవత్సరం నగరంలో వింటేజ్‌కార్ల షోను ఓ ఆనవాయితీగా చేస్తున్నారు. నెక్లెస్ రోడ్ చుట్టూ దగ్గరలో జరిగే ఈ షోకు అభిమానులూ ఎక్కువే. ఇవిగాక నుమాయిష్, టెక్నాలజీ ప్రియుల కోసం గ్లోబల్ గేమ్ జామ్, బ్యూటీ ప్రేమికుల కోసం బ్యూటీ ఎక్స్‌పో, డిజైనర్ కలెక్షన్ ఇష్టపడే వారి కోసం లైఫ్‌స్టైల్ ఎక్స్‌పో... ఇలా సందడి నెలాఖరు వరకూ కొనసాగుతూనే ఉండనుంది.

బీజేపీ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమన్వయకర్తగా రాంచందర్‌రావు

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.



రకరకాల రుచులను ఆస్వాదించటంలో తెలుగువారికి ఎవరూ సాటిరారు. మన పూర్వ కవులు ఎందరో ఈ విషయాలను వర్ణించారు. శృంగార నైషధంలో శ్రీనాధుడు- దమయంతి పెళ్లికి వడ్డించిన అనేక వంటలను వాటి రుచులను- బువ్వబంతి పేరిట పేర్కొంటాడు. ఇలాంటి అచ్చ తెలుగు వంటకాలను ఈ సంక్రాంతికి మీరు కూడా ఆస్వాదించండి.

ఇడ్డరికలు

ఇప్పుడైతే ఇడ్డెన్లు (ఇడ్లీలు) అందరూ చేసుకుంటున్నారు. కానీ ఒకప్పుడు ఇడ్డరికలు పండగలలో చేసుకొనే వంటే! కంచిలో వరదరాజస్వామికి కిలోన్నర బరువున్న ఈ ఇడ్డరికను నైవేద్యంగా పెట్టేవారట.

తయారీ విధానం

- మినపప్పు, బియ్యాన్ని సుమారు 6 గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత మెత్తగా పిండిలా రుబ్బుకోవాలి. దీనిలో తగినంత ఉప్పు వేయాలి.
- ఈ పిండిలో పెరుగు, మిరియాలు, కొత్తిమీర, అల్లం ముద్దగా చేసి కలపాలి.
- ఈ మిశ్రమంలో ఇంగువ తాలింపు (ఆవాలు, కరివేపాకులు, ఇంగువలను నూనెలో దోరగా వేయించాలి) పెట్టాలి.
- దీనిని పనస ఆకులతో చేసిన దొప్పలలో కానీ.. ఇడ్లీ స్టాండులపై కానీ ఉడికించాలి.



దమయంతి పెళ్లి వంటలివే

చెట్టు గుత్తొంకాయ కూర

ఇది మహారాజుల విస్తరిలో వడ్డించే కూర. వంగమొక్క నుంచి వంకాయలను కోయకుండా.. అలానే వండే కూర. దీని తయారీ విధానాన్ని శ్రీనాధుడు సవివరంగా వర్ణించాడు. అయితే ఈ కూరకు కావాల్సినవి మంచి లేత వంకాయలతో ఉన్న వంగమొక్క. వీటిని జాగ్రత్తగా ఎంపిక చేసుకొని పొలం నుంచి ఉదయాన్నే తీసుకురావాలి. ఆ తర్వాత వాటిని బాగా శుభ్రం చేయాలి. ఇలా శుభ్రం చేసిన మొక్కలను మట్టితో నింపిన కుండల్లో గుచ్చాలి.

తయారీ విధానం

- శనగపప్పు, ఎండుమిరపకాయలు, ధనియాలు, కొన్ని కొబ్బరిముక్కలను నెయ్యిలో దోరగా వేయించాలి. దీనిని పొడి చేసి సిద్ధంగా ఉంచుకోవాలి. ఈ పొడిలో ఉప్పు కలుపుకోవాలి.
- వంగమొక్కకు ఉన్న ఒకో వంకాయను నాలుగు ముక్కలుగా చీల్చాలి. అలా చీల్చిన వంకాయలో ముందుగా తయారు చేసుకున్న పొడిని కూరాలి. తర్వాత వంకాయను దారంతో గట్టిగా కట్టాలి. దీని వల్ల పొడి కిందకు రాలదు.
- ఒక లోతైన గిన్నెలో నెయ్యిని బాగా వేడి చేయాలి. బాగా కాగిన నేతిలో వంకాయ ముంచాలి. ఒకటి రెండు నిమిషాలయ్యే సరికి వంకాయ బాగా మగ్గుతుంది.
- ఇలా ఒకో వంకాయను నేతిలో వేయించి- భోజనం చేసే బల్ల మీద వంగమొక్కతో సహా ఉంచాలి. అతిథులు ఈ వంగమొక్క నుంచే వంకాయ కోసుకు తింటారు.

తేమన తక్రం

శ్రీనాథుడి శృంగార నైషధంలో పేర్కొన్న పానీయాలలో ముఖ్యమైనది తేమనం. ఏలకులు, జాపత్రి, లవంగాలు వంటి సుగంధద్రవ్యాలను నూరి.. ఈ ముద్దను నీటితో కలిపితే దానిని 'తేమనం' అంటారు. దీనిని తాగిన వెంటనే దమయంతి పెళ్లికి వచ్చిన అతిథులకు - 'మతులు పోయి.. మాంసాలు శాకాలుగా.. శాకాలు మాంసాలుగా కనిపించాయి' అని శ్రీనాధుడు వర్ణిస్తాడు. ఈ తేమనం నుంచి తయారుచేసేదే తేమన తక్రం. 'తక్రం' అంటే మజ్జిగ.

తయారీ విధానం

- ఏలకులు, జాపత్రి, లవంగాలు, కుంకమపువ్వు, కొద్దిగా చెక్కర వేసి బాగా నూరాలి.
- ఇలా నూరిన పొడిని నీటిలో కలపాలి. దీనిని తేమనం అంటారు.
- ఒక గిన్నెలో గట్టి పెరుగును తీసుకోవాలి. దీనిని బాగా చిలకాలి. దీనిలో తేమనాన్ని కలపాలి. ఒక చిటికడు ఉప్పు కూడా వేయాలి.
- వాము, మెంతులు వేసిన తాళింపును ఈ మిశ్రమంలో కలపాలి. దీనినే తేమన తక్రం అంటారు.

జమిలి మండిగలు

"గుజ్జుగాc గాcచిన గోక్షీర పూరంబు జమిలి మండెగలపై జల్లిచల్లి.." అంటూ శ్రీనాధుడు జమిలి మండెగల్ని ప్రస్తావిస్తాడు. ఈ జమిలి మండిగలపై కోవాతో కానీ క్రీముతో కానీ డిజైన్ మాదిరిగా వేస్తారు. శ్రీనాధుడు తన 'శృంగార నైషధం'లో- జమిలి మండిగలపై వేసే డిజైన్ పట్టుచీర జరీ అంచులా ఉందని ముచ్చటపడిపోతాడు. జమిలి మండిగ అంటే బన్నులాంటి పదార్థం. దీనిని బియ్యపు రవ్వతో తయారుచేస్తారు. దీనిలో కోవా లేదా కొబ్బరి లౌజులను ఉంచుతారు. ఈ 'జమిలి మండిగలనే కాలక్రమంలో 'జిల్లేడు కాయలు' అని అంటున్నాం.

తయారీ విధానం

- బియ్యపు రవ్వను నీళ్లు వేసి మెత్తగా కలపాలి. దీనిని ఆవిరిపై ఉడకపెట్టాలి.
- చల్లారిన తర్వాత చిన్న చిన్న ముద్దలుగా చేసుకోవాలి.
- వీటిని చేతిలో కొద్దిగా నేయి వేసుకొని- రొట్టెల మాదిరిగా గుండ్రంగా ఒత్తాలి.
- ఈ రొట్టెల మధ్యలో కొబ్బరి లౌజు లేదా కోవా పెట్టాలి.
- రొట్టెలపైన క్రీముతో అందమైన డిజైన్లు వేసుకోవచ్చు.

చలి కాలంలో సంరక్షణ..

చిన్నపిల్లలు చలికాలంలో ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటారు. కంఫర్టుగా ఉండే స్వెటర్స్‌ను తొడగాలి. కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజులు వేయాలి. అలాంటప్పుడే చలినుంచి పిల్లలకు ఉపశమనం ఉంటుంది. శిశువు ఏడ్చినా, చర్మం ఎరుపెక్కినా అసౌకర్యంగా ఉంటుందని గ్రహించాలి. దానికి తగినట్లు జాగ్రత్త పడాలి.

- తేలికైన బ్లాంకెట్‌ను కప్పి నిద్రపుచ్చాలి. ఆ బ్లాంకెట్ శిశువు బరువులో పదిశాతం బరువుండాలి.
- కొబ్బరినూనె లేదా ఆవనూనెతో పిల్లలకు మసాజ్ చేయాలి. కాళ్లు, చేతులు, శరీరం మీద మర్దనం చేస్తే రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. దీంతో పాటు వాటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల చర్మ మీద దద్దుర్లు, ఎరుపెక్కడం లాంటి సమస్యలను నివారించొచ్చు. సాధ్యమైనంత వరకూ స్నానానికి ముందే మసాజ్ చేయాలి.
- పాలు తాగిన వెంటనే పొరబాటున కూడా మర్దన చేయకూడదు. దీనివల్ల వాంతులు అవుతాయని తెలుసుకోవాలి.
- సాధ్యమైనంత వరకు సూర్యరశ్మిలో ఉదయం పూట పిల్లలను ఉంచటం మంచిది. దీనివల్ల ఎముకలు ధృఢంగా అవుతాయి. దీంతోపాటు వెచ్చగా ఫీలవుతారు.
- రోజుకు రెండు సార్లు గోరు వెచ్చనీ నీటితో స్నానం చేయించాలి. ముఖ్యంగా ఉదయం పూట చలిగా ఉంటే వెచ్చని నీటిలో మెత్తటి బట్ట ముంచి మర్దనం చేసినట్లు చేయాలి.
- శీతాకాలంలో ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ.. ఎందుకంటే ఇమ్యూనిటీ తక్కువగా ఉంటుంది. అందుకే తల్లి పోషకాలుండే ఆహారం తినాలి. పండ్లు, కాయకూరలు తాజావే తినాలి. దీనివల్ల బిడ్డకు మంచి ఆహారం అందుతుంది. తద్వారా మంచి ఆరోగ్యం కలుగుతుంది.



సుగంధాల మజ్జిగ

అజాజీ ధాన్యాకైర్మరీచరజనీ మేధికణైః సమంపిష్టం తక్రె క్వధితమమలైః సారక ఫలైః!
యుతం సింధుత్యేన జ్వలితనావాబాహ్లీకసురభిః ప్రలేహః సందేహం జనయతి సుధాయామతిరసః!

అద్భుతమైన దృశ్యాన్ని చూసినప్పుడు 'అరోరా బొరియాలిస్' కనిపించిందంటాం. 'దీర్ఘ ఉషస్సు' అని ఋగ్వేదంలో వర్ణించినట్టు ఆరు నెలలు పగలు, ఆరు నెలలు చీకటి ఉండే ఉత్తర ధృవంలో చీకటికీ.. వెలుగుకీ మధ్య కొన్ని రోజులపాటు ఉండే ఉషస్సు అది. అలాగే ఆంగ్లేయులు కమ్మని రుచికరమైన వంటకాన్ని తిన్నప్పుడు 'ఆంబ్రోజియా' తిన్నట్టుంది అంటారు. గ్రీకు దేవతలకు వండి నైవేద్యం పెట్టే వంటకం 'ఆంబ్రోజియా'. చాలా రుచికరమైనదని ప్రసిద్ధి. ఇదే రీతిలో మజ్జిగను సుగంధభరితంగా తయారు చేసి, అన్నంలో కలుపుకుని తింటే... అది అమృతం కలిసిన అతి రసమా అని భ్రమ పడేలా ఉంటుందంటాడు ఈ శ్లోకంలో క్షేమశర్మ తన 'క్షేమ కుతూహలం' గ్రంథంలో. అన్నంలో మజ్జిగ పోసుకుని తినే దానికి ఇంత వర్ణన, వివరణ అవసరమా అనే సందేహం కలగవచ్చు. నిజంగా ఆహారాన్ని పరిమళభరితం చేసుకోవటం గురించి మనకు అవగాహన తక్కువ. అల్లం... వెల్లుల్లి కలిపి వండుకోవటం తప్ప మనకు మరో పరిమళం తెలియదు. వెల్లుల్లి వాడకం మితిమీరితే తిన్నవారి శరీరంలోంచి గవులు కంపు వెలువడుతుంటుంది. తమ శరీరంలోంచి ఇతరులు భరించలేని వాసన వస్తున్న సంగతి వాళ్లకి తెలియదు. మద్యం సేవించేవారి నుంచి, పొగ తాగి వచ్చిన వారి నుంచీ వాసన వచ్చినట్టే... వెల్లుల్లి తిన్నవాళ్ల శరీరంలోంచి వెలువడే వాసన ఇబ్బందికరంగా ఉంటుంది.

పై శ్లోకంలో క్షేమశర్మ సూచించినట్టు పరిమళభరితంగా చల్లని, కమ్మని పానీయం ఇలా తయారు చేసుకోవాలి...

జీలకర్ర, ధనియాలు, మిరియాలు... ఈ మూడింటినీ బాండీలో విడివిడిగా పైపైన వేగించాలి. వాటిని మిక్సీ పట్టి, పొడిని సిద్ధంగా ఉంచుకోవాలి. పులవని గట్టి పెరుగులో మూడు రెట్లు నీళ్లు కలిపి, బాగా చిలికి, ఈ పొడిని అందులో కలపాలి. సన్న సెగన ఈ మజ్జిగని బాగా కాయాలి. పొయ్యి మీంచి దింపబోయే ముందు, అందులో కొద్దిగా పసుపు, తగినంత ఉప్పు కూడా కలపాలి. ఒక బాండీలో కొద్దిగా నెయ్యి వేసి, ఇంగువ పొడిని, తాలింపు గింజల్ని, కాసిని మెంతుల్ని వేగించి ఈ మజ్జిగకు తాలింపు పెట్టాలి. మజ్జిగని ఇలా సుగంధ ద్రవ్యాలతో పరిమళ భరితం చేసుకుని తాగితే కమ్మగా ఉంటుంది. అన్నంలో కూడా కలుపుకోవచ్చు. మెంతులు వేసినప్పుడు దీన్ని మెంతి చారు అని, కొద్దిగా వాము కలపితే వాము మజ్జిగ అని కూడా పిలుస్తారు.





వేసవారంతో ఇలా...

ఒక చెంచాడు ఇంగువ, 2 చెంచాల అల్లం ముద్ద, 4 చెంచాల మిరియాల పొడి, 8 చెంచాల జీలకర్ర పొడి, 16 చెంచాల పసుపు, 32 చెంచాల ధనియాల పొడికి తగినంత సైంధవ లవణం కలపండి. సుగంధ మజ్జిగలో ఈ పొడిని కలిపి, కాస్తే మరింత గుణవత్తరంగానూ, పరిమళ భరితగానూ ఉంటుంది. ఇందులో విషదోషాల్ని హరించి, పేగుల్ని బాగు చేసి, ఎముకల్ని పెంపు చేసే క్యాల్షియం లాంటివి ఉన్నాయి. అన్నం తిన్న తరువాత ఒక గ్లాసు ఈ సుగంధాల మజ్జిగ తాగితే భుక్తాయాసం ఉండదు. రాత్రి పడుకునే ముందు మూడు గ్లాసులు ఈ సుగంధాల మజ్జిగ తీసుకుని, అందులో మామూలు మజ్జిగ ఒక గ్లాసు కలిపి, మూతపెట్టి ఉంచాలి. ఉదయం నిద్ర లేస్తూనే ఈ మజ్జిగ తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉపయోగ పడే బాక్టీరియా పుష్కలంగా అందుతుంది.

శీతాకాలం, వానాకాలాలలో కఫాన్ని తగ్గిస్తుంది. వేసవి కాలంలో ఈ మజ్జిగని ఒకటి రెండు గ్లాసులు తాగితే వడదెబ్బ తగలదు. వేసవారం పొడి, కొద్దిగా చెక్కెర, నిమ్మరసం కలిపి తాగితే వడదెబ్బ తగ్గుతుంది. రాత్రి పడుకునే మందు ఒక గ్లాసు మజ్జిగలో మూడు గ్లాసుల నీళ్లు కలిపి, ఒక చెంచా వేసవారం వేసి, మూత పెట్టి, ఫ్రిజ్జులో కాకుండా బయటే ఉంచి, ఉదయం నిద్ర లేస్తూనే తాగితే సమస్త అనారోగ్యాలకూ ఔషధంలా పని చేస్తుంది.

'ప్రలేహః పాచనో హృద్యో రుచ్యో వహ్నిప్రదో లఘు! కఫానిలవిబంధఘ్నః కించిత్పిత్తప్రకోపకః' అని ఈ సుగంధభరితమైన మజ్జిగ ప్రయోజనాలను క్షేమశర్మ వివరించాడు.

ప్రలేహః: కమ్మగా వండిన వంటకం (బ్రాత్) అని
పాచనో: ఇలా కాచిన మజ్జిగని రోజూ తాగితే ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది.
హృద్యో: మనసుకి ఇంపుగా ఉంటుంది. అన్నం తినాలనే కోరిక కలిగిస్తుంది.
రుచ్యో: నోటికి రుచిని కలిగిస్తుంది. అరుచి, అన్నం సహించకపోవటం తగ్గుతాయి.
వహ్నిప్రదో: జాఠరాగిని పెంపు చేస్తుంది. తద్వారా జీర్ణకోశ వ్యవస్థలోని స్రావాలు ఏవి ఎంత విడుదల అవ్వాలో అంతే విడుదల అయ్యేలా ఈ మజ్జిగ సహకరిస్తుంది.
లఘుః: లఘువుగా ఉంటాయి. శరీరానికి తేలికదనాన్నిస్తాయి. తేలికగా అరుగుతాయి.
కఫానిలవిబంధఘ్నః: కఫాన్ని, వాతాన్ని మలబద్ధకాన్ని పోగొడతాయి. వాత, కఫాల్ని తగ్గించే ద్రవ్యాలన్నీ ఊపిరితిత్తుల్లో సమస్యలపైన, దగ్గు, జలుబు, తుమ్ముల్లాంటి ఎలర్జీ వ్యాధులమీద కూడా పని చేస్తాయి. అంతేకాదు... ముగరు, స్థూలకాయం ఉన్నవారికి కూడా ఇవి మేలు చేస్తాయి. ఆ వ్యాధులు త్వరగా తగ్గేందుకు సహకరిస్తాయి. గుండె జబ్బులు, బీపీ ఉన్నవారికీ ఉపయోగకరంగా ఉంటాయి.
కించిత్పిత్తప్రకోపకః: కఫాన్ని, వాతాన్ని తగ్గించే ఏ ద్రవ్యం అయినా అంతో ఇంతో పిత్త దోషాన్ని... అంటే శరీరంలో వేడిని పెంచేదిగా ఉండటం సహజం. వేడి శరీరతత్త్వం ఉన్న వారు ఈ సుగంధాల మజ్జిగని పలుచగా, తేలికగా తీసుకోవటం మంచిది.

• గంగరాజు అరుణాదేవి

నోటి దుర్వాసన పోవాలంటే..

ఎదుటి వ్యక్తితో మాట్లాడుతుంటే నోటిలోంచి దుర్వాసన వస్తే.. చాలా ఇబ్బందిగానే ఉంటుంది. ఈ దుర్వాసన పోగొట్టాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!

- తిన్న ఆహారం దంతాల మధ్య ఇరుక్కుపోవటం, చిగుళ్ల సమస్యలు, ధూమపానం, ఆల్కహాల్, తినే తిండి వల్ల కూడా నోటిలో దుర్వాసన వస్తుంది. ఇలాంటప్పుడు జాగ్రత్తగా బ్రష్ చేయటం, తిన్న తర్వాత పుక్కిలించటం చేయాలి. దీనివల్ల నోటిలో శుభ్రంగా ఉంటుంది.
- నోటిలో చెడు బ్యాక్టీరియా, ఆహారం అరగకపోవటం, జీర్ణసమస్య వల్ల కూడా వాసన వచ్చే అవకాశం ఉంది. దీనికి తగినట్లు ఆహారం తినటంలో జాగ్రత్త వహించాలి. సరైన సమయానికి ఆహారం తినటం అలవాటు చేసుకోవాలి. నోటి దుర్వాసన వస్తోంటే తులసి, పుదీనా.. లాంటి ఆకులు తింటే ఫలితం ఉంటుంది.



- భోజనం తర్వాత పెరుగన్నం తినటం వల్ల నోటిలోని చెడు బ్యాక్టీరియా పోతుంది. దుర్వాసన వస్తోంటే.. నిమ్మరసం తాగినా చక్కని ఫలితం ఉంటుంది.
- యాంటీ ఆక్సిడెంట్స్ ఉండే తృణధాన్యాలు.., నారింజ, యాపిల్, పైనాపిల్ లాంటి పండ్లు తినటం వల్ల నోరు తాజాగా ఉంటుంది. నిద్రపోయేముందు లవంగాలను నమిలితే ఉదయాన దుర్వాసన ఉండదు. భోజనం తర్వాత సోంపు తినాలి.
- కాఫీ, టీ.. లాంటివి ఎక్కువగా తాగటం వల్ల కూడా నోటి దుర్వాసన వచ్చే అవకాశం ఉంది. అందుకే ఏ ఫుడ్ తీసుకున్నప్పుడు దుర్వాసన వస్తుందో గమనించి ఆ ఆహారాన్ని తగ్గించాలి. అప్పుడే సమస్య ఉండదు.

సెలబ్ ఫిట్



ఐదేళ్ల కిందట కెరీర్ ప్రారంభమైనా... చేసింది రెండే చిత్రాలు. కానీ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టార్ హీరోయిన్‌లకు మించిన ఫాలోయింగ్. ఎందుకంత క్రేజ్ అంటే... నెట్టింట ఆమె చేసే చూపించే వర్కవుట్‌లే. ఒకప్పుడు తన శరీరాకృతిని తనే ద్వేషించిన ఆమె... ఇప్పుడు లక్షలమందికి ఫిట్‌నెస్ ఐకాన్ ఎలా అయింది? 24 ఏళ్ల నవతరం నాయికి... సాక్షి మాలిక్ కథ ఇది...

ఫిట్‌నెస్ గురు

'సోను కే టీటూ కీ స్వీటీ'తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సాక్షి మాలిక్.. తొలి చిత్రంతోనే యువతరానికి దగ్గరైంది. అందులోని 'బామ్ డిగ్గీ డిగ్గీ' పాట అప్పట్లో బాగా ఊపేసింది. దాని తరువాత ఆమె చేసిన సినిమా.. గత ఏడాది విడుదలైన 'డ్రై డే'. ఈ మధ్యలో ఓ రెండు మ్యూజిక్ ఆల్బమ్స్‌లో కూడా నటించింది. ఇవి ఆమెకు గుర్తింపు అయితే తీసుకురాగలిగాయి కానీ... స్టార్‌ను చేయలేకపోయాయి. ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో పుట్టి పెరిగిన సాక్షికి గ్లామర్ ప్రపంచంలో వెలగాలనేది మొదటి నుంచీ ఉన్న కోరిక. దాన్ని నెరవేర్చుకొనే లక్ష్యంతోనే ఆమె అడుగులు వేసింది. నోయిడా 'జేపీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ'లో బీటెక్ చదువుతూనే... ఫ్యాషన్ షోలకు వెళ్లడం మొదలుపెట్టింది. కెరీర్‌ను నిర్మించుకొనే క్రమంలో ఇంజనీరింగ్ అవ్వగానే ముంబయి వెళ్లిన సాక్షి... అక్కడ మోడల్‌గా స్థిరపడింది. 'నైకా' తదితర బడా బ్రాండ్ల టీవీ యాడ్స్‌లో నటించింది. ఆ సమయంలోనే బాలీవుడ్ నిర్మాతల దృష్టిలో పడింది. అలా 2018లో 'సోను కే టీటూ కీ స్వీటీ'లో అవకాశం వచ్చింది. కొన్నాళ్లకు అర్మాన్ మాలిక్ మ్యూజిక్ సింగిల్ 'వేహమ్'లో మురిపించింది.

ఓ తెలుగు చిత్రంలో తన ఫొటోను సెక్స్ వర్కర్‌గా వినియోగించడాన్ని ఆక్షేపిస్తూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఆమె అనుమతి లేకుండా ఫొటో వాడుకోవడాన్ని తప్పు పట్టిన కోర్టు... ఓటీటీ నుంచి ఆ చిత్రాన్ని తొలగించాల్సిందిగా ఆదేశించింది. ఏదిఏమైనా ఆశించిన స్థాయిలో కెరీర్ సాగడంలేదని సాక్షి ఏ రోజూ బాధపడలేదు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపైనే దృష్టి పెట్టింది. తనకంటూ ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకుంది. ఆ మార్గమే... ఇన్‌స్టాలో ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయన్సర్‌గా సరికొత్త అవతారం. ఒకప్పుడు తన శరీరాన్ని తనే ద్వేషించిన ఈ భామ... ఇప్పుడు అంత ఫిట్‌నెస్ ఎలా సంతరించుకుంది? దాని వెనుక కఠోర శ్రమ ఉంది.



'నటిగా నా ప్రయాణం మొదలైన తరువాత రెండో చిత్రం చేయడానికి ఐదేళ్లు పట్టింది. ఇందుకు ప్రధాన కారణ.. వినోద పరిశ్రమలో కొనసాగాలా... వద్దా... అనే విషయంలో నాకు అప్పటికి స్పష్టత లేకపోవడం. మా నాన్న ఐఐటీలో చదివిన వ్యక్తిగా. కనుక ఆయన కూతురుగా నాపై కూడా ఉన్నత చదువులు చదవాలనే ఒత్తిడి ఉండేది. ఇంట్లోవాళ్లు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని, అంచనాలను తలకిందులు చేయకూడదన్న ఉద్దేశం నాది. అందుకే 'బామ్ డిగ్గీ డిగ్గీ' పాటతో మంచి పేరు వచ్చినా... బ్రేక్ తీసుకొని కెరీర్ గురించి ఆలోచించాను. అయితే కోవిడ్ లాక్‌డౌన్‌లో దొరికిన ఖాళీ సమయం నాకు ఏంకావాలో నిర్ణయించుకోవడానికి ఉపయోగపడింది. అప్పుడే నిర్ణయించుకున్నాను... నటనే నా ధ్యేయం అని. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల వర్క్‌షాప్‌లకు వెళ్లి నటనలో మెళకువలు నేర్చుకున్నా' అని సాక్షి చెప్పింది. యోగా, నాట్యం తన జీవితాన్ని మలుపు తిప్పాయని, వాటివల్ల శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండగలుగుతున్నాని అంటోంది.

'యోగా, డ్యాన్స్ నా జీవితంలో భాగమయ్యాయి. అవి నన్ను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా... మానసిక ప్రశాంతతనిస్తాయి. యోగా వల్ల ఒత్తిడి దూరమవుతుంది. నన్ను నేను సృజనాత్మకంగా ఆవిష్కరించుకోవడానికి నాట్యం దోహదపడుతుంది. ఈ రెండింటివల్ల నాకు ఎదురైన ఎన్నో సవాళ్లను అధిగమించగలిగాను. మరెంతో మందికి నేడు స్ఫూర్తిగా నిలవగలిగాను. నటి కావాలన్న ఒక కల... దాని కోసం ఒంటరిగా ముంబయి లాంటి మహానగరానికి వచ్చి నిలదొక్కుకోవడం అంత సులువు కాదు. ముఖ్యంగా... నేను అల్లారుముద్దుగా పెరిగిన అమ్మాయిని. అంతకముందు ఎప్పుడూ ఒక్కదాన్నే ఎక్కడికీ వెళ్లింది లేదు. నాకు స్వీట్స్ చాలా ఇష్టం. తెగ తినేదాన్ని. బరువు కూడా బాగా పెరిగిపోయాను. ఒక దశలో నా ఆకారాన్ని నేనే ద్వేషించేదాన్ని. అలాంటి నేను ఇవాళ ధైర్యంగా నిలబడగలిగానంటే అందుకు కారణం... యోగా, నాట్యం ఇచ్చిన ఆత్మవిశ్వాసం. క్రమం తప్పని వ్యాయామం, ఏకాగ్రత కోసం ధ్యానం అలవాటు చేసుకున్నాను. ఆహార నియమాలు పాటించడం మొదలుపెట్టాను. వీటన్నిటి కారణంగా బాహ్య సౌందర్యమే కాదు... అంతఃసౌందర్యాన్ని కూడా సంతరించుకోగలిగాను' అని ఓ సందర్భంలో తన గతాన్ని గుర్తు చేసుకుంది సాక్షి.

వర్కవుట్ ఇలా...

'నా రోజువారీ వ్యాయామాల్లో కార్డియో, స్ట్రెంత్ ట్రైనింగ్, యోగా కలిపి ఉంటాయి. జిమ్‌లో ఎక్కువగా స్క్వాట్స్, లంగెస్, పుషప్స్, ప్లాంక్స్, బర్పీస్ చేస్తాను. సమయం కుదిరినప్పుడు ట్రెక్కింగ్‌కు వెళతాను. కొండలు ఎక్కి దిగడంవల్ల కండరాలు మరింత దృఢంగా మారతాయి. అలసట లేకుండా ఎన్ని గంటలైనా పని చేయగల శక్తి శరీరానికి సమకూరుతుంది' అంటున్న సాక్షి.. నిత్యం తన ఫాలోవర్స్‌లో ఫిట్‌నెస్ పట్ల స్ఫూర్తి రగిలించేందుకు ప్రయత్నిస్తుంది. అందుకు తనను తాను ఒక ఉదాహరణగా చూపిస్తుంది. ప్రస్తుతం ఇన్‌స్టాలో ఆమెకు డెబ్భై లక్షలమందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు.

- ట్రెడ్‌మిల్, జాగింగ్ లేదంటే డ్యాన్స్‌తో ఉదయం వ్యాయామం సెషన్ ప్రారంభమవుతుంది.
- జిమ్‌కు వెళ్లినా వెళ్లకపోయినా... రోజూ ఐదు నిమిషాలు శీర్షాసనం తప్పనిసరి.
- తరువాత స్క్వాట్స్, లంగెస్, వెయిట్ లిఫ్టింగ్ తదితర వ్యాయామాలతో పాటు బాక్సింగ్. 'వీటి కోసం జిమ్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే సులువగా చేసుకోవచ్చు' అంటుంది సాక్షి.
- వారంలో కనీసం ఐదు రోజులు యోగా. భుజంగాసన, నౌకాసన వంటి క్లిష్టమైన ఆసనాలు ఉంటాయి.
- మానసిక ప్రశాంతత కోసం కాసేపు ధ్యానం. కుదిరినప్పుడు స్విమ్మింగ్.

ఇదీ మెనూ...

'ఆరోగ్యకర శరీరానికి బలవర్ధకమైన ఆహారం కీలకం' అంటున్న సాక్షి... కేవలం వ్యాయామాల విషయంలోనే కాదు... ఆహార నియమాలు పాటించడంలోనూ ఎంతో కచ్చితంగా ఉంటుంది. సాధ్యమైనంతవరకు ఇంటి నుంచి వచ్చిన భోజనం, అదీ పోషకాహారమే తీసుకొంటుంది. సమయం దొరికితే తన వంట తనే చేసుకొంటుంది. ఆమెకు బాగా ఇష్టమైన డిష్... పాలక్ పనీర్. కఠోర వ్యాయామాలు, ఎడతెరిపి లేని పనిగంటలతో శరీరం డీహైడ్రేట్ కాకుండా, అలాగే చర్మం నిగారింపు కోసం అధికమొత్తంలో నీళ్లు, జ్యూస్‌లు తాగుతుంది. వీటితోపాటు ఎనిమిది గంటలకు తగ్గకుండా నిద్రకు కేటాయిస్తుంది.

- ఉదయం లేవగానే రెండు మూడు గ్లాసుల గోరువెచ్చటి నీళ్లు
- బ్రేక్‌ఫాస్ట్‌కు ఉడకబెట్టిన గుడ్లు, తాజా పండ్లు, చిరుధాన్యాలు లేదా ఓట్స్ మీల్
- మధ్యాహ్నం లంచ్‌లో గ్రిల్డ్ వెజిటబుల్స్, బాయిల్డ్ బఠాణి/చిక్కుళ్లు, గ్రీన్ సలాడ్
- రాత్రిపూట భోజనంలో తేలికపాటి ఆహారం... పప్పు లేదా సబ్జీతో రోటీ

వేసవిలో ప్రేక్షకుల ముందుకు



పురాణ, ఇతిహాసాలను ఆధారం చేసుకొని, దానికి సైన్స్ ఫిక్షన్‌ని జత చేసి, భవిష్యత్తును అద్భుతంగా ఊహిస్తూ... దర్శకుడు నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న పాన్‌ఇండియా ఫాంటసీ మూవీ 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ టైటిల్‌రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలు. ప్రతిష్ఠాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ సినిమాను మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు నిర్మాత సి.అశ్వనీదత్ ప్రకటించారు. కాశీ, ముంబై, ఢిల్లీ, చండీగఢ్, చెన్నై, మధురై, హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు, భీమవరం, విజయవాడ, కశ్మీర్‌తో సహా దేశంలోని పలు నగరాల్లో రైడర్‌ల ద్వారా ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ విభిన్నంగా ప్రకటించారు. 'వైజయంతీ మూవీస్ 50ఏళ్ల ప్రయాణంలో మే 9వ తేదీకి ఎంతో ప్రాధాన్యం ఉంది. మా సంస్థ నుంచి వచ్చిన జగదేకవీరుడు-అతిలోకసుందరి, మహానటి, మహర్షి చిత్రాలు అదే తేదీలో విడుదలై అఖండ విజయాలను చవిచూశాయి. అమితాబ్, కమల్, ప్రభాస్, దీపిక పదుకొనే వంటి ప్రతిభావంతులైన ఆర్టిస్టులు కలిసి నటిస్తున్న ఈ చిత్రం వైజయంతీ మూవీస్ చరిత్రలోనే మైలురాయిలా నిలిచిపోతుందని నమ్మకంగా చెప్పగలం' అని నిర్మాత అశ్వినీదత్ పేర్కొన్నారు. హాలీవుడ్ టెక్నీషియన్స్ పనిచేస్తున్న ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: సంతోశ్ నారాయణ్,



రిపబ్లిక్ డేకు మిల్లర్ రాక

ధనుష్ కథానాయకుడిగా రూపొందిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో జి. శరవణన్, సాయి సిద్ధార్థ్ నిర్మించారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం తెలుగు వెర్షన్ మినహా మిగిలిన భాషల్లో శుక్రవారం రిలీజ్ చేశారు. తెలుగులో మాత్రం ఈ నెల 25న విడుదలవుతోంది. ఈ సినిమా తెలుగు హక్కులు కొనుగోలు చేసిన ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేశ్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని ఈ నెల 25న విడుదల చేస్తున్నట్లు శుక్రవారం తెలిపాయి. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయిక. సందీప్ కిషన్, శివ రాజ్‌కుమార్ కీలకపాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్‌కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

చెప్పినదానికంటే గొప్పగా తీశాడు

వెంకటేశ్



'సైంధవ్' రెగ్యులర్ కథ కాదు. డిఫరెంట్ జానర్. కథ డిమాండ్ మేరకే ఎమోషనల్ యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. అవి కూడా నేచురల్‌గా ఉంటాయి. నా వరకూ ఈ సినిమా విషయంలో ప్రత్యేకంగా నచ్చిన అంశం ఏంటంటే.. కూతురు సెంటిమెంట్. చాలారోజుల తర్వాత ఎమోషన్స్ పలికించే అవకాశం వచ్చింది. నటుడిగా నాకిది కొత్త జానర్' అన్నారు అగ్రనటుడు వెంకటేశ్. ఆయన హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకట్ బోయనపల్లి నిర్మించిన చిత్రం 'సైంధవ్'. నేడు(శుక్రవారం) విడుదల కానుంది. ఈ సందర్భంగా వెంకటేశ్ విలేకరులతో మాట్లాడారు.

చాలామంది హీరోలు కెరీర్ పరంగా యాభై, డెభ్బై ఐదు, వంద.. ఇలాంటి నంబర్లను మైలురాళ్లుగా భావిస్తుంటారు. దాంతో ఒత్తిడి సహజం. నాకైతే అలాంటి ఒత్తిడి ఏమీ లేదు. 75 అనేది నా వరకూ నంబర్ మాత్రమే. ప్రతి సినిమాకూ నిజాయితీగా నిబద్ధతతో పనిచేయాలనేది నా సిద్ధాంతం. 75వ సినిమాతో అయిపోలేదు.. ఇంకా చాలా ప్రయాణం మిగిలుంది.

- దర్శకుడు శైలేశ్‌తో పనిచేయడం గొప్ప అనుభవం. అద్భుతమైన కథతో నా దగ్గరకొచ్చాడు తను. చెప్పినదానికంటే గొప్పగా తీశాడు. లొకేషన్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ మాదిరిగా అందరితో కలిసిపోయి పనిచేశాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌ని ఎక్స్‌ట్రార్డినరీగా డిజైన్ చేశాడు. కథ నడిచే తీరు కూడా కొత్తగా ఉంటుంది. ఇదంతా శైలేష్ గొప్పతనమే.
- ఇది చైల్డ్ సెంటిమెంట్ మూవీ. ఇందులో నా కూతురుగా బేబీ సారా నటించింది. ఆ అమ్మాయిలో గొప్ప స్పార్క్ ఉంది. అద్భుతంగా నటించింది. మా ఇద్దరిపై తీసిన సన్నివేశాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు గురిచేస్తాయి. ఓ విధంగా ఈ కథ తనదే.
- దేశం గర్వించదగ్గ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ.. అతనితో కలిసి పనిచేసినందుకు చాలా ఆనందంగా ఉంది. 'గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్' నుంచి ఆయన ప్రయాణం విలక్షణంగా సాగుతోంది. ఇందులో ఆయనది చాలా క్రేజీ రోల్. సాధారణ సందర్భాల్లో కూడా విభిన్నంగా నటించే నటుడు నవాజుద్దీన్. ఇందులో ఆయన మార్క్ నటనను చూస్తారు.
- నిర్మాత ఏ విషయంలోనూ రాజీ పడలేదు. కథ డిమాండ్ మేరకు 'ఇంద్రప్రస్థ' అనే ఫిక్షన్ సిటీని నిర్మించారాయన. డ్రగ్స్, గన్స్ ఇలాంటి హాలీవుడ్ తరహా కల్చర్ తెరపై కనిపిస్తుంది. ఇదంతా దర్శకుడి సృజన. 'సైంధవ్' సినేరియా చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తర్వాత ఇలాంటి కథలు ఇంకొన్ని వస్తాయి. ఇక నా విషయానికొస్తే కథలు వింటున్నాను. చేయబోతున్న సినిమాల గురించి త్వరలో చెబుతా.



డేట్ కుదిరింది



రాజ్‌తరుణ్ హీరోగా ఏఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తిరగబడరా సామి'. మాల్వీ మల్హోత్రా కథానాయిక. మల్కాపురం శివకుమార్ నిర్మాత. శుక్రవారం ఈ చిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. ఫిబ్రవరి 23న 'తిరగబడరా సామి' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 'యువతను ఆకట్టుకునే రొమాన్స్, కుటుంబ ప్రేక్షకులను ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ను అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించాం. మనారా చోప్రా ప్రత్యేకగీతంలో నర్తించారు' అని యూనిట్ తెలిపింది. మకరంద్‌దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, రాజా రవీంద్ర కీలకపాత్రలు పోషించారు. సంగీతం:జేబీ. సినిమాటోగ్రఫీ: జవహర్ రెడ్డి ఎం.ఎన్

తంత్ర గీతం వచ్చింది




అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం 'తంత్ర'. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వంలో నరేశ్‌బాబు పి., రవిచైతన్య నిర్మించారు. ఈ చిత్రం నుంచి అనురాగ్ కులకర్ణి ఆలపించిన 'ధీరే ధీరే' అంటూ సాగే గీతాన్ని శుక్రవారం హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్, నటి అనసూయ చేతుల మీదుగా చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'అనురాగ్ కులకర్ణి అద్భుతంగా ఆలపించిన గీతమిది. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేస్తాం' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'ఫస్ట్ లుక్, టీజర్‌కు వస్తున్న ఆదరణ మాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. వినూత్నమైన అంశాలతో ప్రేక్షకులకు వినోదం పంచే చిత్రమిది' అన్నారు.



సోదర ద్వయం దర్శకత్వంలో

వరుస వైఫల్యాలను అధిగమించి 'విక్రమ్' చిత్రంతో తిరిగి హిట్ బాట పట్టారు కమల్‌హాసన్. ఆ సక్సెస్ ఇచ్చిన ఉత్సాహంతో వరుస సినిమాలను పట్టాలెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఆయన మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' చిత్రం చేస్తున్నారు. షూటింగ్ జరుగుతోంది. దీంతో పాటు ఆయన కథానాయకుడిగా ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందుతోంది. 'కేహెచ్ 237' అనేది వర్కింగ్ టైటిల్. ఆర్ మహేంద్రన్‌తో కలసి కమల్‌హాసన్ తన సొంత బేనర్ రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్‌పై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ స్పెషల్ అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ కొరియోగ్రాఫర్‌లు అన్బు, అరివు సోదర ద్వయం 'కేహెచ్ 237'కు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని కమల్‌హాసన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అన్బు అరివ్‌తో దిగిన ఫొటోను కమల్‌హాసన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తామని చిత్రబృందం తెలిపింది.





చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు

మేఘాలయ 111కే ఆలౌట్

షిల్లాంగ్: మేఘాలయతో శుక్రవారం మొదలైన రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్లు చెలరేగారు. ఫలితంగా ఆతిథ్య మేఘాలయ తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగులకే కుప్పకూలింది. సాకేత్ సాయిరామ్ 4 వికెట్లు పడగొట్టగా, మిలింద్, రవితేజ, తనయ్ తలో 2 వికెట్లు తీశారు. కెప్టెన్ కిషన్ (51) ఒంటరిపోరాటం చేశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన హైదరాబాద్ మొదటిరోజు ఆట ముగిసేసరికి 182/4 స్కోరు చేసింది. రోహిత్ రాయుడు (54 నాటౌట్), చందన్ సహానీ (52) అర్ధ శతకాలు సాధించారు.

ఆంధ్ర కెప్టెన్సీ నుంచి వైదొలిగిన విహారి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రస్తుత రంజీ సీజన్‌లో ఆంధ్ర కెప్టెన్‌గా ఉన్న హనుమ విహారి అర్ధంతరంగా సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. బ్యాటింగ్‌పై మరింత దృష్టి పెట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు విహారి తెలిపాడు. దీంతో శుక్రవారం ముంబైతో మొదలైన రంజీ మ్యాచ్‌కు సీనియర్ బ్యాటర్ రికీ భుయ్‌ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన కెప్టెన్‌గా నియమించింది. ఇక, రంజీ సీజన్ ప్రారంభానికి ముందు తాను మధ్యప్రదేశ్ తరఫున ఆడనున్నట్టు ప్రకటించిన విహారి.. ఆ తర్వాత నిర్ణయం మార్చుకున్న సంగతి తెలిసిందే.

అఖిల్‌కు స్వర్ణం.. తోమర్‌కు రజతం

జకర్తా: ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత షూటర్ల జోరు కొనసాగుతోంది. శుక్రవారం ముగిసిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ వ్యక్తిగత ఈవెంట్‌లో అఖిల్ షెరాన్ పసిడి కొల్లగొట్టగా, ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ రజతంతో మెరిశాడు. ఇక, పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ టీమ్ ఈవెంట్‌లో అఖిల్, తోమర్, స్వప్నిల్ కుశాలెతో కూడిన భారత త్రయం 1758 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది.

లోకేశ్వరి డబుల్ ధమాకా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ నాలుగో రోజు పోటీల్లో తెలుగు క్రీడాకారులు నాలుగు పతకాలు సొంతం చేసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన లోకేశ్వరి రెండు పతకాలు సాధించడం విశేషం. గోవాలో శుక్రవారం జరిగిన ఎఫ్-37 షాట్‌పుట్‌లో రజతంతో మెరిసిన లోకేశ్వరి.. డిస్కస్ త్రోలో కాంస్యం అందుకుంది. ఎఫ్35 షాట్‌పుట్‌లో శ్రీను (ఖమ్మం), టీ-13/20 400 మీటర్లలో దీప్తి (వరంగల్) స్వర్ణాలు నెగ్గగా.. ఎఫ్-11 లాంగ్ జంప్‌లో జగస్ (హైదరాబాద్) రజత పతకం గెలిచాడు.

పారిస్ బెర్త్ పట్టేయాలని..



ప్రాక్టీస్‌లో భారత బృందం

- ఫేవరెట్‌గా భారత మహిళల జట్టు
- తొలి పోరులో యూఎస్‌ఏతో ఢీ
- నేటి నుంచి హాకీ ఒలింపిక్ క్వాలిఫయర్స్

రాత్రి 7.30 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో


చిలీ జట్టు క్రీడాకారిణుల ప్రాక్టీస్

రాంచీ: ఈ ఏడాది జూలై 26 నుంచి పారిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకునేందుకు భారత మహిళల హాకీ నడుం బిగించింది. దీంట్లో భాగంగా శనివారం నుంచి జరిగే ఎఫ్ఐహెచ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో స్వదేశీ అనుకూలతను సొమ్ము చేసుకోవాలనుకుంటోంది. తొలిరోజు తమ గ్రూప్-బిలోని మొదటి మ్యాచ్‌లో సవితా పూనియా సారథ్యంలోని భారత బృందం అమెరికా (యూఎస్‌ఏ)తో తలపడనుంది. మొత్తంగా 8 జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయి. పూల్ 'బి'లో ఆతిథ్య భారత్‌తో పాటు అమెరికా, న్యూజిలాండ్, ఇటలీ జట్లు ఉండగా.. పూల్ 'ఏ'లో జర్మనీ, చెక్ రిపబ్లిక్, జపాన్, చిలీ ఉన్నాయి. జనవరి 18న సెమీస్, 19న ఫైనల్ ఉంటుంది. ఈ టోర్నీలో టాప్-3లో నిలిచిన జట్లకే పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్ దక్కుతుంది. మరోవైపు యూఎస్‌తో పోరు భారత జట్టుకు అంత ఆషామాషీ కాదు. గణాంకాలపరంగా 1983 నుంచి ఇరుజట్లు 15 సార్లు తలపడితే, అమెరికా తొమ్మిది సార్లు నెగ్గడం గమనార్హం. మరోవైపు స్టార్ ఫార్వర్డ్ ప్లేయర్ వందనా కటారియా గాయం కారణంగా జట్టులో లేకపోవడం ప్రధాన లోటుగా కనిపిస్తోంది. ఇటీవలే 300 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తన అనుభవం జట్టుకు కీలకంగా మారేది. తన గైర్హాజరీలో లాల్‌రెసియామి, సంగీత కుమారి, దీపిక, బల్జీత్ ఫార్వర్డ్‌లైన్ బాధ్యతలుతీసుకోనున్నారు. నిక్కీ ప్రధాన్, ఉదిత, ఇషికా చౌధరి, మోనిక డిఫెన్స్‌కు అండగా ఉంటారు. మిడ్‌ఫీల్డ్‌లో అత్యంత అనుభవశాలి నేహా గోయల్ సేవలపై జట్టు అధికంగా ఆధారపడి ఉంది. ముఖ్యంగా జట్టు పెనాల్టీ కార్నర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతోంది. సాధ్యమైనంత వేగంగా ఈ బలహీనతను అధిగమిస్తేనే ఫలితంపై ఆశలు పెట్టుకోవచ్చు.

మెయిన్ డ్రాకు సుమిత్

ఆస్ట్రేలియన్ ఓపెన్



మెల్‌బోర్న్: భారత టెన్నిస్ ఆటగాడు సుమిత్ నగల్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడేందుకు బెర్త్ దక్కించుకున్నాడు. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్లో సుమిత్ విజయం సాధించాడు. శుక్రవారం జరిగిన పోరులో సుమిత్ 6-4, 6-4తో స్లోవేకియా ఆటగాడు అలెక్స్ మోల్కన్‌ను వరుససెట్లలో ఓడించి మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. ఆదివారం నుంచి జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సుమిత్ తొలిరౌండ్లో ప్రపంచ 31వ ర్యాంకర్ అలెగ్జాండర్ బుబ్లిక్ (కజకిస్థాన్)తో తలపడనున్నాడు. సుమిత్ ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాలో ఆడడం ఇది రెండోసారి. అంతకుముందు 2021లో ఈ టోర్నీలో ఆడాడు.

ఫైనల్లో బోపన్న జోడీ: భారత స్టార్ రోహన్ బోపన్న అడిలైడ్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా)తో కలిసి డబుల్స్‌లో ఫైనల్ చేరాడు. సెమీఫైనల్లో రెండో సీడ్ బోపన్న-ఎబ్డెన్ ద్వయం 6-4, 6-4తో గొంజాలో (ఈక్వెడార్)- అలెగ్జాండర్ (ఉక్రెయిన్) జంటపై గెలిచింది.

ఓటముల్లో టైటాన్స్ డబుల్ హ్యాట్రిక్

జైపూర్: ప్రొ కబడ్డీ లీగ్‌లో వేదికలు, ప్రత్యర్థులు మారుతున్నారు కానీ, తెలుగు టైటాన్స్ ఆట తీరులో మాత్రం మార్పు కనిపించడం లేదు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 35-38తో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓటమిపాలైంది. దీంతో పరాజయాల్లో వరుసగా డబుల్ హ్యాట్రిక్ కొట్టిన టైటాన్స్.. తానాడిన మొత్తం 12 మ్యాచుల్లో 11వ ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 37-17తో గుజరాత్ జెయింట్స్‌పై నెగ్గింది.

డబ్ల్యూటీటీ డబుల్స్ క్వాలిఫయర్స్‌లో శ్రీజ, స్నేహిత్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) స్టార్ కంటెండర్ క్వాలిఫయర్స్‌లో తెలుగు క్రీడాకారులు ఆకుల శ్రీజ, ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సింగిల్స్‌లో నేరుగా ఎంట్రీ దక్కించుకున్న శ్రీజ.. మిక్స్‌డ్ డబుల్స్‌లో స్నేహిత్‌తో, డబుల్స్‌లో దియాతో కలిసి ఆడనుంది. ఇందులో నెగ్గితే, ప్రధాన పోటీలకు అర్హత సాధిస్తారు. గోవాలో ఈనెల 23న క్వాలిఫయర్స్, 25నుంచి ప్రధాన పోటీలు జరగనున్నాయి.

సెమీస్‌లో సాత్విక్ జోడీ



కౌలాలంపూర్: భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి తమ సూపర్ ఫామ్ కొనసాగిస్తున్నారు. మలేసియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్‌తో ఈ ఏడాది తొలి టోర్నీ ఆడుతున్న ఈ ఇద్దరూ టైటిల్ సాధించే దిశగా దూసుకెళుతున్నారు. పురుషుల డబుల్స్‌లో ఈ ఏస్ జంట సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ జంట సాత్విక్-చిరాగ్ 21-11, 21-8తో చైనా ద్వయం రెన్ గ్జియాంగ్ యూ-హె జి టింగ్‌ను చిత్తుచేసింది. ఇక, టోర్నీ బరిలో మిగిలిన మరో భారత జంట అశ్వినీ పొన్నప్ప-తనీషా క్రాస్టో సెమీస్ చేరడంలో విఫలమైంది. మహిళల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో అశ్విని ద్వయం 15-21, 13-21తో జపాన్‌కు చెందిన రిన్ ఇషానగా-కీ నకనిషి జోడీ చేతిలో ఓటమిపాలైంది.

డారిల్ సూపర్

తొలి టీ20లో పాక్‌పై కివీస్ గెలుపు



ఆక్లాండ్: సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ గ్రాండ్ బోణీ కొట్టింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 46 పరుగులతో కివీస్ గెలిచింది. మొదట కివీస్.. ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ (27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 61) సూపర్ ఇన్నింగ్స్‌కు తోడు కెప్టెన్ కేన్ విలియమ్సన్ (42 బంతుల్లో 9 ఫోర్లతో 57) అదరగొట్టడంతో 20 ఓవర్లలో 226/8 స్కోరు చేసింది. ఫిన్ అలెన్ (34), చాప్‌మన్ (26) వేగంగా ఆడారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రీది, అబ్బాస్ అఫ్రీది చెరో మూడు వికెట్లు తీశారు. భారీ ఛేదనలో కివీస్ బౌలర్ టిమ్ సౌతీ (4/25) విజృంభణతో పాక్ 18 ఓవర్లలో 180 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజమ్ (57) రాణించగా, అయాబ్ (27), రిజ్వాన్ (25) ఫర్వాలేదనిపించారు.

శాంట్నర్‌కు కొవిడ్: కివీస్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ కొవిడ్ బారిన పడ్డాడు. దీంతో అతను.. తొలి టీ20లో ఆడలేదు.

కుల్దీప్, అక్షర్ జట్టులోకి..

- బ్యాకప్ కీపర్‌గా ధ్రువ్ జురెల్
- ఇషాన్, శార్దూల్‌కు నో చాన్స్
- ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు భారత జట్టు


ధ్రువ్ జురెల్

న్యూఢిల్లీ: ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు టెస్టుల కోసం భారత క్రికెట్ జట్టును ప్రకటించారు. ఈనెల 25 నుంచి రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. దీంట్లో భాగంగా శుక్రవారం జాతీయ సెలెక్టర్లు మొదట హైదరాబాద్, వైజాగ్ టెస్టుల కోసం 16 మందితో కూడిన పూర్తి స్థాయి బృందాన్ని ఎంపిక చేసింది. ఈ సిరీస్‌లో ఆడాలనుకున్న పేసర్ మహ్మద్ షమిని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. ఇక దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు దూరమైన స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లకు ఈసారి జట్టులో చోటు కల్పించారు. వీరికి తోడు వెటరన్స్ జడేజా, అశ్విన్ స్పిన్ బాధ్యతలు తీసుకోనున్నారు. అయితే ఇటీవల వార్తల్లో నిలుస్తున్న వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ను ఈ సిరీస్‌కు కూడా సెలెక్టర్లు పక్కనబెట్టడం గమనార్హం. అతడి స్థానంలో బ్యాకప్ కీపర్‌గా యూపీ యువ ఆటగాడు ధ్రువ్ జురెల్‌ను తొలిసారి జట్టుకు ఎంపిక చేశారు. గతేడాదే అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించగా, ఇటీవల భారత్ 'ఎ' తరఫున సౌతాఫ్రికాలోనూ పర్యటించాడు. ప్రస్తుత జట్టులో అతడొక్కడే కొత్త ప్లేయర్. రాహుల్, కేఎస్ భరత్ ఇతర కీపర్లు. అలాగే రంజీల్లో విశేషంగా రాణిస్తున్న వెటరన్ పుజార ప్రదర్శనను కూడా పెద్దగా పట్టించుకోలేదు. మరో పేసర్ ప్రసిద్ధ్ క్రిష్ణ రంజీల్లో గాయపడడంతో బుమ్రా, అవేశ్ ఖాన్, ముకేశ్, సిరాజ్ పేస్ బాధ్యతలు తీసుకోనున్నారు. సఫారీ టూర్‌లో ధారాళంగా పరుగులిచ్చుకున్న శార్దూల్‌పై వేటు పడింది.

భారత టెస్టు జట్టు

రోహిత్ (కెప్టెన్), గిల్, జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్, రాహుల్, కేఎస్ భరత్, ధ్రువ్ జురెల్, అశ్విన్, జడేజా, అక్షర్, కుల్దీప్, సిరాజ్, ముకేశ్, బుమ్రా, అవేశ్ ఖాన్.

బిజినెస్

ఐటీ జోరు..బుల్ హుషారు

- కొత్త రికార్డులకు సూచీలు
- 72,568 పాయింట్ల స్థాయికి సెన్సెక్స్
- నిఫ్టీ 21,894 పాయింట్ల స్థాయికి



ముంబై/న్యూఢిల్లీ : ఐటీ షేర్లు ప్రత్యేకించి టీసీఎస్, ఇన్ఫోసిస్ కంపెనీల షేర్లు సాధించిన లాభాలు మార్కెట్‌ను కొత్త రికార్డుల దిశగా పరుగులు తీయించాయి. ఐటీ దిగ్గజాలు రెండూ ఊహించిన దాని కన్నా మెరుగైన ఫలితాలు సాధించడం ఇన్వెస్టర్లను ఉత్తేజపరిచింది. దీనికి తోడు టెక్నాలజీ, రియల్టీ, ఆయిల్ కౌంటర్లలో జరిగిన భారీ కొనుగోళ్లు, రూపాయి పటిష్ఠత కూడా మార్కెట్ జోరుకు దోహదపడ్డాయి. సర్వత్రా కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం సెన్సెక్స్ ఇంట్రాడేలో 999.78 పాయింట్లు లాభపడి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 72,720.96 పాయింట్లను తాకింది. చివరికి 847.28 పాయింట్ల లాభంతో 72,568.45 వద్ద మరో చారిత్రక గరిష్ఠ స్థాయిలో ముగిసింది.

మరోవైపు నిఫ్టీ కూడా 247.35 పాయింట్ల లాభంతో జీవితకాల గరిష్ఠ స్థాయి 21,894.35 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో నిఫ్టీ చారిత్రక గరిష్ఠ స్థాయి 21,928.25 పాయింట్లను తాకింది. బీఎస్ఈలో 2,112 షేర్లు లాభాల్లో ముగియగా 1,742 షేర్లు నష్టపోయాయి.ఈ వారంలో సెన్సెక్స్ 542 పాయింట్లు, నిఫ్టీ 184 పాయింట్లు లాభపడ్డాయి.

రూ.373 లక్షల కోట్లకు మార్కెట్ క్యాప్: వరుసగా నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1,213.23 పాయింట్లు లాభపడడంతో బీఎస్ఈలో లిస్టింగ్ అయిన కంపెనీల మార్కెట్ విలువ రూ.6,88,711.19 కోట్లు పెరిగి రూ.3,73,29,676.27 కోట్లకు దూసుకుపోయింది. ప్రధానంగా ఐటీ సూచీ 5.06 శాతం, టెక్నాలజీ సూచీ 4.40 శాతం లాభపడడం మార్కెట్ సంపద కొత్త శిఖరాలకు చేరేందుకు దోహదపడింది.

టీసీఎస్, ఇన్ఫోసిస్ జోరు: శుక్రవారం టీసీఎస్ షేరు 4 శాతం లాభపడింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.53,239.2 కోట్ల మేరకు పెరిగింది. బీఎస్ఈలో ఈ షేరు 3.89 శాతం లాభపడి రూ.3,881.70 వద్ద ముగియగా ఎన్ఎస్ఈలో 3.91 శాతం లాభపడి రూ.3,881.90 వద్ద ముగిసింది. ఇక ఇన్ఫోసిస్ షేరు 8 శాతం లాభపడడంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.48,652.73 కోట్లు పెరిగింది. బీఎస్ఈలో ఈ షేరు 7.84 శాతం లాభపడి రూ.1,612.20 వద్ద ముగియగా ఎన్ఎస్ఈలో 8 శాతం లాభపడి రూ.1,615 వద్ద ముగిసింది.

ఎస్‌బీఐ గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్ స్కీమ్: పర్యావరణ అనుకూల ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం కోసం నిధులు సమీకరించడం లక్ష్యంగా ఎస్‌బీఐ గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్ స్కీమ్‌ను ప్రారంభించింది. ఎన్ఆర్ఐలు సహా అన్ని శ్రేణులకు చెందిన ఇన్వెస్టర్లు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. 1111 రోజులు, 1777 రోజులు, 2222 రోజుల కాలపరిమితికి ఈ స్కీమ్ కింద డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం ఎస్‌బీఐ శాఖల్లోనే అందుబాటులో ఉన్న ఈ స్కీమ్‌ను త్వరలో ఆన్‌లైన్ చానల్స్‌లో అందుబాటులో ఉంచుతారు.

వింగ్స్ ఇండియాకు బోయింగ్ 777-9

ప్రపంచంలో అతిపెద్ద విమానమిదే



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బోయింగ్‌కు చెందిన కొత్త వైడ్‌బాడీ విమానం 777-9 మొదటిసారిగా భారత గడ్డపై వాలనుంది. ఈ విమానాన్ని హైదరాబాద్‌లో జరగనున్న వింగ్స్ ఇండియా 2024లో బోయింగ్ ప్రదర్శించనుంది. 777-9 ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత ఇంధన సామర్థ్యం కలిగిన ట్విన్-ఇంజన్ జెట్. విమానాల సంఖ్యను పెంచుకునే కార్యక్రమంలో భాగంగా ఎయిర్ ఇండియా విమానాలను కొనుగోలు చేస్తున్నట్లు గత ఏడాది వెల్లడించింది. ఇందులో పది 777-9 విమానాలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్గాల్లో వీటిని వినియోగించనుంది. భవిష్యత్తులో ప్రపంచంలోని అనేక విమానయాన సంస్థలకు 777-9 విమానం ప్రధాన విమానంగా ఉండనుందని బోయింగ్ వైస్ ప్రెసిడెంట్ (కమర్షియల్ సేల్స్) రైన్ వైర్ తెలిపారు. వింగ్స్ ఇండియాలో ప్రదర్శన కోసం కొత్త విమానాన్ని జనవరి 16న హైదరాబాద్‌కు తీసుకురానున్నారు. జనవరి 18-19 తేదీల్లో దీన్ని ప్రదర్శిస్తారు.

విప్రో లాభం రూ.2,694 కోట్లు

క్యూ3లో ఆదాయం రూ.22,205 కోట్లు .. ఒక్కో షేరుకు రూ.1 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24).. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) విప్రో ఏకీకృత నికర లాభం రూ.2,694.2 కోట్లకు పరిమితమైంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.3,052.9 కోట్ల లాభంతో పోలిస్తే 11.74 శాతం తగ్గింది. సెప్టెంబరుతో ముగిసిన క్యూ2తో పోలిస్తే మాత్రం దాదాపు ఒక శాతం వృద్ధి కనబరిచింది. వార్షిక ప్రాతిపదికన కంపెనీ లాభం క్షీణించడం వరుసగా ఇది నాలుగో త్రైమాసికం. కాగా, ఈ క్యూ3లో విప్రో ఆదాయం వార్షిక ప్రాతిపదికన 4.4 శాతం క్షీణించి రూ.22,205.1 కోట్లకు పడిపోయింది. ఈ క్యూ2తో పోల్చినా 1.4 శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ వాటాదారులకు ఒక్కో షేరుకు రూపాయి మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్‌కు అర్హులైన వాటాదారులను ఈనెల 24న ఎంపిక చేసి, వచ్చే నెల 10న చెల్లింపులు జరపనున్నట్లు కంపెనీ తెలిపింది. మరిన్ని విషయాలు..

- సమీక్షా కాలానికి ఐటీ సేవల ద్వారా కంపెనీకి సమకూరిన ఆదాయం 4.5 శాతం తగ్గి 22,150.8 కోట్లుగా నమోదైంది.
- ఈ మార్చితో ముగియనున్న నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐటీ సేవల ఆదాయం 261.5-266.9 కోట్ల డాలర్ల (రూ.21,845-రూ.22,296 కోట్లు) స్థాయిలో ఉండవచ్చని కంపెనీ అంచనా వేసింది. క్యూ3తో పోలిస్తే ఈ ఆదాయ వృద్ధి అంచనా శ్రేణి మైనస్ 1.5 శాతం నుంచి 0.5 శాతంగా ఉంది.
- గడిచిన మూడు నెలల్లో విప్రో 380 కోట్ల డాలర్ల విలువైన డీల్స్ దక్కించుకుంది. క్యూ2తో పోలిస్తే కేవలం 0.2 శాతం అధికమిది. వార్షిక ప్రాతిపదికన మాత్రం 13.5 శాతం తగ్గాయి. కాగా, మొత్తం ఆర్డర్లలో భారీ డీల్స్ విలువ 90 కోట్ల డాలర్లని, వార్షిక ప్రాతిపదికన 8.3 శాతం తగ్గిందని కంపెనీ తెలిపింది.
- డిసెంబరు 31తో ముగిసిన మూడు నెలల్లో కంపెనీ ఉద్యోగుల సంఖ్య మరో 4,473 తగ్గి 2,40,243 మందికి పరిమితమైంది. అయితే, ఉద్యోగుల వలసల రేటు మాత్రం 10 త్రైమాసికాల కనిష్ఠ స్థాయి 12.3 శాతానికి తగ్గింది.

మార్కెట్లోకి మెక్‌లారెన్ 750ఎస్



7.2 సెకన్లలో 200 కిలోమీటర్ల వేగం

ముంబై: బ్రిటిష్ లగ్జరీ కార్ల దిగ్గజం మెక్‌లారెన్.. భారత మార్కెట్లోకి సరికొత్త సూపర్ స్పోర్ట్స్ కారు 750ఎస్ విడుదల చేసింది. ఈ కారు ధర రూ.5.91 కోట్లు. యూకేలోని యార్క్‌షైర్‌లోని మెక్‌లారెన్ కాంపోజిట్స్ టెక్నాలజీ సెంటర్ (ఎంసీటీసీ)లో తయారైన ఈ సూపర్ కారును దేశీయ మార్కెట్లోకి కంప్లీట్లీ బిల్ట్ యూనిట్‌గా దిగుమతి చేయనుంది. మెక్‌లారెన్ పోర్టుఫోలియోలో తేలికైన, అత్యంత శక్తిమంతమైన కారు ఇది. 4.0 లీటర్ ట్విన్ టర్బోచార్జ్‌డ్ వీ8 ఇంజన్‌తో కూడిన ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కిలోమీటర్లు, 7.2 సెకన్లలో 200 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. గత ఏడాది నవంబరులో భారత మార్కెట్లోకి ప్రవేశించిన మెక్‌లారెన్ ఇప్పటివరకు 30 కార్లను విక్రయించింది. దేశీయంగా సూపర్ స్పోర్ట్స్ కార్లకు డిమాండ్ పెరుగుతుండటంతో ఈ ఏడాది విక్రయాల్లో 30 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు భారత్‌లో మెక్‌లారెన్ ఆటోమోటివ్‌కు అధికారిక డీలర్‌గా ఉన్న ఇన్ఫినిటీ కార్స్ ఎండీ లలిత్ చౌదరి తెలిపారు. మెక్‌లారెన్ ఇప్పటికే భారత మార్కెట్లో జీటీ, ఆర్చురా హైబ్రిడ్ కార్లను విక్రయిస్తోంది.

హెచ్‌సీఎల్ టెక్ భళా

- క్యూ3 లాభం రూ.4,350 కోట్లు
- వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రముఖ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. 2023 డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) కంపెనీ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 6.2 శాతం వృద్ధితో రూ.4,350 కోట్లకు ఎగబాకింది. త్రైమాసిక ప్రాతిపదికన కంపెనీకిదే అత్యధిక లాభం. ఈ క్యూ3లో హెచ్‌సీఎల్ ఏకీకృత ఆదాయం 6.5 శాతం పెరిగి రూ.28,446 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి రాబడి రూ.26,700 కోట్లుగా నమోదైంది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ సేవల వార్షికాదాయం రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) గాను కంపెనీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ నెల 20న డివిడెండ్‌కు అర్హులైన వాటాదారులను ఎంపిక చేసి, 31న చెల్లింపులు చేపట్టనున్నట్లు వెల్లడించింది.

డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం 5.69 %


న్యూఢిల్లీ: కూరగాయలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ధరలు పెరగడంతో డిసెంబరు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠ స్థాయి 5.69 శాతానికి దూసుకుపోయింది. నవంబరులో ఇది 5.55 శాతం ఉండగా 2022 డిసెంబరులో 5.72 శాతం ఉంది. డిసెంబరులో ఆహార వస్తువుల ధరలు 9.53 శాతం పెరిగాయి.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	62,950 ▲	57,700 ▲	77,400 ▼
ముంబై	62,515 ▲	57,264 ▲	71,530 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



12వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	555
13 జనవరి		విశాఖపట్నం	599
చిత్తూరు	563	వరంగల్	542
గోదావరి	555	డజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	92	గోదావరి	91
వరంగల్	92	విజయవాడ	91
కరీంనగర్	92	గుంటూరు	92
మహబూబ్‌నగర్	92	ఒంగోలు	92
కర్నూలు	92	చిత్తూరు	98
విశాఖపట్నం	86		

దక్కన్ క్రానికల్ వెంకట్రామ్ రెడ్డికి ఎన్‌సీఎల్‌టీ జరిమానా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కంపెనీల చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు దక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (డీసీహెచ్ఎల్) మాజీ చైర్మన్, ప్రమోటర్, డైరెక్టర్ టీ వెంకట్రామ్ రెడ్డి, మరొకరికి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), హైదరాబాద్ బెంచ్.. కాంపౌండబుల్ అఫెన్సెస్ కింద జరిమానా విధించింది. కంపెనీల చట్టంలోని సెక్షన్ 211, 295, 383-ఏ తదితర సెక్షన్లను ఉల్లంఘించినట్లు ఎస్ఎఫ్ఐఓ విచారణలో వెల్లడైంది. ఎస్ఎఫ్ఐఓ రిపోర్టు ఆధారంగా ఉల్లంఘించిన సెక్షన్లు కాంపౌండబుల్ అఫెన్సెస్ అని.. వీటికి జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చని పేర్కొంటూ.. తమకు జరిమానా విధించాలని వెంకట్రామ్ రెడ్డి, ఆయన సోదరుడు ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించారు. వారి దరఖాస్తును పరిశీలించిన ఎన్‌సీఎల్‌టీ.. ఉల్లంఘనలను కాంపౌండబుల్ అఫెన్సులుగా గుర్తించి జరిమానా విధించింది. మొత్తం పదిహేను కేసుల్లో ఒక్కో కేసులో రూ.5,000 నుంచి రూ.15,000 వరకూ జరిమానా విధించినట్లు ఎస్ఎఫ్ఐఓ తరఫు న్యాయవాది టీ సుజన్ కుమార్ రెడ్డి తెలిపారు.

కార్వీ కేసులో యాక్సిస్ బ్యాంక్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ: కార్వీ స్టాక్ బ్రోకింగ్ కేసులో యాక్సిస్ బ్యాంక్‌కు చుక్కెదురైంది. ఈ కేసులో కార్వీ స్టాక్ బ్రోకింగ్ సంస్థ తమ వద్ద తాకట్టు పెట్టిన షేర్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి.. ఆ షేర్లను తమకు బదిలీ చేయాలన్న యాక్సిస్ బ్యాంక్ విజ్ఞప్తిని సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రైబ్యునల్ (శాట్) తోసిపుచ్చింది. ఇందుకోసం సెబీ, ఎన్ఎస్ఈ, ఎన్ఎస్‌డీఎల్‌కు ఆదేశాలు జారీ చేయాలన్న యాక్సిస్ బ్యాంక్ విజ్ఞప్తిని శాట్ నిరాకరించింది. ఈ షేర్లను ఈ సంస్థలు మార్కెట్ నుంచి కొనుగోలు చేసి యాక్సిస్ బ్యాంక్ సహా ఇతర రుణదాతలకు ఇవ్వాలని గత ఏడాది డిసెంబరు 20న తాము జారీ చేసిన ఆదేశాలే చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది.

ఇక స్వచ్ఛందంగా ట్రేడింగ్ ఖాతాల స్తంభన

జూలై 1 నుంచి అమలు

న్యూఢిల్లీ : స్టాక్ మార్కెట్లో మరో సంస్కరణకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ సిద్ధమవుతోంది. తమ ట్రేడింగ్ ఖాతాల్లో ఏమైనా అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నట్టు అనుమానం వస్తే.. ఖాతాదారులు వాటిని తాత్కాలికంగా స్తంభింపచేయడం లేదా బ్లాక్ చేసే సదుపాయం ఈ ఏడాది జూలై 1 నుంచి అందుబాటులోకి రానుంది. ఏప్రిల్ 1 కల్లా దీనికి సంబంధించిన విధి విధానాలు ఖరారు చేయాలని స్టాక్ బ్రోకర్లు, స్టాక్ ఎక్స్ఛేంజీలను సెబీ కోరింది. అలాగే ఖాతాదారులు తిరిగి తమ ఖాతాలను ఆపరేట్ చేసేందుకు అనుసరించాల్సిన విధివిధానాలు కూడా తెలియజేయాలని కోరింది. డీమ్యాట్ ఖాతాలకు ఇప్పటికే ఈ సౌకర్యం ఉంది. ఈ విధానం అమల్లోకి వస్తే ఏ మాత్రం అనుమానం వచ్చినా ఖాతాదారులు ఇక తమ ట్రేడింగ్ ఖాతాలను స్తంభింప చేయడం, బ్లాక్ చేయడం.. తిరిగి ఓపెన్ చేయడం చేయవచ్చు.



మంచిర్యాల జిల్లా నస్పూర్ మునిసిపల్ సమావేశంలో బల నిరూపణకు హాజరైన కౌన్సిలర్లు

బెల్లంపల్లిలో వీగింది.. నస్పూర్‌లో నెగ్గింది

» మునిసిపాలిటీల్లో వేర్వేరు అవిశ్వాస ఫలితాలు

మంచిర్యాల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, నస్పూర్ మునిసిపాలిటీల్లో శుక్రవారం చైర్మన్లపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాల్లో వేర్వేరు ఫలితాలు వచ్చాయి. నస్పూర్ మునిసిపాలిటీ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్‌పై అవిశ్వాసం కోరుతూ కాంగ్రెస్ కౌన్సిలర్లు కలెక్టర్ సంతోష్‌కు నోటీసు ఇవ్వగా శుక్రవారం బల నిరూపణ కోసం సమావేశం ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీలో 25 మంది వార్డు సభ్యులు ఉండగా, సమావేశానికి 19 మంది హాజరయ్యారు. సరిపడా కోరం సభ్యులు ఉండగా అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడంతో చైర్మన్ ప్రభాకర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి రాములు ప్రకటించారు. అవిశ్వాసం నెగ్గడంతో నస్పూర్ మునిసిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కనుంది. బెల్లంపల్లి మునిసిపాలిటీలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్‌పై అవిశ్వాసం వీగింది. కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో.. శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీలో 34 వార్డులు ఉండగా అవిశ్వాస పరీక్ష నిర్వహించేందుకు 22 మంది కౌన్సిల్ సభ్యులు ఉండాలి. కానీ 20 మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి హరికృష్ణ ప్రకటించారు. దీంతో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ యథావిధిగా వారి పదవుల్లో కొనసాగనున్నారు.

భైంసా ఎంపీపీ పీఠం బీజేపీ కైవసం

» మైనారిటీకి చెందిన వ్యక్తికి పరిషత్ అధ్యక్ష పదవి



నిర్మల్ జిల్లా భైంసా ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న అబ్దుల్ రజాక్

భైంసా, జనవరి 12: నిర్మల్ జిల్లా భైంసా మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠాన్ని శుక్రవారం బీజేపీ కైవసం చేసుకుంది. ఇది వరకు భైంసా ఎంపీపీగా ఉన్న కల్పనా గణేష్, వైస్ ఎంపీపీ గంగాధర్ (బీఆర్ఎస్ పార్టీ)లు వారం రోజుల క్రితం తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అధికార యంత్రాంగం శుక్రవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీ కోసం ఎన్నిక నిర్వహించింది. ఇందులో బీజేపీకి చెందిన మిర్జాపూర్ ఎంపీటీసీ సభ్యుడు అబ్దుల్ రజాక్, ఇటీవల బీజేపీకి మద్దతుదారుడిగా మారిన కామోల్ ఎంపీటీసీ సభ్యుడు నర్సారెడ్డి ఎంపీపీ, వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి క్రాంతి కుమార్ సమక్షంలో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

బాబ్రీ మసీదు కడతామంటే ఉరికొస్తరు

శ్రీరాముడి గుడి కోసం రారు: బండి సంజయ్

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాబ్రీ మసీదు కడతామంటే కాంగ్రెస్ నాయకులు జబ్బలు చరుచుకుంటూ పోటీపడి ఉరికివస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. రాములోరి గుడికోసం మాత్రం వారు రారని, కాంగ్రెస్ వాళ్ల వైఖరి ఆ విధంగా ఉంటుందని దుయ్యబట్టారు. ఈనెల 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాబోమని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించడాన్ని సంజయ్ తీవ్రంగా విమర్శించారు. రాముడు అయోధ్యలో జన్మించాడా? లేదా? రామమందిర నిర్మాణాన్ని సమర్థిస్తారా? లేదా? స్పష్టం చేయాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు.

కులగణన కేసు విచారణ వచ్చే నెల 5కు వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా నిర్వహించే జనాభా లెక్కల సేకరణలో భాగంగా కులగణన చేపట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. కులగణన, బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరుతూ రాజ్యసభలో వైసీపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య 2020లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ బిహార్ చేపట్టిన కులగణన సర్వేపై దాఖలైన వ్యాజ్యాలను ఈ పిటిషన్లతో వేరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణయ్య పిటిషన్‌తో పాటు కులగణన అంశంపై దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణను ఫిబ్రవరి 5న చేపడతామని తెలిపారు.

మోదీ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేదు:మల్లు రవి

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పాలనలో దేశ ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదని, ప్రతిపక్షాలను సైతం ఈడీ, సీబీఐల పేరుతో అణచివేసే కుట్ర జరుగుతోందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఆరోపించారు. రాహుల్ భారత్ జోడో యాత్రపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏ మతానికీ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ఓట్ల కోసమే బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. కాగా ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధీభవన్‌లో శుక్రవారం మల్లు రవి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నది భారత డీఎన్ఏ అని, అన్ని మతాలనూ తమ పార్టీ సమానంగా చూస్తుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. కేంద్రమంత్రిగా ఉండీ ఒక మతానికి వత్తాసు పలుకుతున్న కిషన్‌రెడ్డి.. ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడన్నారు.

చేవెళ్ల ఎల్‌డీఎం కోఆర్డినేటర్‌గా కేతూరి వెంకటేష్

చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గానికి లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ కోఆర్డినేటర్‌గా ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమన్వయకర్త కేతూరు వెంకటేష్‌ను ఏఐసీసీ నియమించింది. ఈమేరకు నియామక వివరాల్ని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం తెలిపింది.

పాత పింఛను విధానం పునరుద్ధరించాలి

» మంత్రిని కోరిన సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ సీపీఎస్ రద్దుపై ఉద్యోగులకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశంలోనే సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని తీసుకొస్తామని ప్రకటించినందున త్వరలోనే పాత పింఛను విధానం మొదలవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కలిసింది. సంఘం అధ్యక్షుడు దాముక కమలాకర్, సంఘం ప్రతినిధులు సీపీఎస్ రద్దు ప్రక్రియను మొదలు పెట్టాలని మంత్రిని కోరారు. రాష్ట్రంలో 2.5 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు 15 ఏళ్లుగా పాత పింఛను విధానం కోసం పోరాటం చేస్తున్నారని మంత్రికి వివరించారు. ఈ అంశంపై త్వరలోనే ఉద్యోగులు శుభవార్త వింటారని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారని కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఏపీలో మాదిరిగా కక్ష సాధింపు తగదు

» కాళేశ్వరంపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
» లోక్ సభ బరిలో తనయుడు అమిత్‌రెడ్డి
» నల్లగొండ లేదా భువనగిరి నుంచి పోటీ
» శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 12: ఏపీ సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబు మాదిరి అధికారంలో ఉన్నప్పుడు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించినట్లుగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించడం తగదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాత ప్రభుత్వం విధానాలపై కొత్త ప్రభుత్వాలు తిరగతోడటం సాధారణమైనప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టుపై నిష్పక్షపాతంగా వ్యవహరించి విచారణ చేయాలన్నారు. ఆ విచారణ కక్ష సాధింపుగా ఉండకూడదని సూచించారు. తన తనయుడు అమిత్‌రెడ్డి భువనగిరి లేదంటే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు.

వ్యతిరేకతను గుర్తించలేకపోయాం

'దళితబంధు'తో మిగిలిన వారిలో అసంతృప్తి.. భూస్వాములకు 'రైతుబంధు'తోనూ వ్యతిరేకత

» ఎమ్మెల్యేలకు అతిప్రాధాన్యం దెబ్బతీసింది
» పార్టీ ఓటమికి ప్రజలను నిందించొద్దు
» వారి ఆశీర్వాదం వల్లే పదేళ్లు అధికారం
» పాలనలో ఉండి.. పార్టీని పట్టించుకోలే
» పార్టీ సంస్థాగత నిర్మాణం సరిగా లేదు
» వీటన్నింటికీ పూర్తి బాధ్యత నాదే
» భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ సమీక్షలో కేటీఆర్ వ్యాఖ్యలు



తెలంగాణ భవన్‌లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల నెలకొన్న వ్యతిరేకతను ఎన్నికల సమయంలో తాము సరిగా అంచనా వేయలేకపోయామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఓటమికి ప్రధానంగా.. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు చేరవేయడంలో జరిగిన పొరపాట్లే కారణమని చెప్పారు. దళిత బంధు పథకం కింద కొందరికే లబ్ధి చేకూరడంతో.. ఇతరులు అసహనం ప్రదర్శించి వ్యతిరేకమయ్యారని, ఈ పథకం ఇతర కులాల్లో కూడా తమపై వ్యతిరేకత పెంచిందని తెలిపారు. దీంతోపాటు రైతుబంధు పథకం కింద వందల ఎకరాలున్న భూస్వాములకు డబ్బులు ఇవ్వడాన్ని సామాన్య రైతులు అంగీకరించలేదన్నారు. పైగా నియోజవర్గ స్థాయిలో ఎమ్మెల్యే కేంద్రంగా పార్టీని నడపడం కూడా దెబ్బతీసిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి, పథకాలకు మధ్య కార్యకర్త లేకుండా నేరుగా లబ్ధిదారునికే ప్రయోజనం చేరడం వల్ల.. ఓటరుకు, కార్యకర్తకు లింకు తెగిందని, అందువల్లే పార్టీ కార్యకర్తలు ప్రజలకు దూరమయ్యారని విశ్లేషించారు. ఇకపై ఎమ్మెల్యే చుట్టూ పార్టీ తిరిగే విధానం ఉండదని, పార్టీ చుట్టూ ఎమ్మెల్యే తిరిగే పద్ధతి ఉంటుందని ప్రకటించారు. పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ఇప్పటి నుంచి సహించబోమన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ప్రజలు మనల్ని ఓడించి తప్పు చేశారంటూ బీఆర్ఎస్ నేతలు కొందరు అక్కడక్కడా విమర్శలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. కానీ, ఓటమికి ప్రజలను నిందించడం సరికాదు. ఉద్యమ సమయం నుంచి ప్రజలు మనకు బ్రహ్మరథం పట్టారు. రాష్ట్రం ఏర్పడ్డాక వారి ఆశీర్వాదం వల్లే పదేళ్లు అధికారంలో కొనసాగిన విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని పార్టీ నేతలకు సూచించారు.

క్యాడర్‌ను పట్టించుకోలేదు..

క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను అధిష్ఠానం పట్టించుకోలేదన్న విషయాన్ని కేటీఆర్ అంగీకరించారు. పరిపాలనపై దృష్టి పెట్టడం వల్ల పార్టీని సరిగా పట్టించుకోలేదని, ఇందుకు తనదే బాధ్యత అని అన్నారు. పార్టీలో సంస్థాగత నిర్మాణం సరిగా జరగలేదని, దీనికి కూడా పూర్తి బాధ్యత తనదేనని చెప్పారు. పదేళ్లపాటు విరామం లేకుండా పనిచేసిన కారు.. మరింత స్పీడుగా పనిచేసేందుకు సర్వీసింగ్‌కు పోయిందే తప్ప.. షెడ్డులోకి పోలేదని వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికల్లో, ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అంటూ కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవం కాదన్నారు. ఆ పార్టీతో తమకు పొత్తు లేదని, భవిష్యత్తులో కూడా ఉండదని స్పష్టం చేశారు.

కేసీఆర్ రంగంలోకి దిగితే..

పాలనకు సమయం ఇవ్వాలన్న కేసీఆర్ సూచనతో.. కొత్త ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలనే సదుద్దేశంతో ఉన్న తమను కాంగ్రెస్ రెచ్చగొడుతోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తయారు చేసిన జగదీశ్‌రెడ్డి వంటి కార్యకర్తలే అసెంబ్లీలో కాంగ్రెస్‌ను దీటుగా తిప్పికొడుతున్నప్పుడు.. స్వయంగా కేసీఆరే అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించాలని అన్నారు. కాంగ్రెస్ హామీలు కేవలం ఆరు గ్యారెంటీలు కాదని, ఎస్సీ బీసీ, మహిళ తదితర డిక్లరేషన్లతో కలిపి అవి సరిగ్గా 420 ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ భృతి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే నాలుక మడతేసిందని ధ్వజమెత్తారు. ఇతర వర్గాలకు ప్రాధాన్యమిచ్చి రైతుబంధును ఆపడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రొటోకాల్ ఉల్లంఘనల్ని సీరియస్‌గా తీసుకుంటామని చెప్పారు. ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తకు ఆపద వస్తే మిగతా కార్యకర్తలంతా చేరి అండగా నిలవాలన్నారు.

సుప్రీంకోర్టు జోక్యం వల్లే కవిత అరెస్టు కాలేదు..

గత పార్లమెంటు ఎన్నికలు, పలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూశాయని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అయితే ఎమ్మెల్సీ కవితపై కేసు పెట్టేవారా? అని ప్రశ్నించారు. కవిత అరెస్టు కాకపోవడానికి బీజేపీతో సంబంధాలు కారణం కాదని, సుప్రీంకోర్టు జోక్యమే కారణమని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు వల్లే రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు జరిగేలా నోటిఫికేషన్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలవగానే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పద్ధతి మారిందని విమర్శించారు. బీజేపీ మతాన్ని రాజకీయం కోసం వాడుకుంటోందని కేటీఆర్ మండిపడ్డారు. తాము కూడా యాద్రాద్రి అక్షింతలను నల్లగొండ, భువనగిరిలో పంచితే గెలిచేవాళ్లమేమోనని వ్యాఖ్యానించారు. బీజేపీ వాళ్లు పొలిటికల్ హిందువులని, కేసీఆర్ మతాన్ని మతంగా చూసే హిందువని చెప్పారు. తమది నిజమైన సెక్యులర్ పార్టీ అని స్పష్టం చేశారు.

లోక్‌సభ బరిలో బీఆర్ఎస్ కీలక నేతలు?

(మొదటి పేజీ తరువాయి)





ఇద్దరు ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో.. ఖాళీ అయిన ఆ రెండు స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ వెలువరించిన విషయం తెలిసిందే. ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేర్వేరుగానే ఎన్నికలు జరపనున్నట్టు తెలపడంతో.. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా దక్కని పరిస్థితి ఏర్పడింది. ఇది కూడా పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ విధంగా బీఆర్ఎస్‌కు వచ్చే లోక్‌సభ ఎన్నికలు కీలకమైన పరీక్షగా నిలువనున్నాయి. దీంట్లో నెగ్గి సత్తా చాటుకోవటమే తమ ముందున్న ఏకైక మార్గమని, దీనికోసం శాయశక్తులా కృషి చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. కాగా, జిల్లాల వారీగా జరుపుతున్న సమీక్ష సమావేశాల్లో.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకోవటం, కార్యకర్తలతో ముఖ్యనేతలకు లింక్ తెగిపోయిందన్న విమర్శలతో ఈసారి అది పునరావృతం కాకుండా చూసుకోవాలని బీఆర్ఎస్ నాయకత్వం జాగ్రత్త పడుతోంది.

క్యాంప్ ఆఫీసుకు బుల్లెట్ ప్రూఫ్ తలుపులు, కిటికీలు!

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలు ప్రజల్లో ఉండాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీనిని పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా అమలులో పెట్టనున్నారు. తన నియోజకవర్గమైన గజ్వేల్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నట్టు సమాచారం. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందరినీ కలిసేలా ఏర్పాట్లు చేయాలని, క్యాంప్ కార్యాలయానికి రంగులు వేయించాలని, ఏమైనా మరమ్మతులు అవసరమైతే చేయించాలని తన అంతరంగికుల్లో ఒకరిని ఆదేశించినట్లు తెలిసింది. మరమ్మత్తులు పూర్తయ్యాక.. కేసీఆర్ పూజ జరిపి క్యాంప్ కార్యాలయంలోకి వెళ్లనున్నారు. కాగా గజ్వేల్‌లో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి బుల్లెట్ ప్రూఫ్ ప్రవేశ ద్వారం, కిటికీలను అమర్చినట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా గత సర్కారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలలో మరమ్మత్తులు చేయడంతో పాటు, రంగులు వేయాలని పలువురు ఎమ్మెల్యేల నుంచి ఆర్ అండ్ బీ శాఖకు విజ్ఞప్తులు వస్తున్నాయి.

జీవో 46ను రద్దు చేయండి

» ప్రజావాణిలో కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి

బేగంపేట, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తమకు ఉద్యోగం రావడానికి అడ్డంకిగా మారిన జీవో నంబరు 46ను తొలగించాలని కానిస్టేబుల్ అభ్యర్థులు ప్రజావాణిలో విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు తరలివచ్చిన వందలాది మంది అభ్యర్థులు.. అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. మరోవైపు, మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ప్రతినిధులు దరఖాస్తు చేశారు. ఇక, బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డ సర్వే నంబరు 194/1, బ్లాక్-8లో జనచైతన్య వడ్డెర సంఘానికి చెందిన 1.10 ఎకరాల భూమిని మహావీర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఆక్రమించి, నిర్మాణాలు చేసిందని జనచైతన్య వడ్డెర సంఘం ప్రతినిధులు ఆరోపించారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్లడంతో పాటు రెవెన్యూ అధికారులను కలిసి ఫిర్యాదులు చేస్తున్నా పదేళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాగా, శుక్రవారం ప్రజావాణికి 1,872 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అధిక శాతం భూసమస్యలే ఉన్నాయని అధికారులు తెలిపారు.

మీరు డిప్యూటీ సీఎం కావడం సంతోషాన్ని ఇచ్చింది

» భట్టి విక్రమార్కకు షర్మిల అభినందన

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): "అన్నా కంగ్రాచ్యులేషన్స్! మీరు డిప్యూటీ సీఎం కావడం నాకు సంతోషాన్ని ఇచ్చింది" అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ నేత షర్మిల అభినందించారు. తన కుమారుని వివాహానికి భట్టి విక్రమార్కను ఆహ్వానించేందుకు శుక్రవారం ప్రజాభవన్‌కు వెళ్లిన షర్మిల.. వివాహ పత్రికను ఇచ్చి.. ఈమేరకు అభినందనలు తెలిపారు. కాగా, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ఓయూ విద్యార్థులకు ప్రభుత్వంలో పదవులు ఇవ్వాలంటూ భట్టి విక్రమార్కను ఓయూ విద్యార్థి నేత సీహెచ్ దయాకర్ గౌడ్ కోరారు. ఈమేరకు వినతి పత్రాన్ని సమర్పించారు.

బీఆర్ఎస్ పేరుపై అంతర్మథనం!

టీఆర్ఎస్ పేరును మార్చడాన్ని తప్పుబడుతున్న కార్యకర్తలు

» ఎన్నికల్లో ఓటమితో అభిప్రాయాల వెల్లడి
» తెలంగాణ ఆత్మగౌరవంతో ముడిపడిన టీఆర్ఎస్ పేరును ఎందుకు మార్చారని నిలదీత
» మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలని డిమాండ్
» ఏకీభవిస్తున్న కొందరు నేతలు!

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడానికంటూ.. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చడంపై ఆ పార్టీలో అంతర్మథనం మొదలైందా? పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించడం మొదటినుంచీ ఇష్టంలేని కార్యకర్తలు.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమితో తమ గళం విప్పుతున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ సమీక్ష సమావేశాల్లో వారు తమ అభిప్రాయాలను పార్టీ ముఖ్యనేతల ముందు వెల్లడిస్తున్నట్లు సమాచారం. పేరు మార్చడమే ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైందని అంటున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ పార్టీ అయిన టీఆర్ఎస్‌ను అస్తిత్వానికి దూరం చేయడంతో తాము ప్రజలకు దూరమయ్యామని, పార్టీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణ వాదులు దీనిని జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పినట్లు సమాచారం. అంతేకాదు.. కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా పేరు ఎలా మార్చారంటూ నేరుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి వంటి ముఖ్య నేతలను నిలదీస్తున్నారు. పార్టీ మళ్లీ గెలిచి అధికారంలోకి రావాలంటే, తెలంగాణ ఆత్మగౌరవంతో ముడిపడిన టీఆర్ఎస్‌గా మారాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పేరును టీఆర్ఎస్‌గా మార్చాలని కోరుతున్నారు. ఈ అంశాన్ని కార్యకర్తలు బలంగా లేవనెత్తుతుండడంతో పలురువు సీనియర్ నేతలు కూడా వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు, మాజీ మంత్రి కడియం శ్రీహరి లాంటివారు సైతం పార్టీ పేరు మార్పు అనివార్యమని చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు మాత్రం జాతీయ రాజకీయాల్లో పార్టీ క్రియాశీలంగా పనిచేయాలంటే బీఆర్ఎస్‌గా కొనసాగడమే మంచిదని అంటున్నట్లు సమాచారం. కానీ, ఈ చర్చపై పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నుంచి ఎటువంటి స్పందన లేదని, ఈ విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలనే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. పార్టీ ఏర్పాటైన నాటి నుంచి ఉన్న కార్యకర్తలను పట్టించుకోకుండా వలసవచ్చిన వారికి ప్రాధాన్యమిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆలేరుకు చెందిన మహిళా నేత సోలిపురం అరుణా ఉపేందర్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావించారు.

బీఆర్ఎస్ ప్రజల కోసం పనిచేస్తుంది

తెలంగాణ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రతిపక్షంగానూ ప్రజల ఆకాంక్షల కోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ లింగయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఆలోచనలో పడ్డారని, కేసీఆర్ సీఎంగా లేకపోవడాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంపై ఎటువంటి విచారణ అయినా జరుపుకోవచ్చని, అయితే.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీరు అందించాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాలకు బ్రేక్

సంక్రాంతి తర్వాతే మళ్లీ ప్రారంభం

బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాలకు బ్రేక్ పడింది. సంక్రాంతి సందర్భంగా శనివారం నుంచి 16 వరకు ఈ సమావేశాలకు విరామం ఇస్తున్నట్లు ఆ పార్టీ కార్యాలయం వెల్లడించింది. 17 నుంచి సమావేశాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపింది. 16న జరగాల్సిన నల్లగొండ లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని 22న నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

బూమ్‌లోనే రియల్ ఎస్టేట్

2023లో గ్రేటర్‌లో డిసెంబరులోనే అత్యధిక రిజిస్ట్రేషన్లు

» గతేడాదితో పోలిస్తే 15% పెరుగుదల
» వరుస ఎన్నికలతో రియల్ ఎస్టేట్‌లో స్తబ్ధత రావొచ్చన్న అంచనాలు తలకిందులు
» చిన్న ఇళ్లకు 16శాతం తగ్గిన డిమాండ్

హైదరాబాద్ సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, కొత్త ప్రభుత్వం ఏర్పాటు, త్వరలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్ధత రావొచ్చన్న, రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గవచ్చన్న అంచనాలను తలకిందులు చేస్తూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో 2023 సంవత్సరం మొత్తంలో డిసెంబరులోనే అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగాయి. డిసెంబరులో గ్రేటర్ పరిధిలో 7,254 రెసిడెన్షియల్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.758కోట్ల ఆదాయం సమకూరింది. 2022 డిసెంబరుతో పోలిస్తే 2023 డిసెంబరులో రిజిస్ట్రేషన్లలో 15శాతం పెరుగుదల నమోదు కావడం గమనార్హం. నైట్ ఫ్రాంక్ ఇండియా సంస్థ తన నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. డిసెంబరులో గ్రేటర్‌లో రిజిస్ట్రేషన్ అయిన ప్రాపర్టీల మొత్తం విలువ రూ.4,191 కోట్లు అని తెలిపింది. ఇది గత డిసెంబరుతో పోలిస్తే 32% ఎక్కువ. ఇక, 2023సంవత్సరం మొత్తం చూస్తే గ్రేటర్ పరిధిలో 71,912 రెసిడెన్షియల్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ.38,395కోట్లు. డిసెంబరులో గ్రేటర్‌లో జరిగిన రిజిస్ట్రేషన్లలో జిల్లాల వారీగా చూస్తే మేడ్చల్-మల్కాజిగిరిలో 45%, రంగారెడ్డిలో 40% రిజిస్ట్రేషన్లు జరిగాయి. హైదరాబాద్ జిల్లాలో 15శాతం రిజిస్ట్రేషన్లు జరిగాయి.

1000-2000 అడుగుల ఇళ్లే 71%

డిసెంబరులో గ్రేటర్‌లో మొత్తం రిజిస్ట్రేషన్లలో రూ.25లక్షల కంటే తక్కువ విలువ ఆస్తుల వాటా కేవలం 15శాతమే ఉంది. రూ.25లక్షల-రూ.50లక్షల మధ్య విలువ కలిగిన ఆస్తుల వాటా 47శాతం.. కాగా, రూ.75లక్షల నుంచి రూ.కోటి విలువ కలిగిన ఆస్తుల వాటా 9%. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన ఆస్తుల రిజిస్ట్రేషన్ల వాటా 12శాతం. రూ.75లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో పెరుగుదల నమోదైంది. ఇదిలా ఉండగా, డిసెంబర్‌లో రిజిస్ట్రేషన్ అయిన ఆస్తుల్లో 1000-2000 చదరపు అడుగుల పరిధిలోనివే 71% ఉన్నాయి. 1000 చదరపు అడుగుల కన్నా తక్కువ విస్తీర్ణం ఉండే చిన్న ఇళ్లకు డిమాండ్ 16% తగ్గింది. ఇందుకు భిన్నంగా 2వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ఇళ్లు, ఆస్తులకు డిమాండ్ బాగా పెరిగింది.

ప్రాపర్టీ విలువ	మొత్తం రిజిస్ట్రేషన్లలో వాటా
రూ.25లక్షల కంటే తక్కువ	15%
రూ.25 లక్షలు-రూ.50లక్షలు	47%
రూ.50లక్షలు-రూ.75లక్షలు	17%
రూ.75లక్షలు-రూ.కోటి	9%
రూ.కోటి కంటే ఎక్కువ	12%

ప్రోస్టేట్ క్యాన్సర్‌కు దేశీ ప్రమాణాలు

» దేశవ్యాప్తంగా లక్షమందిపై 8 ఏళ్లపాటు అపోలో వైద్యుల అధ్యయనం
» ఫారినర్లకు భిన్నంగా మన ప్రమాణాలు
» వాటినే ఇక అన్ని ఆస్పత్రుల్లో గుర్తిస్తాం
» అపోలో జాయింట్ డైరెక్టర్ సంగీతారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రోస్టేట్ క్యాన్సర్‌ను గుర్తించడానికి చేసే పరీక్ష.. 'పీఎస్ఏ (ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్)'. వయసును బట్టి ఈ పీఎస్ఏ విలువ ఆధారంగా ప్రోస్టేట్ క్యాన్సర్ బారిన పడిందీ లేనిదీ నిర్ధారిస్తారు. అయితే, ఇన్నాళ్లుగా పాశ్చాత్య దేశాల ప్రమాణాల ప్రకారమే ఆ విలువను పరిగణనలోకి తీసుకుంటున్నారు. కానీ, అందుకు భిన్నంగా మన దేశ ప్రమాణాలు ఏమిటో నిర్ధారించి.. ఆ విలువలకు అనుగుణంగా చికిత్స అందించాలని అపోలో ఆస్పత్రి నిర్ణయించింది. ఈ మేరకు దాదాపు ఎనిమిదేళ్లపాటు దేశవ్యాప్తంగా అన్ని వయసులకూ చెందిన లక్ష మందిపై సుదీర్ఘ అధ్యయనం నిర్వహించగా.. దేశీయ ప్రమాణాలు పాశ్చాత్య ప్రమాణాలకు భిన్నంగా ఉన్నట్టు అందులో వెల్లడైందని తెలిపింది. ఇకపై దేశంలో ఉన్న అన్ని అపోలో ఆస్పత్రుల్లో దేశీయ ప్రమాణాల ఆధారంగానే చికిత్సలు అందించనున్నట్టు.. శుక్రవారం అపోలో మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, యూరో-అంకాలజిస్టు డాక్టర్ సంజయ్ అడ్డాల తెలిపారు. కొత్త భారతీయ పీఎస్ఏ ప్రమాణాలు యువకులలో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడంలో తోడ్పడతాయని వివరించారు. తాము నిర్వహించిన ఈ అధ్యయనం భారత దేశంలో ప్రోస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సలో కీలక మార్పులను తీసుకువస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో.. రిఫరెన్స్ విలువలను ఇప్పటికే మార్చామని, రానున్న మూడు నెలలలో దక్షిణాదిన ఉన్న అన్ని అపోలో ఆస్పత్రుల్లో ఈ బెంచ్ మార్కింగ్‌ను దశలవారీగా మారుస్తామని తెలిపారు. అపోలోలో సరికొత్త బీకే 5000 అల్ట్రా సౌండ్ సిస్టంను అందుబాటులోకి తెచ్చామని, ఇది ప్రోస్టేట్ క్యాన్సర్‌ను గుర్తించడంలో అత్యంత అధునాతన విధానమని చెప్పారు.

ఇవీ దేశీ ప్రమాణాలు

పాశ్చాత్య ప్రమాణాల ప్రకారం.. ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ) విలువ 41-50 వయసువారిలో 2.5లోపు ఉండాలి. అంతకు వించి ఉంటే అసాధారణం కింద లెక్క. అదే అపోలో కొత్తగా నిర్ధారించిన ప్రమాణాల ప్రకారం 1.7 లోపే ఉండాలి. అయితే.. కొందరిలో ప్రోస్టేట్ క్యాన్సర్ లేకున్నా ఇతర కారణాల వల్ల పీఎస్ఏ ఎక్కువగా ఉంటుంది. సమస్య ఏమిటన్నది వైద్యులు మరికొన్ని పరీక్షల ద్వారా నిర్ధారిస్తారు.

వయసు	పీఎస్ఏ (పాశ్చాత్య)	పీఎస్ఏ (భారతీయ)
40లోపు	వర్తించదు (ఎన్ఏ)	1.4 కంటే ఎక్కువ
41-50	2.5 కంటే ఎక్కువ	1.7 కంటే ఎక్కువ
51-60	3.5 కంటే ఎక్కువ	3.1 కంటే ఎక్కువ
61-70	4.5 కంటే ఎక్కువ	5.8 కంటే ఎక్కువ
71-80	6.5 కంటే ఎక్కువ	8.82 కంటే ఎక్కువ
80పైన	వర్తించదు(ఎన్ఏ)	11.3 కంటే ఎక్కువ



అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అజ్మీర్ దర్గాకు శుక్రవారం పవిత్ర చాదర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పంపారు. ఈ సుప్రసిద్ధ దర్గాకు ఏటా రాష్ట్ర ప్రభుత్వం చాదర్‌ను పంపడం ఆనవాయితీగా వస్తోంది. దాన్ని అనుసరించి సీఎం రేవంత్‌రెడ్డి పంపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీగా మహేశ్ దత్

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ(టీఎస్ఎండీసీ) వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పరిశ్రమలు, వాణిజ్యం, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి బెనహర్ మహేశ్ దత్ ఎక్కాకు అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న జి.మల్సూర్‌ను బదిలీ చేసి.. ఆయన్ను పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా నియమించారు.

తెలంగాణ భవన్‌లో వివేకానంద జయంతి వేడుక

న్యూఢిల్లీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): భారత దేశ ఔన్నత్యాన్ని స్వామి వివేకానంద ప్రపంచానికి చాటిచెప్పారని తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి, పొన్నం ప్రభాకర్ అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ వివేకానంద చరిత్రను తెలుసుకోవాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని తెలంగాణభవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో వివేకానంద చిత్రపటానికి మంత్రులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వివేకానంద ప్రపంచనాయకుడు అని కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ దీప్‌దాస్ మున్షీ అన్నారు.

రూ.2000 కోట్ల అప్పు.. ఆర్బీఐకి ఇండెంటు

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన భరోసాతో చివరి త్రైమాసికంలో అప్పు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఒకేసారి రూ.2000 కోట్ల రుణాన్ని తీసుకోబోతోంది. దీనికి సంబంధించి సెక్యూరిటీ బాండ్లను విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల 16న నిర్వహించే ఈ-వేలంలో పాల్గొని ఈ అప్పును తీసుకోనుంది. చివరి త్రైమాసికంలో అప్పు పుడుతుందా లేదా అన్న సందిగ్ధత నెలకొన్న నేపథ్యంలో ఇటీవలే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనుమతి ఇచ్చింది. రూ.9000 కోట్ల అప్పు తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ మొత్తం నుంచి రూ.2000 కోట్ల అప్పు తీసుకోవడానికి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐకి ఇండెంటు పెట్టింది.

నెల రోజుల పాలన భేష్: కోదండరాం

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నెల రోజుల పాలన బాగుందంటూ టీజేఎస్ అధినేత కోదండరాం కితాబునిచ్చారు. రాష్ట్రంలో వచ్చినట్లుగానే కేంద్రంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవర్తన సామాన్య జనానికీ నచ్చుతోందని, ఆయన ప్రజలతో కలిసిపోయి పని చేస్తున్నారని మెచ్చుకున్నారు. వేతనాలు సకాలంలో వస్తుండడంతో ఉద్యోగులూ సంతోషంగా ఉన్నారని, అన్ని శాఖలపైనా సమీక్షలు చేస్తూ మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విభజన హామీల అమలులో కేంద్రం జాప్యం చేస్తోందన్నారు. తెలంగాణపై కేంద్రం చూపిస్తున్న వివక్షతను ఎత్తి చూపేందుకు రాష్ట్ర స్థాయి సదస్సును ఈ నెల 21న ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అధికారికంగా జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతి

కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సంవత్సరం జనవరి 16న జయంతి, జూలై 28న వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ) ఇన్‌చార్జి ఎం.రఘునందన్‌రావు శుక్రవారం జారీ చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ)ని నోడల్ ఏజెన్సీగా నియమించింది.

జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ రాజీనామా

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జెన్‌కో డైరెక్టర్(హెచ్‌ఆర్) ఎస్. అశోక్‌కుమార్ తన పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. నియామకాలకు సంబంధించిన కుంభకోణంపై ప్రభుత్వం సమగ్ర నివేదికకు ఆదేశించిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి జెన్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీని కలిసేందుకు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అశోక్ రాజీనామా లేఖ సమర్పించి వెళ్లిపోయారు. జెన్‌కోలో నియామకాలన్నీ హెచ్‌ఆర్ డైరెక్టర్ పర్యవేక్షణలోనే జరుగుతాయి. అయితే, మాజీ సీఎం మేనల్లుడి భార్యకు 2017లో ఉద్యోగం ఇచ్చారని, ఇవేకాక జెన్‌కోలో చాలా అడ్డగోలు నియామకాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అశోక్‌కుమార్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎస్ఎల్‌బీసీ పనులు వేగవంతం చేయండి

▸▸ ఏడాదిలోగా కాలువల మరమ్మతు పూర్తవ్వాలి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఏపీ పాలనలోనే ఎస్ఎల్‌బీసీ కాలువల పనులు పూర్తయినా, పదేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో పూడిక పెరిగిందన్నారు. కాలువల్లో బెడ్, సైడ్ లైనింగ్ పనులను ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే, లక్ష ఎకరాలకు సాగునీరిచ్చే ఉదయసముద్రం -బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల పథకం, కాలువల పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి సచివాలయంలో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ పాలనలో నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందని ఉత్తమ్ ఆరోపించారు. మెజారిటీ పనులు పూర్తయిన ప్రాజెక్టులను సైతం పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం కూడా సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు రూ.100 కోట్లు, పనులకు రూ.100 కోట్లను త్వరితగతిన విడుదల చేస్తామని, అధికారులు అవిశ్రాంతంగా శ్రమించి ఈ ఏడాదిలోనే 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



మంత్రి ఎవరు..!! ఆయనా... ఈయనా ?

▸▸ ఆర్ అండ్ బీ కార్యాలయంలో విచిత్రం

ఇదేంటి.. రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కదా..!! ఇంకా వేముల ప్రశాంత్ రెడ్డి పేరే ఉందేంటి ఇక్కడ? అని ఆశ్చర్యపోకండి. సాక్షాత్తూ ఆర్ అండ్ బీ శాఖ రాష్ట్ర కార్యాలయంలోని విచిత్రమిది. ఆ శాఖ కార్యాలయ భవనం మొదటి అంతస్తులోని 101వ నెంబర్ గదికి ఉన్న నేమ్ బోర్డు ఇది. మాజీ మంత్రి వేములకు అప్పట్లో ఈ గదిని కేటాయించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ సర్కారు ఏర్పడి మంత్రులు మారి నెల రోజులు దాటినా ఆ శాఖ సిబ్బంది మాత్రం ఇంకా మేలుకోలేదు. నేమ్ బోర్డును మార్చకుండా వదిలేశారు. ఆ బోర్డును చూసిన వారంతా అసలు మంత్రి ఎవరు ? అని చర్చించుకుంటూ నవ్వుకుంటున్నారు..!!

- హైదరాబాద్, ఆంధ్రజ్యోతి

వైటీపీఎస్‌ను నామినేషన్‌పై ఎందుకిచ్చారు?

టెండర్లు ఎందుకు పిలవలేదు? పనుల ఆలస్యానికి కారకులెవరు?

అధికారులను నిలదీసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పోటీ బిడ్డింగ్‌లో టెండర్లు పిలవకుండా నామినేషన్ పద్ధతిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీఎస్) పనులను ఏ విధంగా బీహెచ్ఈఎల్‌కు కట్టబెట్టారని అధికారులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. యాదాద్రి నిర్మాణానికి జెన్‌కో రూపొందించిన అంచనాలు, బీహెచ్ఈఎల్ కోట్ చేసిన రేటు, ధరల విషయంలో బీహెచ్ఈఎల్‌తో జరిగిన సంప్రదింపులు, ఒప్పందం విలువ వంటి అంశాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీని ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో యాదాద్రి థర్మల్‌పై బీహెచ్ఈఎల్‌తో పాటు జెన్‌కో అధికారులతో భట్టి సమీక్ష చేశారు. యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం నిర్మాణంలో ఇంత జాప్యానికి కారకులెవరు? అని అధికారులను భట్టి ప్రశ్నించారు. ఒప్పందం ప్రకారం 2020 అక్టోబరు నాటికి రెండు యూనిట్లు, 2021 అక్టోబరు నాటికి మరో మూడు యూనిట్లు పూర్తి చేసుకొని మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించాల్సి ఉండగా, పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలేమిటని నిలదీశారు. పర్యావరణ అనుమతులు,



యాదాద్రి థర్మల్‌పై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

కేసులు, కరోనా వల్ల పనులు ముందుకు కదల్లేదని బీహెచ్ఈఎల్ అధికారులు గుర్తు చేశారు. యాదాద్రికి రెండోదశ పర్యావరణ అనుమతి 2024 ఏప్రిల్ వరకు లభిస్తే... 2024 సెప్టెంబరు దాకా రెండు యూనిట్లు, 2024 డిసెంబరు వరకు మరో రెండు యూనిట్లు, 2025 మే నెల నాటికి ఒక యూనిట్‌ను విద్యుదుత్పత్తి కోసం అందుబాటులోకి తెస్తామని బీహెచ్ఈఎల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. యాదాద్రి పవర్ ప్లాంటు నిర్మాణానికి రూ.34,500 కోట్ల అంచనాలతో 2015 జూన్ 6న బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం చేసుకోగా, 2017 అక్టోబరులో వర్క్ ఆర్డర్ జారీ చేశారని, ఈ అగ్రిమెంట్ ప్రకారం 2021 నాటికి పనులన్నీ ఎందుకు పూర్తి కాలేదని, ఇంకా విద్యుదుత్పత్తి ఎందుకు ప్రారంభం కాలేదని భట్టి ప్రశ్నించారు. రూ.34,500 కోట్ల పనుల్లో బీహెచ్ఈఎల్‌కు అప్పగించిన పనులు విలువ ఎంత? అని మంత్రి ప్రశ్నించగా... బీహెచ్ఈఎల్‌కు రూ. 20,444 కోట్లు విలువ చేసే పనులు అప్పగించారని, మిగిలిన పనులను జెన్‌కో ఇతర సంస్థలు చేపట్టాయని బీహెచ్ఈఎల్ అధికారులు వివరించారు. తమకు ఇచ్చిన పనుల్లో రూ.15,860 కోట్ల పనులు పూర్తి చేయగా, రూ.14,400 కోట్ల చెల్లింపులు చేశారని వెల్లడించారు. రూ.1167 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డుకు వేళాయె!

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టుకు వెళ్లింది. దీంతో న్యాయస్థానం తీర్పు అనంతరం దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

గ్రూప్-2పైనా సత్వరమే నిర్ణయం..

గ్రూప్-2 పరీక్ష విషయంలోనూ కొత్త బోర్డు ఏర్పాటయ్యాక వేగంగా నిర్ణయం తీసుకునే అవకాశముంది. షెడ్యూలు ప్రకారం గ్రూప్-2 పరీక్ష ఈ నెల 6, 7 తేదీల్లో జరగాల్సి ఉండగా.. పేపర్ లీకేజీ ఆరోపణలతో అప్రతిష్ఠపాలైన పాత బోర్డుతో నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త బోర్డులోనే నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే గత ప్రభుత్వం 783 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో నోటిఫికేషన్ ఇచ్చి అదనపు పోస్టులకూ దరఖాస్తులు ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం. ఇక టీఎస్‌పీఎస్సీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత ప్రభుత్వం తొలిసారి గ్రూప్-3 పరీక్షల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో 1365 ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 డిసెంబరులో విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ఉద్యోగాలకు 2023 ఫిబ్రవరి 23తో దరఖాస్తుల గడువు పూర్తయింది. వేలాదిమంది దరఖాస్తు చేసుకున్నారు. దీనిపైనా కొత్త ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇక గ్రూప్-4 కింద 8039 పోస్టులకు పరీక్షలు పూర్తయినా ఫలితాలను ఇంకా వెల్లడించలేదు. దీనిపై కూడా కొత్త కమిషన్ సత్వరమే నిర్ణయం తీసుకునే అవకాశముంది. గ్రూప్స్ పరీక్షల అనంతరం ఇతర పోస్టుల భర్తీలపైనా టీఎస్‌పీఎస్సీ దృష్టి సారించనుంది.

చైర్మన్, సభ్యుల దరఖాస్తుకు ఇవీ అర్హతలు

టీఎస్‌పీఎస్సీ బోర్డులో చైర్మన్‌తోపాటు 10 మంది సభ్యులను నియమించనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. దరఖాస్తు చేసుకునేవారికి ఉండాల్సిన అర్హతలను కూడా తెలిపింది. బోర్డులో సగం మంది సభ్యులను ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అఖిలభారత సర్వీసుల్లో పనిచేసినవారు, రాష్ట్రంలో ఉన్నతస్థాయిలో పనిచేసిన వారితో భర్తీ చేయను



న్నారు. మరో సగం మందిని న్యాయ, సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ సైన్స్ అకాడమిక్స్ రంగాల్లో నిష్ణాతులను నియమించనున్నారు. కొత్తగా ఎంపికైనవారు ఆయా పోస్టుల్లో ఆరేళ్లపాటు కొనసాగనున్నారు. ఇదిలా ఉండగా.. టీఎస్‌పీఎస్సీ మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ శుక్రవారం రాజీనామా చేశారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. గత పాలకవర్గంలో చైర్మన్‌తో పాటు ఆరుగురు సభ్యులు ఉండగా.. ఇప్పటివరకు చైర్మన్‌తోపాటు ఐదుగురు సభ్యులు రాజీనామా చేసినట్లయింది. మరో సభ్యురాలు కోట్ల అరుణకుమారి ఇంకా కొనసాగుతున్నారు.

నేడు సోనియాతో సీఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల పర్యటన నిమిత్తం సీఎం రేవంత్ శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. పర్యటనలో భాగంగా శనివారం ఆయన సోనియాగాంధీతో భేటీ కానున్నారు. తెలంగాణ నుంచి సోనియా పోటీ చేయాలంటూ ఇటీవల టీపీసీసీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఆ వివరాలను ఆమెకు రేవంత్ వివరించే అవకాశం ఉంది. అలాగే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీపై అధిష్ఠానంతో చర్చించనున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మణిపూర్‌లో 14న ప్రారంభమయ్యే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొననున్నారు.

పెట్టుబడుల కోసం దావోస్‌కు

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఎనిమిది మంది బృందం వెళ్లనుంది. వైద్యం, రవాణా, తయారీ, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, కృత్రిమ మేధ (ఏఐ) సహా పలు స్టార్టప్ రంగాలకు సంబంధించిన విషయాలను అక్కడ నిర్వహించే ప్రత్యేక చర్చా గోష్ఠిలో పాల్గొని వివరించనున్నారు. ప్రముఖ కంపెనీల వ్యవస్థాపకులు, సీఈవోలతో భేటీ అయి తెలంగాణలో ఉన్న వనరులు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం వరకూ సీఎం రేవంత్ దావోస్‌లో ఉంటారు. అక్కడి నుంచి లండన్ వెళతారు. అక్కడా పలు కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, ప్రముఖ కంపెనీల వ్యవస్థాపకులు, కొంతమంది సీఈవోలతో సమావేశంకానున్నారు. అక్కడున్న తెలుగు వారితోనూ ప్రత్యేకంగా భేటీ కానున్నారు. కొన్ని కంపెనీలతో పెట్టుబడులను రాష్ట్రంలో పెట్టే విధంగా చూడాలని కోరనున్నట్టు సమాచారం. అనంతరం, 20వ తేదీన బయలుదేరి 21న రాష్ట్రానికి రానున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా విదేశీ పర్యటనకు వెళుతున్న రేవంత్ రెడ్డి.. దాదాపు వారంపాటు రెండు దేశాల్లో బిజీబిజీగా గడపనున్నారు. అలాగే, జనవరిలో స్విట్జర్లాండ్‌లో నిర్వహిస్తున్న 54వ ప్రపంచ ఆర్థిక సదస్సుకు కూడా ఆహ్వానం అందింది.

సచివాలయంలో బదిలీలకు సిద్ధం!

▸▸ శాఖల వారీగా వివరాల సేకరణ

▸▸ ఏళ్లతరబడి ఒకే చోట ఉన్న వారిపై దృష్టి

▸▸ 80 శాతం ఉద్యోగులకు స్థానచలనం?

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సచివాలయంలో దీర్ఘకాలంగా ఒకే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులకు స్థానచలనం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పాలనకు గుండెకాయ లాంటి సచివాలయంలో పదేళ్లుగా బదిలీల్లేవు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకటి రెండు సార్లు గత ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా, బదిలీలు చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజాపాలన, ప్రజాప్రభుత్వం అంటూ అన్ని శాఖల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సచివాలయంలో ఏళ్ల తరబడి ఒకే శాఖలో పాతుకుపోయిన ఉద్యోగులను బదిలీ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఆయా శాఖల్లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న వారి వివరాలు పంపాలని సాధారణ పరిపాలనా శాఖ ఇప్పటికే అన్ని శాఖలను కోరింది. సచివాలయ కార్యాలయ నిబంధనల ప్రకారం ఆరేళ్లు ఒకే విభాగంలో పని చేసిన ఉద్యోగులకు స్థానచలనం కల్పించాలి. ప్రస్తుతం సచివాలయంలో 32 శాఖల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్‌వో), సెక్షన్ ఆఫీసర్ (ఎస్‌వో) స్థాయి నుంచి అదనపు కార్యదర్శి హోదా వరకు బదిలీలు చేయనున్నారు. 80 శాతానికి పైగా ఉద్యోగులు బదిలీ కానున్నట్లు సమాచారం. ప్రస్తుతం సచివాలయంలో సుమారు 600 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

కీలక శాఖలను వీడతారా? లేదా?

కొన్ని కీలక శాఖల్లో తిష్ట వేసిన ఉద్యోగులు అక్కడి నుంచి ఇతర శాఖలకు వెళ్లేందుకు ఇష్టపడరు. రాజకీయ నాయకుల అండతో అదే స్థానంలో కొనసాగేందుకు పైరవీలు చేసుకుంటారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో పదేళ్లుగా రెవెన్యూ, మునిసిపల్ వంటి కీలక శాఖల్లో పని చేసిన ఉద్యోగులు ఇతర శాఖలకు వెళ్తారా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగరాజు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా ప్రాధాన్య శాఖల్లో పని చేసిన ఉద్యోగులను ఇతర శాఖలకు మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుటుందన్నారు. ఫోకల్, నాన్‌ఫోకల్ అనేదాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని బదిలీలు చేపట్టాలని ఆకాంక్షించారు.

సాగర్‌పై కేంద్రం భేటీ 17కు వాయిదా

▸▸ సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్ణయం

▸▸ కృష్ణాబోర్డుకు నిధులు విడుదల చేసిన ఏపీ

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుతో పాటు 15 కాంపొనెంట్లను కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) చేతికి అప్పగించాలని కోరుతూ ఈ నెల 15వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ తెలుగు రాష్ట్రాలతో నిర్వహించ తలపెట్టిన సమావేశం సంక్రాంతి పండుగ కారణంగా ఈ నెల 17వ తేదీకి వాయిదా పడింది. 17న న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో తెలుగు రాష్ట్రాల సీఎస్‌లతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేవశ్రీ ముఖర్జీ సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాలని కోరుతూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్రం లేఖ రాసిన విషయం విదితమే. ఈ సమావేశంలో శ్రీశైలం, సాగర్ డ్యామ్‌ల ఆపరేషనల్ ప్రొటోకాల్‌తో పాటు 15 కాంపొనెంట్లను బోర్డు చేతికి అప్పగించడం, సకాలంలో కృష్ణాబోర్డుకు నిధుల విడుదల వంటి అంశాలపై చర్చించనున్నారు. గత ఏడాది నవంబరు 29వ తేదీ అర్ధరాత్రి ఏపీ వైపు ఉన్న సాగర్ డ్యామ్ గేట్లను ఆ రాష్ట్ర యంత్రాంగం పోలీసుల సహాయంతో స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. దీనిని ఒప్పుకోనేది లేదని బోర్డుకు తెలంగాణ తేల్చి చెప్పింది. దాంతో ఈ నెల 8వ తేదీన కృష్ణాబోర్డు తాత్కాలిక నియంత్రణలోకి సాగర్ వెళ్లిపోయింది. 17వ తేదీన జరిగే సమావేశానికి తెలుగు రాష్ట్రాల సీఎస్‌లు, కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) చైర్మన్, నీటిపారుదల శాఖ కార్యదర్శులు, ఈఎన్‌సీలతో పాటు సీఆర్‌పీఎఫ్ డీజీ హాజరుకానున్నారు. మరోవైపు సమావేశం నేపథ్యంలో కృష్ణాబోర్డుకు రూ.3.35 కోట్లను ఏపీ విడుదల చేసింది.

ఔటర్‌లో చీటర్స్!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారు. ఔటర్‌లో తాను కోల్పోయిన భూమితో పాటు భూమితోపాటు తనకున్న మరికొంత భూమిని తాకట్టు పెట్టి ఈ రుణం తీసుకున్నారు. అలాగే, మార్టిగేజ్ డీడ్ 7209/2015తో మాసబ్ ట్యాంక్‌లోని ఆంధ్రా బ్యాంకులో రూ.3 కోట్ల రుణం పొందారు. ఆ తర్వాత కొంత కాలానికి ఆయా బ్యాంకుల్లో రుణ బాకీలను తీర్చేశారు. ఇక, మార్టిగేజ్ డీడ్ నంబర్లు 363/2012, 3273/2016 పేరిట మహ్మద్ బషీర్ అహ్మద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రెండుసార్లు రూ.37.68 లక్షల రుణం తీసుకున్నారు. కొంత కాలానికి ఆయన కూడా సదరు రుణ బాకీలను తిరిగి చెల్లించేశారు. ఇక, మార్టిగేజ్ డీడ్లు 1549/2016, 3188/2018 పేరిట నోముల నవీన్ ప్రకాశ్ ఘట్‌కేసర్‌లోని యూనియన్ బ్యాంక్, జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌ల్లో రూ.61.50 లక్షల రుణం పొందారు. అలాగే మార్టిగేజ్ డీడ్ 7400/2016తో డీసీబీ బ్యాంకులో రూ.18 లక్షలు, మార్టిగేజ్ డీడ్ 4231/2019తో జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో రూ.25.77 లక్షల రుణాన్ని నోముల సంపత్‌కుమార్ తీసుకున్నారు. జాతీయ బ్యాంకుల్లో రుణాన్ని తక్కువ మొత్తంలో ఇస్తుండడంతో యూనియన్ బ్యాంక్‌లో తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేశారు. అవే మార్టిగేజ్ డీడ్‌లతో ప్రైవేటు సంస్థల్లో తిరిగి రుణాలు తీసుకున్నారు. వాటిని ఇప్పటికీ తిరిగి చెల్లించలేదు. మరికొందరు అయితే పరిహారం తీసుకున్న భూమితో క్రయవిక్రయాలు కూడా జరుపుతున్నారు. ఉదాహరణకు, సర్వే నంబర్ 580లో 726 చదరపు గజాల స్థలాన్ని కె.బాల్‌రెడ్డి, రాంరెడ్డి తదితర ఎనిమిదిమంది కుటుంబ సభ్యులు ఔటర్‌కు ఇచ్చేశారు. పరిహారం తీసుకున్నారు. కానీ, అదే భూమిని 1549/2018 డాక్యుమెంట్ నంబర్‌తో వారు ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్నపూర్ణ ఇండస్ట్రీస్ నిర్వహకులకు విక్రయించేశారు. ఔటర్‌కు సేకరించిన భూములను స్వాధీనం చేసుకోవడంలో సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని, ఈ ఆర్థిక అక్రమాలకు అదే కారణమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఔటర్‌కు సేకరించిన స్థలంలో ఇప్పటికే అనేక నిర్మాణాలు వెలిశాయి. మరికొన్ని ఇప్పటికీ యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిజానికి, ఆ భూములు సేకరించడానికి కారణమైన సర్వీస్ రోడ్డు నిర్మాణంలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవటంతో పాటు, సేకరించిన స్థలాన్ని హెచ్ఎండీఏ స్వాధీనం చేసుకుని సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



జంక్షన్ నిర్మించాల్సిన స్థలంలో వెలసిన నిర్మాణాలు

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్‌లో ఔటర్ కోసం సేకరించిన భూమిని స్వాధీనం చేసుకోవటంలో తాత్సారం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం సేకరించిన స్థలానికి రుణాలు పొందటం, క్రయ విక్రయాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. హెచ్ఎండీఏ కమిషనర్‌ను కలిసి ఔటర్ స్థల సేకరణలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరాం.



- వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు

లబ్ధిదారుల ఎంపిక గ్రామంలోనే..

(మొదటిపేజీ తరువాయి)

మళ్లీ నిర్వహించి అక్కడే జాబితాను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. తద్వారా దరఖాస్తు ప్రక్రియ చేపట్టిన చోటే.. లబ్ధిదారుల ఎంపిక కూడా జరగనుంది. డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు, పట్టణాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని 16,392 గ్రామపంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల నుంచి మొత్తం1,25,84,383 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఐదు గ్యారెంటీల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, ఇతర పథకాల కోసం 19,92,747 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తవగానే ఆయా పథకాలకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని? వాటిలో అర్హులు ఎంతమంది? అనర్హులు ఎవరు? అనే విషయాలను క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా తేల్చి.. జాబితా రూపొందించనున్నారు. అనంతరం ఆయా జాబితాలను ఆయా గ్రామాలు, మునిసిపాలిటీలకు పంపనున్నారు. వాటిని ఆయా కార్యాలయాల్లో ప్రదర్శించడంతోపాటు గ్రామ, వార్డు స్థాయి సభల్లో పెట్టి చర్చించనున్నారు. ఆయా జాబితాల్లో అనర్హులు ఎవరైనా ఉన్నారన్న ఫిర్యాదులు అందితే.. ఆ పేర్లను అక్కడిక్కడే తొలగిస్తారు. జాబితాలో చోటు దక్కని అర్హులు ఎవరైనా ఉండి, అక్కడే చెప్పుకొంటే అక్కడికక్కడే వారి పేర్లను జాబితాలో చేర్చేలా కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది.

5 గ్యారెంటీలపై యాక్షన్‌ప్లాన్

▸▸ క్షేత్రస్థాయిలో దరఖాస్తులు పరిశీలించండి: భట్టి, దుద్దిళ్ల

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో భాగంగా ఐదు గ్యారెంటీల అమలుకు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలనకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజాపాలనపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉప సంఘం శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా సమావేశానికి ఈ హాజరు కావాల్సి ఉన్నా.. ఇతర కార్యక్రమాల కారణంగా రాలేదు. ఈ సందర్భంగా పలు అంశాలపై భట్టి, శ్రీధర్‌బాబు ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రజాపాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? డేటా ఎంట్రీ ఎంత వరకు వచ్చింది? ఏయే గ్యారెంటీకి ఎన్ని అభ్యర్థనలు వచ్చాయి? వంటి అంశాలపై ఆరా తీశారు. సీజీజీ, ఐటీ శాఖలు సమష్టిగా పని చేసి డేటా ఎంట్రీలో డూప్లికేషన్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయా గ్యారెంటీలకు ఎవరైనా వేర్వేరు దరఖాస్తులు సమర్పించి ఉంటే.. ఒకటిగానే పరిగణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో అర్హులైన లబ్ధిదారులనే ఎంపిక చేయాలని సూచించారు. ప్రజాపాలన గ్యారెంటీల అమలు కోసం ఓటీపీ చెప్పాలంటూ సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్లకు ప్రజలెవరూ స్పందించొద్దని కోరారు. దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతాల వివరాలే అడగలేదని, ప్రజాపాలన దరఖాస్తులకు, సైబర్ నేరాలకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ స్పందనను చూసి ఓర్వలేకనే కొందరు దురుద్దేశపూర్వకంగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మంత్రులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానమిచ్చారు. ప్రజాపాలనలో 1.25కోట్ల దరఖాస్తులు వచ్చాయని, ఆన్‌లైన్ ప్రక్రియ 90శాతం మేర పూర్తయిందని వివరించారు.

'బీఆర్ఎస్'కు ఇంకా జ్ఞానోదయం కాలేదు

▸▸ ప్రచారం తప్ప అభివృద్ధి చేయలేదు

▸▸ వారికి లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎద్దేవాచేశారు. ఓటమిని అంగీకరించే పరిస్థితిలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లేరన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం.. అభివృద్ధి చేశామంటూ ప్రచారం చేసుకోవడం తప్ప పనులు ఏమీ చేయలేదని ఆరోపించారు. మిషన్ భగీరథ పెద్ద స్కామ్ అని, కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరమని ఆరోపించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు అంశం చర్చకు రాకుండా ఉండేందుకే గత ప్రభుత్వం దళితబంధును తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. ఎస్సీలనూ ఆ ప్రభుత్వం నిండా ముంచిందని, అందుకే ఆ వర్గాలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాయన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావన్నారు

రూ.6 కోట్ల విలువైన వజ్రాలు పట్టివేత

- రూ.98.36 లక్షల నగదు కూడా
- శంషాబాద్ విమానాశ్రయంలో స్వాధీనం

శంషాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తీసుకొచ్చిన రూ.6.03 కోట్ల విలువైన వజ్రాలను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పట్టుకున్నారు. అధికారుల కథనం మేరకు.. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ప్రయాణికులు శుక్రవారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ముందస్తు సమాచారంతో వారిని అడ్డుకున్న అధికారులు తనిఖీలు చేశారు. వారి బ్యాగుల్లో 5569.64 క్యారెట్ల వజ్రాలను గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. అలాగే, రూ.98.36 లక్షలు విలువైన విదేశీ, స్వదేశీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కాగా, సీజ్ చేసిన వజ్రాల విలువ దాదాపు రూ.6.03 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

ఐపీఎస్ నవీన్‌కుమార్ కుమారుడిపై క్రిమినల్ కేసు

- మాజీ ఐఏఎస్ భన్వర్‌లాల్ భార్య ఫిర్యాదుతో చర్యలు
- అదుపులోకి తీసుకుని.. నోటీసులిచ్చిన పోలీసులు

బంజారాహిల్స్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ కుమారుడు సాహిత్ భట్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. మాజీ ఐఏఎస్ అధికారి భన్వర్‌లాల్ సతీమణి మనీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. మాజీ ఐఏఎస్ భన్వర్ లాల్, ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ మధ్య తలెత్తిన ఇంటి వివాదంపై సీసీఎస్ అధికారులు విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. భన్వర్‌లాల్ సతీమణి మనీలాల్ ఈ నెల 11న తమ ఇంటికి మరమ్మతులు చేయిస్తుండగా.. ఇద్దరు బౌన్సర్లతో కలిసి సాహిత్ భట్ ఆ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. దాదాపు గంట సేపు మనీలాల్‌ను ఓ గదిలో నిర్బంధించి ఆమెను బెదిరించాడు. ఈ మేరకు మనీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాహిత్ భట్, ఇద్దరు బౌన్సర్లపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళ్లి సాహిత్ భట్‌ను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఎప్పుడు పిలిచినా విచారణకు రావాలని స్పష్టం చేస్తూ 41 సీఆర్‌పీసీ కింద నోటీసు ఇచ్చి వదిలేశారు.

పులుల మృత్యువాతలో.. ఇద్దరికి రిమాండ్

కాగజ్‌నగర్/సిర్పూరు/(టి), జనవరి 12: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం దరిగాం అటవీ ప్రాంతంలో పులుల మృత్యువాతకు కారణమైన ఇద్దరిని శుక్రవారం అటవీశాఖ అధికారులు సిర్పూరు(టి) మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాంకిడి మండలం రెంగారీట్, సర్కపల్లి గ్రామాలకు చెందిన ఆత్రం జలపతి(26), కోవగంగు(25)లను ప్రధాన సూత్రధారులుగా పేర్కొంటూ కోర్టుకు అటవీ అధికారులు ఆధారాలను సమర్పించారు. అనంతరం వీరిని రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

తిరుమల ఘాట్‌లో డ్రోన్ కలకలం

- వీడియో చిత్రీకరించిన హరియాణా భక్తుడు

తిరుమల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా హరియాణాకు చెందిన ఓ భక్తుడు డ్రోన్ కెమెరాతో తిరుమలకు రావడమే కాకుండా మొదటి ఘాట్‌రోడ్డులో డ్రోన్‌తో వీడియో తీయడం కలకలం సృష్టించింది. హరియాణాకు చెందిన దినేష్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం తిరుమలకు వచ్చాడు. శ్రీవారి దర్శనం ముగించుకుని శుక్రవారం మధ్యాహ్నం కారులో తిరుగు ప్రయాణమయ్యారు. మొదటి ఘాట్‌రోడ్డులోని 53వ మలుపు వద్ద కారు ఆపి డ్రోన్ కెమెరాను పైకి ఎగరవేసి వీడియో తీశాడు. మీడియా ద్వారా సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు అతన్ని అలిపిరిలో అదుపులోకి తీసుకుని తిరుమల పోలీసులకు అప్పగించారు. డ్రోన్ ఎలా తీసుకువచ్చారు, దేనికోసం తీసుకువచ్చారు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, దినేష్ ఆర్మీలో ఎస్పీ స్థాయి అధికారి కావడంతో వివరణ తీసుకుంటున్నారు. తనకు నిబంధనలు తెలియకపోవడంతోనే డ్రోన్‌ను వినియోగించినట్టు దినేష్ చెప్పినట్టు తెలిసింది. కాగా.. భద్రతా కారణాలతో పాటు ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం డ్రోన్‌ను ఎగరవేయడాన్ని టీటీడీ కొన్నేళ్ల క్రితమే నిషేధించింది. నిబంధనలపై అవగాహన లేని వ్యక్తి ఎగురవేసిన తేలికపాటి ప్లాస్టిక్ డ్రోన్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

నేటి నుంచి అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

- విదేశీ కైట్ ప్లేయర్లను స్వాగతించిన పర్యాటక శాఖ

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా నిర్వహించే అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు వివిధ దేశాల కైట్ ప్లేయర్ ప్రతినిధులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇండోనేషియా, స్విట్జర్లాండ్ ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయ్‌లాండ్, కొరియా, పిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్ తదితర దేశాల నుంచి 40 మంది కైట్ ప్లేయర్స్ ఈ అంతర్జాతీయ పతంగుల వేడుకల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు రోజూ ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు వేడుకలు జరగనున్నాయి. ఇందుకు పర్యాటక శాఖ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. సుమారు 400 రకాల స్వీట్లతో ఫుడ్‌కోర్టును, హస్తకళలు, చేనేత వస్త్ర ప్రదర్శన కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు.

ఖైదీలకు సెల్‌ఫోన్లు నిషేధం.. ఫోన్ బాక్సులే

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలు అధికారుల వివరణ

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైల్లో ఖైదీలు సెల్‌ఫోన్లు వాడటంపై నిషేధం ఉందని, ఫోన్ బాక్సులే వారికి అందుబాటులో ఉంటాయని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం పర్యవేక్షణాధికారి కళాసాగర్ శుక్రవారం ఓ ప్రకటన చేశారు. 'ఓపెన్‌గా వింటా..!' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన కథనం జైళ్ల శాఖలో తీవ్ర చర్చనీయాంశం కావడంతో ఈ మేరకు స్పందించారు. 'ఓపెన్ జైల్లో సెల్‌ఫోన్లు నిషేధం. ఖైదీలు తమ కుటుంబీకులతో మాట్లాడేందుకు ప్రత్యేకంగా నాలుగు టెలిఫోన్ బాక్సులు ఏర్పాటు చేశాం. అధికారుల పర్యవేక్షణలో ఖైదీలు వాటిని ఉపయోగించుకునే అవకాశం కల్పించాం. ఖైదీలకు సెల్‌ఫోన్ వాడాల్సిన అవసరం లేదు' అని పేర్కొన్నారు. ఇక, జైలులోని ఇద్దరు మహిళా అధికారుల మాటలను ఓ ఖైదీ సాయంతో సెల్‌ఫోన్ ద్వారా ఓ అధికారి రహస్యంగా వినడంపై అందిన ఫిర్యాదును జైళ్ల శాఖ డీజీ తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనతోపాటు ఇప్పటిదాకా జైళ్ల శాఖ పరిధిలో మహిళా సిబ్బంది, ఖైదీలు వేధింపులు ఎదుర్కొన్న ఘటనలపై ఆరా తీస్తున్నారు.

ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై హైకోర్టు స్టే

- ఫలించిన రాయిగిరి నిర్వాసితుల న్యాయపోరాటం

భువనగిరి రూరల్, జనవరి 12: భువనగిరి శివారులోని రాయిగిరి వద్ద రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఏర్పాటు చేయవద్దంటూ ఆందోళన చేసిన నిర్వాసిత రైతులకు హైకోర్టులో ఊరట లభించింది. ప్రభుత్వ ఆదేశాలపై శుక్రవారం హైకోర్టు పర్మినెంట్ స్టే ఇచ్చింది. ఈ విషయాన్ని న్యాయవాది బ్రహ్మాదండి రమేశ్ పిటిషనర్లకు సమాచారం ఇచ్చారు. తమ భూముల మీదుగా కాకుండా వేరేవిధంగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చాలంటూ 2023 ఫిబ్రవరి 15న రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అదే రోజు పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పలుమార్లు వాదనలు ఆలకించింది. మూడు సార్లు మధ్యంతర స్టే ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం శాశ్వత స్టే ఇచ్చింది. భువనగిరి మండలంలోని తొమ్మిది గ్రామాల మీదుగా వెళ్లేలా అలైన్‌మెంట్ రూపొందించి తొలుత 2022 మార్చి 30న నోటిఫికేషన్ జారీ చేశారు. తిరిగి అందులో మూడు గ్రామాలను మినహాయిస్తూ, మరికొన్ని మార్పులు చేస్తూ 2022 ఆగస్టు 23న రెండో గెజిట్ జారీ చేశారు. దీనినే పిటిషనర్లు సవాలు చేశారు. ఇలా చేయాల్సిన అవసరం ఏమున్నదని న్యాయస్థానం సంబంధిత అధికారులను ప్రశ్నించింది. రెండో గెజిట్ అమలు తీరుపైనా ప్రశ్నలు వేసింది. భూములు కోల్పోతున్న రైతులతో సంబంధం లేకుండానే నేషనల్ హైవే, రెవెన్యూ, సర్వే అధికారులు పోలీసుల పహారాలో బలవంతంగా వ్యవసాయ భూమిలో ఎలా సర్వే చేస్తారని అడిగింది. ఈ మేరకు హైకోర్టు స్టే ఇచ్చింది.

పందెం కోడి.. ఎవరికి దక్కుతుందో?

- నెల్లూరు వెళుతూ బస్సులో మరచిపోయిన ఆంధ్రావాసి
- కరీంనగర్-2 డిపో అధికారుల స్వాధీనంలో పుంజు
- 3 రోజులు ఎదురుచూపులు.. ఆపై వేలం ప్రకటన
- సోషల్ మీడియాలో వైరల్.. స్పందించిన యజమాని
- తనకే ఇవ్వాలని వినతి.. కుదరదన్న అధికారులు



సిరిసిల్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అది మామూలు కోడి కాదు.. సంక్రాంతి బరిలో దిగేందుకు సిద్ధమైన పందెం కోడి. తీవ్రమైన కసరత్తులు చేసి.. పోటీల్లో పాల్గొనాలని ఉవ్విళ్లూరుతున్న పోరు పుంజు. అయితే, ఆటలో దమ్ము చూపాలని తెలంగాణ నుంచి ఆంధ్రా బయలుదేరిన ఆ పుంజు బస్సులో మిస్ అయింది. యజమాని నిద్ర మత్తులో బస్సు దిగి వెళ్లిపోవడంతో ఆ కోడి ఆర్టీసీ అధికారుల చెంతకు చేరింది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన అనేక మలుపులు తిరుగుతోంది. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం ఇసుకదామెర్ల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వల్లపు మహేశ్ ఉపాధి కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగికి వలస వచ్చాడు. మేస్త్రీ పని చేస్తూ సంక్రాంతికి పందెం కోడిని పెంచాడు. పండుగ సమీపించడంతో ఈ నెల 9న స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో రుద్రంగిలో బస్సు ఎక్కిన అతడు.. నిద్రమత్తులో బస్సులోనే కోడిని మర్చిపోయి వరంగల్‌లో దిగిపోయాడు. కాసేపటికి తేరుకుని తిరిగి బస్‌స్టేషన్‌కు వచ్చినా.. అక్కడ బస్సు లేదు. చేసేదేం లేక అక్కడి నుంచి రైలులో నెల్లూరు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో ఆ బస్సు వరంగల్ నుంచి వేములవాడకు వెళ్లి అక్కడి నుంచి చివరగా కరీంనగర్-2 డిపోకు చేరుకుంది. బస్సును డిపోలో ఉంచి, ఇంటికి వెళ్లేందుకు బయలుదేరిన డ్రైవర్, కండక్టర్లకు కోడి కూత వినిపించింది. దీంతో వారు బస్సులో వెతకగా.. ఓ సీటు కింద సంచిలో ఉంచిన కోడి పుంజు కనిపించింది. దానిని తీసుకెళ్లి కంట్రోలర్‌కు అప్పగించారు. కోడి కోసం ఎవరైనా వస్తారని ఎదురుచూసిన అధికారులు.. మూడు రోజులుగా ఎవరూ రాకపోవడంతో మీడియాలో ఓ ప్రకటన ఇచ్చారు. అయినా స్పందన లేకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్-2డిపో ఆవరణలో వేలం వేస్తామని ప్రకటన ఇచ్చారు. అది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కోడి యజమాని మహేశ్ స్పందించాడు. పుంజు తనదేనని, వేలం ఆపాలని ఆర్టీసీ అధికారులను కోరాడు. అయితే, వేలంలో పాల్గొని కోడిని దక్కించుకోవాలని అధికారులు అతడికి సూచించారు. తన విన్నపాన్ని మన్నించాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కూ మహేశ్ కోరాడు. మరోవైపు, కోడిని హైదరాబాద్‌లోని పశు సంరక్షణ శాలకు పంపిస్తామని కరీంనగర్ డిపో-2 మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాలతో వేలం పాటను రద్దు చేశామని వెల్లడించారు. పశు సంరక్షణ శాలకు పంపిన కోడి చివరకు ఎవరికి దక్కుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

స్నేహితురాలి ఎడబాటును తాళలేక యువతి ఆత్మహత్య!

డిగ్రీ చదువుతున్న రోజుల్లో పరిచయం.. సాన్నిహిత్యం.. మందలించిన కుటుంబసభ్యులు.. కలుసుకోకుండా కట్టడి

- ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని తెలిసి మనస్తాపం
- ఇంట్లోంచి వెళ్లిపోయి ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్య
- మొయినాబాద్ బాకారం ఘటనలో 4రోజులకు వీడిన మిస్టరీ

మొయినాబాద్, హైదరాబాద్ సిటీ/మంగళ్‌హాట్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆ యువతి మరో యువతిని ఇష్టపడింది. అయితే తాను ఇష్టపడిన యువతితో మాట్లాడొద్దని కుటుంబసభ్యులు వారించడం, పైగా ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని తెలియడంతో తీవ్ర మనోవేదనకు గురైన యువతి చావే శరణ్యమనుకుంది. ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం సమీపంలో కాలిపోయిన స్థితిలో లభ్యమైన గుర్తు తెలియని మృతదేహం మిస్టరీ నాలుగు రోజుల తర్వాత వీడింది. మృతురాలిని హైదరాబాద్ మల్లేపల్లికి చెందిన 22 ఏళ్ల తస్లీన్‌గా గుర్తించారు. యువతి సెల్‌ఫోన్‌తో పాటు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా కేసు మిస్టరీని పోలీసులు ఛేదించగలిగారు. మొయినాబాద్ పోలీసులు, బాధిత కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. తస్లీన్ బేగం మదీనా కాలేజీలో డిగ్రీ పూర్తిచేసింది. అక్కడ చదువుతున్న రోజుల్లో ఓ స్నేహితురాలితో తస్లీన్ ప్రేమలో పడింది. విషయం ఇంట్లో వాళ్లకు తెలియడంతో కుటుంబ సభ్యులు ఇద్దరినీ మందలించారు. స్నేహితురాలితో ఎడబాటును తాళలేక ఆరు నెలల క్రితం తస్లీన్ బ్లేడుతో చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. తాను ప్రేమించిన అమ్మాయికి ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారని తెలిసి తస్లీన్ తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈనెల 7న పెట్రోలు బంకుకు వెళ్లి ఓ డబ్బాలో 5 లీటర్ల పెట్రోలు పోయించుకొని.. మురాదన్‌నగర్‌లోని తన మరో స్నేహితురాలి ఇంట్లో పెట్టింది. ఎందుకీ పెట్రోలు? అని ఆమె ప్రశ్నిస్తే.. బంకుల్లో పెట్రోలు దొరకడం లేదని, బైక్‌లో పోసేందుకు తెచ్చానని చెప్పింది. ఈనెల 8న ఉదయం 11.30 గంటలకు తస్లీన్, మొయినాబాద్‌లోని డ్రీమ్‌వ్యాలీ రిసార్ట్‌కు వెళ్లాలని చెప్పి.. రూ.1100కు ఓ ఆటోవాలాతో బేరం కుదుర్చుకుంది. ఆటోలో మురాదన్‌నగర్‌లోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి పెట్రోల్ డబ్బాను తీసుకొని అదే ఆటోలో తన ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం 12.10 గంటలకు మరో స్నేహితురాలి ఇంటికి వెళ్లి 15 నిమిషాల తరువాత తిరిగొచ్చింది. తర్వాత పెట్రోల్ డబ్బాను బ్యాగులో పెట్టుకొని ఆటో ఎక్కింది. మధ్యాహ్నం 1.43 గంటలకు మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం సమీపంలో గల డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ గేటు వద్దకు రాగానే యూటర్న్ తీసుకోవాలని చెప్పింది. కొద్దిదూరం వెళ్లగానే దిగి డ్రైవర్‌కు డబ్బులు ఇచ్చేసి అక్కడి నుంచి పంపించింది. మధ్యాహ్నం 1.53 గంటలకు తాను మనసిచ్చిన స్నేహితురాలికి ఫోన్ చేసి మాట్లాడింది. తర్వాత ఫోన్ స్విచాఫ్ చేసింది. ఆ వెంటనే తనవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసిన పోలీసులు, ఘటనాస్థలిలో దొరికిన సగం కాలిన సెల్‌ఫోన్ ఆధారంగా చివరికాల్ స్నేహితురాలితో మాట్లాడినట్లు గుర్తించారు. సదరు స్నేహితురాలిని విచారించడం, ఆ మేరకు సీసీ ఫుటేజీ పరిశీలించడంతో కేసు తేటతెల్లమైంది.

పోలీసులు సత్వరమే స్పందించి ఉంటే..

కుటుంబసభ్యుల ఫిర్యాదుపై పోలీసులు సత్వరమే స్పందించి ఉంటే ఆ యువతి ప్రాణం నిలిచేదా? పోలీసుల నిర్లక్ష్యం వల్లే తస్లీన్ ప్రాణం పోయిందా? గుండెలవిసేలా రోదిస్తున్న మృతురాలి తల్లిదండ్రులు ఇదే ఆరోపణ చేస్తున్నారు. ఈనెల 8న తస్లీన్ ఇంట్లోంచి వెళ్లిపోయిన రోజే ఆమె సోదరుడు హజార్ హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. తస్లీన్ ఫొటో కూడా ఇచ్చాడు. అయితే ఆధార్ కార్డు తెస్తేనే ఫిర్యాదు తీసుకుంటామంటూ పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఇంట్లో ఎంత వెతికినా ఆధార్‌కార్డు దొరక్కపోవడంతో తిరిగి జనవరి 10న హజార్, అదే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అదే మాట చెప్పాడు. ఆధార్ లేకపోతే తామేమీ చేయలేమని చెప్పి.. పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని లేదంటే ఏసీపీకి చెప్తామని గట్టిగా మాట్లాడినా పోలీసులు పట్టించుకోలేదు. 'ఏసీపీకే కాదు.. నీ దిక్కున్నచోట చెప్పుకో' అంటూ స్టేషన్ నుంచి వెళ్లగొట్టారని మృతురాలి సోదరుడు హజార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతలోనే మొయినాబాద్ పరిధిలో యువతి కాలిన స్థితిలో దుర్మరణం చెందినట్లు తెలియడంతో కుటుంబసభ్యులు అక్కడి వెళ్లి అది తస్లీన్ మృతదేహమేనని గుర్తించారు.

ఎస్సై సస్పెన్షన్..

బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తో కలిసి హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ సాయిచైతన్య హబీబ్‌నగర్ పీఎస్‌ను సందర్శించారు. సిబ్బందితో మాట్లాడారు. యువతి అదృశ్యం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సైని సస్పెండ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు చార్జిమెమో జారీ చేశారు. ఈ ఘటనపై పూర్తిగా విచారణ జరిపి నివేదిక అందజేయాలని అధికారులను సీపీ ఆదేశించారు.

అతడు.. ఆమె.. చైన్ స్నాచింగ్!

- గొలుసు దొంగతనాల్లో కొత్త పోకడ
- యువకుడు వాహనం నడుపుతుంటే.. పుస్తెలతాడు తెంచుకుపోయిన యువతి



పారిపోతున్న నిందితులు

మర్రిగూడ, జనవరి 12: గొలుసు దొంగతనాల్లో (చైన్‌స్నాచింగ్) ఇదో కొత్త పోకడ. ఇప్పటి వరకూ బైక్ మీద ఒక్కడో, ఇద్దరో యువకులు కూర్చొని దారిన పోయే మహిళల మెడలోంచి గొలుసులను తెంపుకొని పోవటమే చూశాం. కానీ, తొలిసారిగా ఓ యువకుడు వాహనం నడుపుతుంటే, అతడి వెనుక కూర్చున్న యువతి గొలుసు దొంగతనానికి పాల్పడింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలో శుక్రవారం జరిగింది. తమ్మడపల్లి గ్రామానికి చెందిన వంటిసాపు సునీత తమ ఇంటి నుంచి ఎర్రగండ్లపల్లికి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని యువతీ యువకులు ద్విచక్రవాహనంపై ఆమెకు దగ్గరగా వచ్చారు. వెనుక కూర్చున్న యువతి సునీత మెడలోని మూడు తులాల పుస్తెలతాడును పట్టుకొని లాగింది. తాడు తెగిపోయి ఆమె చేతుల్లోకి వెళ్లింది. తర్వాత వారిద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు. ఈ హఠాత్‌పరిణామంతో దిగ్భ్రాంతికి గురైన సునీత కేకలు వేయటంతో, సమీపంలో ఉన్న వారు కొందరు తమ వాహనాలపై నిందితులను కొద్దిదూరం వెంబడించారు. అయితే, 90 కి.మీ.ల వేగంతో వెళ్లినా వారు అంతకంటే స్పీడుతో దొరకకుండా వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు. సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పరారీలో ఉన్న యువతీ యువకులను పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు మర్రిగూడ ఎస్సై రంగారెడ్డి తెలిపారు. నిందితులు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం వైపు వెళ్లినట్లుగా గుర్తించారు.

నరదోషం తొలగిస్తా.. ప్రాణగండం తప్పిస్తా!

- వరంగల్‌కు చెందిన బురిడీ బాబా మోసాలు
- హైదరాబాద్‌లో ఒకరి వద్ద 17 లక్షలు వసూలు
- బాధితుడి ఫిర్యాదుతో నిందితుడి అరెస్టు..

హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): 'ముఖం, చేయి చూసి జ్యోతిష్యం చెప్తాం.. నరదోషం, ప్రాణగండం తొలగిస్తాం.. అన్ని సమస్యలకు పూజలు చేసి పరిష్కారం చూపుతాం..' అంటూ లోకల్ టీవీ చానళ్లు, సోషల్ మీడియాలో ఓ బురిడీ బాబా ప్రచారం చేసుకున్నాడు. నమ్మి వచ్చిన వారికి మాయ మాటలు చెప్పి రూ.లక్షలు దోచి శఠగోపం పెట్టాడు. చివరికి ఓ బాధితుడి ఫిర్యాదుతో పోలీసులకు చిక్కి కటకటాలు లెక్కిస్తున్నాడు. కేసు వివరాలను సౌత్‌జోన్ డీసీపీ సాయిచైతన్య శుక్రవారం మీడియాకు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన సిరిగిరి మంజునాథ తాను జ్యోతిష్యుడినని.. ఏ సమస్యలున్నా ప్రత్యేక పూజలు చేసి నయం చేస్తానని ప్రచారం చేసుకున్నాడు. దుర్గాదేవి, సమ్మక్క సారలమ్మ జ్యోతిష్యాలయం పేరుతో సోషల్ మీడియాలో కూడా వీడియోలు షేర్ చేసేవాడు. ఇది చూసి హైదరాబాద్ పాత నగరం చత్రినాకకు చెందిన బాధితుడు సిరిగిరి మంజునాథను వరంగల్ వెళ్లి సంప్రదించాడు. తన భార్యకు మానసిక రుగ్మతలు రావడంతో పలువురు వైద్యులను సంప్రదించినా నయం కాలేదని చెప్పాడు. దీంతో ఒక్కసారి ఇంటిని పరిశీలించాలని నమ్మించిన ఆ బాబా.. గత ఏడాది నవంబరు 4న చత్రినాకలోని బాధితుడి ఇంటికి వచ్చాడు. నరదోషం ఉందని, ప్రత్యేక పూజలు చేసి దాన్ని దూరం చేస్తే.. మీ భార్య కోలుకుంటుందని నమ్మించాడు. అందుకు పూజలు చేయాల్సి ఉంటుందని తొలుత రూ.2 లక్షలు తీసుకున్నాడు. ఇలా విడతల వారీగా పూజలని నమ్మించి మొత్తం రూ.17 లక్షలు లాగేశాడు. ఎంతకీ నయం కాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితుడి కొడుకు చత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సౌత్ ఈస్టు జోన్ టాస్క్‌ఫోర్స్‌తో కలసి రంగంలోకి దిగిన పోలీసులు.. నకిలీ బాబాను ఎంజీబీఎస్ సమీపంలో అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.14.65 లక్షల నగదు, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. బాబా అవతారం ఎత్తిన మంజునాథ రోజుకో పేరుతో చలామణి అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

రహదారులపై సంక్రాంతి రద్దీ

- వాహనాలతో కిక్కిరిసిన టోల్ గేట్లు
- ఏపీకి భారీగా తరలి వెళ్తున్న జనం
- హైదరాబాద్‌లో ఔటర్‌పైనా బారులు
- భారీగా పెరిగిన విమాన చార్జీలు
- హైదరాబాద్ నుంచి విశాఖకు టికెట్ ధర రూ.18వేలకు పైనే



బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

సంక్రాంతి వేళ హైదరాబాద్‌తోపాటు శివారు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరడంతో జాతీయ రహదారులపై రద్దీ నెలకొంది. భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా, చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజాలు శుక్రవారం వాహనాలతో కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-వరంగల్ రహదారులపై ఉదయం నుంచే మొదలైన వాహనాల రద్దీ మధ్యాహ్నానికి భారీగా పెరిగింది. రాత్రి వరకూ అదే తీరు కొనసాగడంతో టోల్‌గేట్ల వద్ద అధిక సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద 16గేట్లు ఉండగా, 10గేట్ల ద్వారా విజయవాడ వైపునకు వాహనాలను పంపించారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించి ఫాస్టాగ్‌లను స్కాన్ చేస్తున్నారు. ఈ టోల్‌ప్లాజా మీదుగా సాధారణ రోజుల్లో 35వేల నుంచి 40వేల వాహనాలు వెళ్తుండగా శుక్రవారం 55వేలకుపైగా రాకపోకలు సాగించాయి. నల్లగొండ జిల్లా కొర్లపహాడ్ టోల్‌గేట్ నుంచి సాధారణ రోజుల్లో 18 నుంచి 20వేల వాహనాలు వెళ్తుండగా.. శుక్రవారం సుమారు 40వేల వాహనాలు వెళ్లాయి. బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా నుంచి రోజూ 19వేల నుంచి 20వేల వాహనాలు వెళుతుండగా, శుక్రవారం 22వేల వాహనాలు వెళ్లాయి. రద్దీ నేపథ్యంలో పంతంగి టోల్‌గేట్ జీఎంఆర్ సంస్థ అదనపు సిబ్బందిని నియమించింది. స్వగ్రామాలకు బయలుదేరే వాహనదారులు ఫాస్టాగ్‌లను సరి చూసుకోవడంతోపాటు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉండేలా చూసుకోవాలని జీఎంఆర్ ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి సూచించారు. మరోవైపు.. పండుగకు వెళ్లే వాహనాలు ఔటర్‌రింగ్ రోడ్డుపై బారులుదీరాయి. సాధారణ రోజుల్లో ఔటర్ మీదుగా 1.80లక్షల వాహనాలు ప్రయాణిస్తుండగా.. గత వారం రోజులుగా 2లక్షలపైన(20-30శాతం ఎక్కువ) వాహనాలు ప్రయాణిస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు (ఒక్క రోజే) 2.20లక్షలకు పైగా వాహనాలు ఔటర్‌రింగ్ రోడ్డు పైకి వచ్చినట్లు తెలిసింది. శని, ఆదివారాల్లోనూ ఇదే స్థాయిలో రద్దీ ఉంటుందని టోల్ ప్లాజా నిర్వాహకులు చెబుతున్నారు.

భారీగా పెరిగిన విమాన చార్జీలు

సంక్రాతి పండుగ వేళ సొంతూర్లకు వెళ్లే ప్రయాణికులతో విమాన సర్వీసులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం సహా తిరుపతికి విమాన చార్జీల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దేశంలోని ఏ ప్రముఖ నగరాల మధ్య లేని విధంగా ఈ రూట్లలో టికెట్లకు డిమాండ్ నెలకొంది. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడకు ముందుగానే టికెట్లు అమ్ముడైపోయాయి. శనివారం ఆయా రూట్లలో నేరుగా వెళ్లే సర్వీసు లేవీ అందుబాటులో లేవు. కేవలం ఆదివారం, ఆ తరువాత రోజులకు మాత్రమే టికెట్లు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి విశాఖపట్టణానికి శనివారం అతి తక్కువ సర్వీసులు మాత్రమే ఉన్నాయి. వీటిలో టికెట్ల ధరలు కనిష్ఠంగా రూ.18వేల నుంచి గరిష్ఠంగా రూ.19వేల వరకు ఉన్నాయి. ఈ రూట్‌లో ఆదివారం కూడా రూ.8302 నుంచి రూ.14,292 వరకు టికెట్ ధర ఉంది. కాగా, మరోవైపు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఏపీలోని పలు ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలకు శుక్రవారం రాత్రి 12.30 గంటల వరకు 1250 ప్రత్యేక బస్సులు నడిపినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రైవేట్ బస్సులు పోటెత్తడంతో అమీర్‌పేట, కూకట్‌పల్లి, మియాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తింది. వేలాది మంది ప్రయాణికులతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కిక్కిరిసిపోయింది.

హాస్టల్ గదిలో విద్యార్థిని ఆత్మహత్య

- మృతురాలు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ కుమార్తె
- యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని తండ్రి ఫిర్యాదు
- అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి
- మృతుడు భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం వాసి



రాథోడ్ దీప్తి (ఫైల్)

హసన్‌పర్తి/హైదరాబాద్ సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ఓ ప్రైవేటు యూనివర్సిటీలో చదువుకుంటున్న రాథోడ్ దీప్తి (20) అనే విద్యార్థిని గురువారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన దీప్తి యూనివర్సిటీ కళాశాలలో బీఎస్సీ(అగ్రికల్చర్) సెకండ్ ఇయర్ చదువుతోంది. అక్కడే హాస్టల్‌లో ఉంటోంది. ఆమె తండ్రి మోతీలాల్ నాయక్ మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇటీవలే ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. కొన్ని సబ్జెక్టుల్లో దీప్తి ఫెయిల్ అయింది. అప్పటినుంచి ఆమె మనస్తాపంతో వున్నట్టు తెలిసింది. సంక్రాంతి పండుగకు దీప్తి గదిలో ఉండే తోటి విద్యార్థినులు సొంతూళ్లకు వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం దీప్తి హాస్టల్ గది నుంచి బయటకు రాలేదు. దీంతో అనుమానంతో హాస్టల్ సిబ్బంది తలుపులు తెరిచి చూసేసరికి ఆమె ఉరి వేసుకుని కనిపించింది. కళాశాల యజమాన్యం సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీప్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు కారణాలపై వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కళాశాల యజమాన్యం నిర్లక్ష్యంతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని దీప్తి తండ్రి మోతీలాల్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఒక్కగానొక్క కొడుకు..



జగదీశ్ (ఫైల్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలానికి చెందిన బోదపట్ల జగదీశ్ (23) హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఓ గదిలో ఇద్దరు స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. మణికొండలోని సైయింట్ కంపెనీలో 8 నెలల క్రితమే ఉద్యోగంలో చేరాడు. శుక్రవారం తాను నివసిస్తున్న గదిలో జగదీశ్ అనుమానాస్పదస్థితిలో మరణించాడు. అతను ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు గమనించిన స్నేహితులు పోలీసులకు, మృతుని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఒక్కగానొక్క కొడుకు మరణించాడన్న వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు భద్రాద్రి జిల్లా నుంచి నగరానికి చేరుకుని బోరున విలపించారు. జగదీశ్ గదిలో ఉండే స్నేహితులు, పనిచేసే కంపెనీలోని కొందరు సహోద్యోగులపై అనుమానాలున్నాయని, విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి బాలకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **K. Srinivas**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. **Managing Director: Vemuri Radha Krishna,** Founder: K.L.N.Prasad.*

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
హైదరాబాద్ ● శనివారం 13 జనవరి 2024
diksuchi@andhrajyothy.com



తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాలు

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూళ్లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా ఆరో తరగతిలో ఉన్న సీట్లు, ఏడు నుంచి పదోతరగతి వరకు మిగిలిన సీట్లు భర్తీ చేస్తారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. ట్యూషన్ ఫీజు ఉండదు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇస్తారు. ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తారు. బాలికలకు ఉచిత వసతి సౌకర్యం ఉంది. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్; స్కూల్ లైబ్రరీ; క్రీడా మైదానాలు అందుబాటులో ఉంటాయి. ఐఐటీ జేఈఈ, నీట్, ఎంసెట్, సీఏ, టీపీటీ, సీఎస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తారు. అడ్మిషన్ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తారు. ప్రతి పాఠశాలలో రెండు సెక్షన్‌లు ఉంటాయి. సెక్షన్‌కు 50 చొప్పున మొత్తం 100 సీట్లు ఉంటాయి.

రిజర్వేషన్‌లు

- ప్రతి పాఠశాలలో 15 శాతం సీట్లను ఎస్సీ విద్యార్థులకు, 6 శాతం సీట్లను ఎస్టీ విద్యార్థులకు, 29 శాతం సీట్లను బీసీ విద్యార్థులకు, మిగిలిన 50 శాతం సీట్లను జనరల్ అభ్యర్థులకు కేటాయించారు.
- ప్రతి కేటగిరీకి కేటాయించిన సీట్లలో 3 శాతం సీట్లను దివ్యాంగులకు ప్రత్యేకించారు. అలాగే 33.33 శాతం సీట్లను బాలికలకు నిర్దేశించారు.

అర్హత: విద్యార్థులు ప్రవేశం పొందాలనుకొన్న తరగతికి కింది స్థాయి తరగతి చదువుతూ ఉండాలి. ఆరో తరగతిలో చేరే విద్యార్థి వయసు 2024 ఆగస్టు 31 నాటికి పదేళ్లు నిండాలి. అలాగే ఏడోతరగతికి 11 ఏళ్లు, ఎనిమిదో తరగతికి 12 ఏళ్లు, తొమ్మిదో తరగతికి 13 ఏళ్లు, పదోతరగతికి 14 ఏళ్లు నిండాలి.

అడ్మిషన్ టెస్ట్ వివరాలు: పరీక్షని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. మొత్తం 100 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం రెండు గంటలు. లాంగ్వేజెస్ మినహా అన్ని సబ్జెక్టుల్లో ప్రశ్నలను ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఇస్తారు.

- ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో అయిదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. తెలుగు, మేథమెటిక్స్, సైన్స్ అండ్ సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు.
- ఏడు నుంచి పది తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలో ఇంగ్లీష్, మేథమెటిక్స్, జనరల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు అడుగుతారు. కింది తరగతుల సిలబస్ ఆధారంగా ప్రశ్నలు ఇస్తారు.

ముఖ్య సమాచారం

- **పరీక్ష ఫీజు:** జనరల్ కేటగిరీ విద్యార్థులకు రూ.200; ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.125
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 22
- **హాల్ టికెట్ డౌన్‌లోడింగ్:** ఏప్రిల్ 1 నుంచి
- **అడ్మిషన్ టెస్ట్ తేదీ:** ఏప్రిల్ 7
- **విద్యార్థుల సెలెక్షన్ లిస్ట్ విడుదల:** మే 25
- **సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్, అడ్మిషన్స్:** మే 27 నుంచి 31 వరకు
- **తరగతులు ప్రారంభం:** 2024-25 అకడమిక్ ఇయర్‌కు నిర్దేశించిన ప్రకారం
- **వెబ్‌సైట్:** telanganams.cgg.gov.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంబీఏ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(సెంట్రల్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(ఎస్ఎంఎస్) - ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పొడిగిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది.

సీట్లు: మొత్తం 75 సీట్లు ఉన్నాయి. వీటిలో ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10 శాతం, దివ్యాంగులకు 3 శాతం, డిఫెన్స్ ఉద్యోగుల పిల్లలకు 5 శాతం సీట్లు ప్రత్యేకించారు. విదేశీ విద్యార్థుల కోసం అదనంగా మరో 15 శాతం సీట్లు కేటాయించారు.

స్పెషలైజేషన్‌లు: మార్కెటింగ్, ఫైనాన్స్, ఆపరేషన్స్, హ్యూమన్ రిసోర్సెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, బిజినెస్ అనలిటిక్స్, బ్యాంకింగ్.


ప్రోగ్రామ్ వివరాలు: ఇది రెండేళ్ల వ్యవధి గల ఫుల్ టైం ప్రోగ్రామ్. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొదటి రెండు సెమిస్టర్లలో కోర్ కోర్సులు, ఫౌండేషన్ కోర్సులు ఉంటాయి. వీటిలో మేనేజ్‌మెంట్ కాన్సెప్ట్స్ అండ్ అప్రోచెస్, మేనేజీరియల్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్, బిజినెస్ అనలిటిక్స్, ఎకనామిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ అండ్ పర్సనల్ ఎఫెక్టివ్‌నెస్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ మెథడాలజీ అండ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అంశాలు బోధిస్తారు. మొదటి సెమిస్టర్‌లో అయిదు రోజులపాటు 'సెల్ఫ్ అవేర్‌నెస్ అండ్ గ్రోత్ ల్యాబ్' సెషన్స్ నిర్వహిస్తారు. రెండు, మూడు సెమిస్టర్ల మధ్య ఎనిమిది వారాలపాటు సమ్మర్ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఇందులో మేనేజ్‌మెంట్ విధానాలు, వర్క్ ఎన్విరాన్‌మెంట్, ఆర్గనైజేషనల్ కల్చర్ అంశాలపై అవగాహన కల్పిస్తారు. రెండో ఏడాది అభ్యర్థులు తమకు ఆసక్తి ఉన్న రెండు స్పెషలైజేషన్‌లను ఎంచుకోవాల్సి ఉంటుంది. చివరి రెండు సెమిస్టర్లలో అభ్యర్థి ఎంచుకొన్న స్పెషలైజేషన్‌లకు సంబంధించిన కోర్ కోర్సులు, ఎలక్టివ్ కోర్సులు, ప్రాజెక్ట్ వర్క్‌లు ఉంటాయి.

క్రెడిట్స్: ప్రోగ్రామ్ మొత్తానికి 111 క్రెడిట్స్ నిర్దేశించారు. మొదటి రెండు సెమిస్టర్లకు ఒక్కోదానికి 36 క్రెడిట్స్; మూడో సెమిస్టర్‌కు 24 క్రెడిట్స్; నాలుగో సెమిస్టర్‌కు 15 క్రెడిట్స్ ప్రత్యేకించారు.

- డ్యూయెల్ స్పెషలైజేషన్, సమ్మర్ ఇంటర్న్‌షిప్, లాంగ్ టర్మ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ఈ ప్రోగ్రామ్ ప్రత్యేకతలు.

అర్హత: 2024 జూన్ నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ప్రథమశ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. 2023 జూన్ నాటికి చివరి సంవత్సర పరీక్షలు రాసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. క్యాట్ 2023 అర్హత తప్పనిసరి.

ఎంపిక: అకడమిక్ ప్రతిభ, క్యాట్ 2023 స్కోర్ ఆధారంగా షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులకు గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు నిర్వహించి



అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు. విదేశీ విద్యార్థులకు అకడమిక్ ప్రతిభ, టోఫెల్ స్కోర్, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** మొదటి సెమిస్టర్‌కు రూ.50,580; మిగిలిన సెమిస్టర్లకు ఒక్కోదానికి రూ.33,000
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.600; ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.550; ఓబీసీ అభ్యర్థులకు రూ.400; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.275
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 31(విదేశీ విద్యార్థులకు 2024 ఏప్రిల్ 30)
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

నీలిట్‌లో సర్టిఫికెట్ కోర్సు



కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(నీలిట్)- సర్టిఫికెట్ కోర్స్ ఆన్ సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఆన్‌లైన్ ప్రోగ్రామ్. దీని వ్యవధి ఆరు వారాలు. ప్రతి రోజూ రెండు గంటల ఆన్‌లైన్ సెషన్, రెండు గంటల ప్రాక్టికల్ సెషన్ ఉంటాయి. అభ్యర్థులకు రికార్డెడ్ వెబ్ లింక్స్ పంపుతారు. అభ్యర్థులకు కనీసం 60 శాతం అటెండెన్స్ తప్పనిసరి. కోర్సు చివరలో ఎండ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో కనీసం 50 శాతం మార్కులు వచ్చినవారికి మాత్రమే నిబంధనల ప్రకారం మెయిల్ ద్వారా ఈ-సర్టిఫికెట్ పంపుతారు.

కోర్సులోని అంశాలు: లీనక్స్ & నెట్‌వర్కింగ్ బేసిక్స్, ఇంట్రడక్షన్ టు వర్చువలైజేషన్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఫండమెంటల్స్, థ్రెట్స్, వెబ్ సర్వర్ అండ్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ ఫైర్‌వాల్, ఐడీఎస్, యాక్సెస్ మేనేజ్‌మెంట్, ఐఏఎం, ప్రివెన్షన్ అండ్ ప్రొటెక్షన్-క్రిప్టోగ్రఫీ, పీకేఐ, పెనెట్రేటింగ్ టెస్టింగ్, క్లౌడ్ కాన్సెప్ట్, స్కానింగ్ అండ్ అసెస్‌మెంట్, సెక్యూరిటీ స్కానింగ్ & స్టాండర్డ్.

అర్హత: ఈ కోర్సుపై ఆసక్తి ఉన్నవారు, ఇంటర్/పన్నెండోతరగతి లెవెల్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్, ఆపరేటింగ్ సిస్టమ్-నెట్‌వర్కింగ్ నాలెడ్జ్ ఉండాలి.

ముఖ్య సమాచారం

- **కోర్సు ఫీజు:** రూ.9500
- **రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 15
- **ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల:** ఫిబ్రవరి 16
- **కోర్సు ప్రారంభం:** ఫిబ్రవరి 19 నుంచి
- **వెబ్‌సైట్:** www.nielit.gov.in

'మహీంద్రా'లో మార్చి 1న అంతర్జాతీయ లా సెమినార్

హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ లా మార్చి 1న అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తోంది. 'రివల్యూషనరీ టెక్నాలజీస్ అండ్ ఎవల్యూషనరీ లాస్: చాలెంజెస్ అండ్ ఆపర్చ్యూనిటీస్'పై ఈ సెమినార్‌ను జరుపుతున్నారు. దీనికి ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 29న 'డేటా గవర్నెన్స్ ఇన్ ద ఏజ్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్'పై వర్క్‌షాప్ ఉంటుంది. మార్చి 2, 3 తేదీల్లో మూట్ కోర్టు పోటీలు ఉంటాయి. ఈ వివరాలతో కూడిన బ్రోచర్‌ని వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి, స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి విడుదల చేశారు. ఆ వివరాలతో వెబ్‌పేజీని కూడా రిలీజ్ చేశారు.
మహీంద్రా వర్సిటీకి తోడు బెల్జియమ్‌లోని గ్రేస్పేస్ లా అండ్ పాలసీ కన్సల్టింగ్, హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్, లా చాంబర్స్ అలాగే ఏపీ సురేష్ అండ్ అసోసియేట్స్ ఈ సెమినార్ నిర్వహణలో పాలుపంచుకుంటున్నాయి.

వెబ్‌సైట్:
https://www.mahindrauniversity.edu.in/one-day-international-conference-on-revolutionary-technologies-and-evoloutionary-laws-challenges-and-opportunities/

Mahindra University
Global Thinkers. Engaged Leaders.

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి ఏటీఎంఏ

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ స్కూల్స్(ఏఐఎంఎస్)- టెస్ట్ ఫర్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్స్(ఏటీఎంఏ) 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ఎగ్జామ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పలు బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏ, ఎంసీఏ, ఎంహెచ్ఏ, పీజీడీఎం తదితర ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షకి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు; సీఏ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

ఏటీఎంఏ వివరాలు: దీనిని ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. అనలిటికల్ రీజనింగ్ స్కిల్స్, వెర్బల్ స్కిల్స్, క్వాంటిటేటివ్ స్కిల్స్ అంశాలకు సంబంధించి ఒక్కో దానిలో రెండు సెక్షన్‌లు ఉంటాయి. సెక్షన్‌కు 30 చొప్పున మొత్తం 180 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. మొత్తం మార్కులు 180. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే పావు మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ 2,000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 11
- **అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** ఫిబ్రవరి 15 నుంచి
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్/సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం
- **ఏటీఎంఏ 2024 తేదీ:** ఫిబ్రవరి 18
- **ఫలితాలు విడుదల:** ఫిబ్రవరి 23
- **వెబ్‌సైట్:** atmaaims.com

జాబ్ కార్నర్

ఈసీఐఎల్‌లో జూనియర్ టెక్నీషియన్లు

ఖాళీలు 1100

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్... కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: జూనియర్ టెక్నీషియన్(గ్రేడ్-2)

ట్రేడుల వారీ ఖాళీలు: ఎలక్ట్రానిక్స్ మెకానిక్-275, ఎలక్ట్రీషియన్-275, ఫిట్టర్-550,

అర్హత: ఎలక్ట్రానిక్స్ మెకానిక్/ఎలక్ట్రీషియన్/ఫిట్టర్ ట్రేడ్స్‌లో ఐటీఐ ఉత్తీర్ణత. ఏడాది అప్రెంటిస్‌షిప్‌తో పాటు ప్రభుత్వ రంగ ఎలక్ట్రానిక్ సంస్థల్లో రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 2024 జనవరి 16 నాటికి 30 సంవత్సరాలు మించకూడదు. ఓబీసీలకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు; దివ్యాంగ అభ్యర్థులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

జీతభత్యాలు: నెలకు రూ.22,528

ఎంపిక విధానం: ఐటీఐ మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: జనవరి 16

వెబ్‌సైట్: https://www.ecil.co.in/

ఎంఆర్‌పీఎల్‌లో అసిస్టెంట్ ఇంజనీర్లు

మంగళూరు(కర్ణాటక)లోని ఓఎన్‌జీసీ అనుబంధ సంస్థ- మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్(ఎంఆర్‌పీఎల్)...కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అసిస్టెంట్ ఇంజనీర్: 4 పోస్టులు

విభాగాలు: ఫైర్, సెక్రటేరియల్, సేఫ్టీ

అర్హత: పోస్టును అనుసరించి డిగ్రీ(ఫైర్/ఫైర్ అండ్ సేఫ్టీ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాలో అసోసియేట్ మెంబర్‌షిప్, డిగ్రీతో పాటు ఇండస్ట్రియల్ సేఫ్టీలో పీజీ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 27 సంవత్సరాలు మించరాదు.

దరఖాస్తు రుసుము: రూ.118. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మన్ అభ్యర్థులకు రుసుము చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 10

వెబ్‌సైట్: www.mrpl.co.in/

నాల్కోలో స్పెషలిస్టులు

భువనేశ్వర్‌లోని నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)...కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 10

1. స్పెషలిస్ట్/ఇ02 గ్రేడ్: 4 పోస్టులు
2. స్పెషలిస్ట్/ఇ03 గ్రేడ్: 6 పోస్టులు

విభాగాలు: ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, రేడియోలజీ, మెడిసిన్, ఆప్తల్మాలజీ

అర్హతలు: సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్, ఎండీ/ఎంఎస్, డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: ఇ03 పోస్టులకు 38 ఏళ్లు; ఇ02 పోస్టులకు 35 సంవత్సరాలు మించకూడదు.

పే స్కేల్: C03 పోస్టులకు రూ.80,00-రూ.2,20,000. C02 పోస్టులకు రూ.70,000-రూ.2,00,000.

ఎంపిక ప్రక్రియ: ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జనవరి 16

వెబ్‌సైట్: https://nalcoindia.com/

రైట్స్‌లో ఇంజనీర్లు

గుర్‌గావ్‌లోని రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్(రైట్స్)... ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఇంజనీర్(కెమికల్): 2 పోస్టులు

అర్హత: బీఈ/బీటెక్(కెమికల్/పెట్రోకెమికల్/కెమికల్ టెక్నాలజీ/పెట్రోకెమికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 40 సంవత్సరాలు మించకూడదు.


బేసిక్ పే: నెలకు రూ.23,340

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా

ఆన్‌లైన్ అప్లికేషన్‌కు చివరి తేదీ: జనవరి 25

రాత పరీక్ష తేదీ: ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: nalcoindia.com/



యూపీఎస్సీ సీడీఎస్ఈ(1)-2024

ఖాళీలు 457

త్రివిధ దళాల్లో ఉన్నతోద్యోగాల భర్తీకి ఉద్దేశించిన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీడీఎస్ఈ)(1)-2024 నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. డిగ్రీ పూర్తి చేసుకున్న అవివాహిత పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవాలి.

విభాగాల వారీ ఖాళీలు

1. ఇండియన్ మిలిటరీ అకాడమీ(ఐఎంఏ), డెహ్రాడూన్: 100
2. ఇండియన్ నేవల్ అకాడమీ(ఐఎన్ఏ), ఎజిమల: 32
3. ఎయిర్ ఫోర్స్ అకాడమీ(ఏఎఫ్ఏ), హైదరాబాద్: 32
4. ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ, చెన్నై(మద్రాస్), ఓటీఏ ఎస్ఎస్‌సీ మెన్ నాన్ టెక్నికల్: 275

విద్యార్హత: మిలిటరీ అకాడమీ, ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేవల్ అకాడమీ ఉద్యోగాలకు ఇంజనీరింగ్ ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. ఎయిర్ ఫోర్స్ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్‌లో మేథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి. ఓటీఏ ఎస్ఎస్‌సీ నాన్ టెక్నికల్ పోస్టులకు మాత్రమే మహిళలు అర్హులు.

వయసు: ఇండియన్ మిలిటరీ అకాడమీ, నేవల్ అకాడమీలకు 2001 జనవరి 2 కంటే ముందు; 2006 జనవరి 1 తర్వాత జన్మించి ఉండరాదు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పోస్టులకు 2001 జనవరి 2 కంటే ముందు, 2005 జనవరి 1 తర్వాత జన్మించి ఉండరాదు. ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ పోస్టులకు 1999 జనవరి 2 కంటే ముందు, 2005 జనవరి 1 తర్వాత జన్మించి ఉండరాదు.

ఎంపిక ప్రక్రియ: రెండు దశల్లో ఉంటుంది. మొదటి దశలో రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఫర్ ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

చివరి తేదీ: జనవరి 16

పరీక్ష తేదీ: ఏప్రిల్ 21

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం

వెబ్‌సైట్: https://upsc.gov.in/

లిటిల్స్



గాడిద గారం

ఒక ఊరిలో ఓ వ్యాపారి ఉండేవాడు. అతని దగ్గర ఓ గాడిద, కుక్క ఉండేవి. గాడిద మీద వ్యాపారి రోజూ కుండలు తీసుకుని వెళ్లి ఇతర గ్రామాల్లో అమ్ముకునేవాడు. ఇంటికి వచ్చి గాడిద బాగోగులు ఆలోచించేవాడు కాదు. పైగా ఇంటికి వచ్చిన తర్వాత కుక్కతో ఆడుకునేవాడు. ఆ యజమాని తీరును చూసి గాడిద బాధపడేది. తననెందుకు అలా చూడడని అనుకుండేది. దానికి సమాధానం దొరికేది కాదు.

ఒక రోజు కుండలతో వేరే ఊరు వెళ్తోంది. గాడిదకు కాస్త ఆరోగ్యం బాగలేదు. మెల్లగా నడుస్తోంది. అవేమీ పట్టించుకోకుండా కర్రతో బాదాడు. కదలకుండా ఉంటే కాలితో తన్నాడు. ఆ తర్వాత గమ్యస్థానానికి వెళ్లారు. గాడిదకు ప్రతి రోజూ కుళ్లిపోయిన ఆహారం పెట్టినట్లే.. ఆ రోజు కూడా అలాంటి ఆహారాన్నే పెట్టాడు యజమాని. కనీసం కుక్క కంటే కొద్దిగా, లేకుంటే కుక్కకు ఇచ్చిన విలువ నాకు ఇవ్వాలి కదా! అనుకుంది. బాధతో గాండ్రించింది.




ఒక రోజు వేరే గ్రామం వెళ్లి ఇంటికొచ్చాక కుక్కకు మాంసం ముక్కలు వేశాడు. దాని జుట్టును నిమిరాడు. ఆ కుక్క యజమాని వేళ్లను నాకుతోంది. అలా తన ప్రేమను చాటుకుంటోంది. ఆ తర్వాత కుక్కకు పాలన్నం పెట్టాడు. ఇవన్నీ చూస్తూ ఎంతో బాధతో గాడిద ఊరికే ఉంది. చివరికి కాస్త కోపం వచ్చింది. ఇక లాభం లేదనుకుని కుక్కలా ఉండాలనుకుంది. అలాగనైనా మర్యాద ఇస్తాడు. అప్పుడు చూపిస్తా నా ప్రతిభ అనుకుంది గాడిద. ఒక రోజు ఆదివారం గాడిద దగ్గరకు మేపు వేయటానికి యజమాని వచ్చాడు. కుక్క కాళ్ల ఎత్తినట్లు గాడిద అనుకరించింది. పైగా తను మరింత ప్రేమ చూపిస్తున్నట్లు నటించాలని.. తద్వారా తన పట్ల యజమాని గారం చూపిస్తాడనుకుంది. యజమానికి కాళ్లతో తాకితే తన తల నిమురుతాడని ఊహించింది. యజమాని దగ్గరకు వెళ్లింది. ఇదేదో తన మీద పడి చంపేట్లుందని భావించిన యజమాని పక్కన ఉండే ఓ దుడ్డుకర్రతో గట్టిగా బాదాడు. 'నేను గారం చూపించటానికి కూడా పనికిరానా?' అనుకుంటూ బాధపడింది. ఎదురుగా కుక్క ఉన్నది. గాండ్రింపుతో తన స్థలంలోకి వెళ్లింది గాడిద. క్షణంలో యజమాని కుక్కను పిలిచి గారాబంతో నిమురుతూ ఇన్ని మాంసం ముక్కలు వేశాడు. గాడిద పస్తుతో నకనకలాడింది.


దారి కనుక్కోండి



5 తేడాలు గుర్తించండి



రంగులు వేయండి



సరైన నీడ ఏది?



డైలీ సుడోకు - 203

								7
	4		7			1		
3		7		9	1			4
		8		5		2	1	
				3				
	9	2		7		5		
4			5	1		3		8
		1			6		2	
2								

సుడోకు - 202 సమాధానం

4	7	6	8	2	3	1	5	9
5	3	1	9	4	7	8	2	6
9	2	8	5	1	6	4	3	7
8	4	2	3	9	5	6	7	1
1	5	9	6	7	2	3	8	4
7	6	3	1	8	4	5	9	2
3	9	7	4	5	1	2	6	8
2	1	5	7	6	8	9	4	3
6	8	4	2	3	9	7	1	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.